

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-8-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 186, పేజీలు : 10+4 వెల : 6.50



బండి పాదయాత్రకు బ్రేక్ నేడు ఢిల్లీకి పయనం 2లో

ఉద్ధవ్ థాకరేకు సుప్రీంలో ఊరట 5లో




## 'సుప్రీం' కొత్త చీఫ్‌గా జస్టిస్ లలిత్!

### సిఫారసు చేసిన సిజెఐ ఎన్వీ రమణ

### 26న రిటైర్ కానున్న రమణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** సుప్రీం కోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్ పేరును ప్రస్తుత చీఫ్‌జస్టిస్ ఎన్వీరమణ కేంద్రానికి సిఫారసుచేసారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో పనిచేస్తున్న న్యాయమూర్తుల్లో జస్టిస్‌రమణ తర్వాత సీనియర్ న్యాయమూర్తిగా యుయులలిత్ ఉన్నారు. కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరెన్ రిజిజుకు ఆయన పేరును సిఫారసు చేసారు. ఈనెల 26వ తేదీ జస్టిస్ రమణ ≫2

# కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో పోలీసు 'పవర్'ఫుల్

- సిసిసిని ప్రారంభించిన ముఖ్యమంత్రి కెసిఆర్
- నేర నిరోధం, విపత్తుల పర్యవేక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు
- దేశంలోనే ఇది అపూర్వం: ముఖ్యమంత్రి
- సైబర్ నేరాల నివారణకు ప్రత్యేక విభాగం





**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** దేశానికే తలమానికంగా వున్న తెలంగాణ పోలీసు శాఖ కొత్తగా అందుబాటులోకి వచ్చిన కమాండ్ కంట్రోల్ సెంటర్ సహకారంతో మరింత మెరుగైన ఫలితాలను సాధించాలని సిఎం కెసిఆర్ ఆకాంక్షించారు. రాష్ట్రంలో నేరాల నివారణ, మాదకద్రవ్యాల మహమ్మారి నిర్మూలనకు అమెరికా తరహాలో కఠినంగా వ్యవహరించాలని, ఈ విషయంలో నిరంతరం అప్‌గ్రేడ్ అవ్వాలని ఆయన కోరారు. మెరుగైన పోలీసు వ్యవస్థ వున్నప్పుడే ఏ సమాజం అయినా మనుగడ సా గిస్తుందని, అయితే ఇదే సమయంలో పోలీసులు సంస్కారవంతులుగా వుండాల్సిన అవసరం వుందని ఆయన అన్నారు. బంజారాహిల్స్‌లో కొత్తగా నిర్మించిన పోలీసు కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సిఎం కెసిఆర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం అనేక విషయాలపై తనదైన శైలిలో విశ్లేషనాత్మకంగా మాట్లాడుతూ పోలీసుశాఖ బలోపేతం గురించి, మెరుగైన సమాజం గురించి వివరాణ్మకంగా తెలిపారు.

కొత్తగా ఏర్పాటైన కమాండ్ కంట్రోల్ ఏదో ఆషామాషీగా ≫2

## విధుల్లో చేరిన వీఆర్వోలు

### 5137 మంది ఉద్యోగుల్లో 5014 చేరిక

### రెవెన్యూ శాఖలో కొనసాగించేది లేదని ప్రభుత్వం స్పష్టీకరణ

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రెవెన్యూ శాఖలో వీఆర్వోలను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగించేది లేదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఎవరైనా వీఆర్వోలు స్వచ్ఛంద పదవీ విరమణ చేయాలనుకుంటే నిబంధనల మేరకు అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. అలాగే, విధుల్లో చేరని వీఆర్వోలపై చర్యలు తీసుకునేందుకు సైతం ప్రభుత్వం సిద్ధమవుతున్నది.. వీఆర్వోలను రెవెన్యూ శాఖలో మాత్రమే చేరాలని, ఇతర శాఖలలో చేర్చుకునేది లేదని ప్రభుత్వం జారీ చేసిన నేపథ్యంలో జీవో 121ను సవాల్ చేస్తూవీఆర్వోలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో వీఆర్వోల చేరిక అంశంపై గురువారం ప్రభుత్వం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించింది. రాష్ట్రంలో మొత్తం 5137 మంది వీఆర్వోలను వివిధ ప్రభుత్వ శాఖలకు కేటాయించగా, వారిలో గురువారం నాటికి 5014 మంది తమకు కేటాయించిన శాఖల్లో చేరినట్లు జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు. దీంతో దాదాపుగా ≫7

# తప్పుదోవలో మోడీ సర్కార్



- అధిక ద్రవ్యోల్బణంతో అవస్థలు పడుతున్న ప్రజలు
- విభజన విధానంతో మోడీ ప్రభుత్వం తిప్పలు
- పసలేని నిర్మలాసీతారామన్ ప్రసంగం
- నైజీరియా కంటే దిగజారిపోయాం
- నిప్పులు చెరిగిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు4:** ప్రధాని నరేంద్రమోడీపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మరోసారి విరుచుకుపడ్డారు. కేంద్ర ఆర్థిక విధానాలను గురువారంనాడు కెటిఆర్ దుయ్యబట్టారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ దేశ ఆర్థిక వ్యవస్థపైన చేసిన డొంక తిరుగుడు ప్రసంగం, మాటలు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను దాచలేవని మంత్రి కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా పార్లమెంట్‌లో దేశ ఆర్థిక వ్యవస్థపైన జరిగిన చర్చ సందర్భంగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ దేశ ప్రజలను తప్పుదోవ పట్టించేలా అనేక అసత్యాలు పలికారని కెటిఆర్ అన్నారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న ద్రవ్యోల్బణం వలన సాధారణ ప్రజలు పడుతున్న బాదలపైన నిర్మలా సీతారామన్ అబద్దాలు చెప్పారన్నారు. లోక్‌సభలో చేసిన తన వ్యాఖ్యల ద్వారా కోట్లాది మంది భారతీయులు పడుతున్న కష్టాలను ఆమె ఆవహేళన చేశారన్నారు. తమ ప్రభుత్వ వైఫల్యాలను దాచేందుకు కేంద్ర మంత్రి డొంక తిరుగుడు మాటలు మాట్లాడినా,తమ అసమర్థ ఆర్థిక విధానాల వలన భారత దేశానికి కలుగుతున్న దారుణమైన ఫలితాలను, పరిణామాలను దాచలేరన్నారు. దేశ చరిత్రలోనే అత్యంత దారుణమైన అర్థిక నిర్ణయాలు తీసుకున్న దరిద్రపు ప్రభుత్వంగా మోడీ ప్రభుత్వంలో చరిత్రలో నిలుస్తుందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనంతగా రూపాయి బలహీనపడటం,30 సంవత్సరాల్లోనే అత్యధిక ద్రవ్యోల్బనం, 45 సంవత్సరాల అత్యధికం నిరుద్యోగం, నైజీరియా లాంటి దేశాల కన్నా తక్కువ స్థాయికి పేదరిక ప్రమాణాల్లో భారత్ వెనుకబడి ఉండటం వంటి అనేక దుష్పరిణామాలే ఇందుకు ఉదాహరణలు అన్నారు. సాధారణ ప్రజలు ఉపయోగించే ప్రతి వస్తువు ధర భారీగా పెరిగిందని, ఇవన్నీ కూడా కేంద్ర ప్రభుత్వ అసమర్థ ఆర్థికవిధానాల ఫలితమే అన్నారు. ≫7

## సోనియాకు రాజగోపాల్ రాజీనామా లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీని కొందరు నిర్వీర్యం చేశారని, ఎమ్మెల్యేలను గెలిపించలేని వారు ఎమ్మెల్యేల్లో మనోధైర్యం నింపలేకపోయారంటూ పేర్కొంటూ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీకి లేఖ రాసారు. గురువారం లేఖను సోనియాగాంధీకి పంపించారు. 30 సంవత్సరాల పాటు సుశిక్షితుడైన కార్యకర్తగా కాంగ్రెస్‌లో పనిచేశారనని, ఏ పని అప్పగించినా పార్టీ కోసం రాజీపడకుండా చేశానన్నారు. కష్టాలను దిగమింగుకుంటూ పార్టీ ప్రతిష్టత కోసం పాటుపడ్డానని,మిమ్మల్ని విమర్శించిన వారికి కీలక బాధ్యతలు అప్పగించారన్నారు. అనేకపార్టీలు మారిన తరువాత తన స్వలాభం కోసం పనిచేసే వ్యక్తి కింద పనిచేయలేననంటూ లేఖలో పేర్కొన్నారు. పార్టీలో కొంద మంది పేపదే అమానిస్తున్నారన్నారు. వ్యక్తిగత విమర్శలు చేసిన ≫2

# డిస్కంలపై మరింత ఆర్థిక భారం



- ఇంధన ఎక్ఛేంజ్‌లో కరెంటు ధర సీలింగ్ ఎత్తివేత
- ఏరోజుకారోజే యూనిట్ గరిష్ట విక్రయ రేట్లు
- విద్యుత్ కొనుగోలుపై కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ప్రతిపాదన

**హైదరాబాద్, అగస్టు 4, ప్రభాతవార్త:** విద్యుత్ కొనుగోలు విషయమై కేంద్ర ప్రభుత్వం మార్పులు చేస్తోంది. ఇందువల్ల ప్రధానంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలపై (డిస్కంలు) మరింత భారం పడనుంది. రాష్ట్రాల్లో డిమాండ్ ఏర్పడిన పరిస్థితుల్లో విద్యుత్ అవసరాల నిమిత్తం ఇంధన ఎక్స్ఛేంజ్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డిస్కంలు కరెంటు కొనుగోలు చేసేస్తున్నాయి. ప్రస్తుతం ఇంధన ఎక్స్ఛేంజ్‌లో ఏ రోజు అయినా కరెంట్ గరిష్ట విక్రయ ధర యూనిట్‌కు 12 రూపాయలకు మించకూడనే సీలింగ్ నిబంధన ఉంది. అయితే ఇంధన ఎక్స్ఛేంజ్‌లో విక్రయించే కరెంటు గరిష్ట ధరపై ప్రభుత్వం ఉన్న పరిమితిని ఎత్తివేసేందుకు కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ తాజాగా ప్రతిపాదనలు చేసింది. ఇందువల్ల ఇంధన ఎక్స్ఛేంజ్‌లో కరెంటును ఏ రోజుకా రోజు అమల్లో ఉన్న రేట్లకు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం యూనిట్ గరిష్ట విక్రయ ధర 12 రూపాయలకు మించకుండా కొనుగోలు చేసే అవకాశం ఉండగా, ఇందువల్ల ఎక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న సంస్థలు (జెన్‌కో) ఇంధన ఎక్స్ఛేంజ్‌లో కరెంటు విక్రయాల్లో పాల్గొనేందుకు ఆసక్తి కనపరచడం లేదు.గరిష్ట యూనిట్ ధర 12 రూపాయల వరకూ పరిమితి ఉండడంతో అది గిట్టుబాటు కాకపోవడం వల్ల ఉత్పత్తి వ్యయం ఎక్కువ అవుతున్న సంస్థలకు నష్టంవస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కొత్తగా ప్రతిపాదనలు అమల్లోకి తీసుకువచ్చేందుకు సిద్ధమైంది. ఇందువల్ల దేశంలో విద్యుత్‌ను ఇంధన ఎక్స్ఛేంజ్‌లో అమ్ముకునే జెన్‌కోలకు ధరల విషయంలో గరిష్ట పరిమితి లేకపోవడంతో నష్టాల నుండి గట్టెక్కేందుకు ఈ ప్రతిపాదనలు వారికి లాభదాయకంగా ఉండగా, మరోవైపు కరెంటును కొనుగోలు చేసే విద్యుత్ పంపిణీ సంస్థలకు అదనపు ఆర్థిక భారంగా పరిణమించనుంది. కొత్తగా తెస్తున్న మార్పుల ప్రకారం ఏ రోజు ఉన్న ధరల ప్రకారం ఆ రోజు అమల్లో ఉన్న ధరలకు విక్రయాలు జరపాల్సి ఉంటుంది. మరుసటి రోజు కరెంటు అవసరమైన కొనుగోలు సంస్థలైన డిస్కంలు గరిష్ట ధరను కోట్ చేస్తూ ముందు రోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వ్యవధి మధ్య ఇంధన ఎక్స్ఛేంజ్‌కు ప్రతిపాదనలు ఇవ్వాల్సి ఉంటుంది. వాటిని పరిశీలించి అదే రోజు సాయంత్రం 5.30 గంటలకు ≫2




భువనగిరిలో గురువారం పాదయాత్ర చేస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

## ఉప ఎన్నికలు చాలా వస్తాయి

### కెసిఆర్ పాలనపై ప్రజలు తిరగబడుతున్నారు: భువనరిలో బండి సంజయ్

**భువనగిరి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** కెసిఆర్ పాలనపై ప్రజలు తిరగబడుతున్నారని మునుగోడు ఉప ఎన్నికతో కేసిఆర్ పథనం పతాకస్థాయికి చేరుకుంటుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని ముగ్దుంపల్లి రోడ్‌లోగల జిట్ట ఫాంహౌజ్‌లో గురువారం విలేకర్లతో ఇష్టాగోష్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో చాలా నియోజకవర్గాల్లో త్వరలో ఉప ఎన్నికలు వచ్చే అవకాశం కనిపిస్తుందని దానికి టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కారణం కాబోతున్నారని అన్నారు. నియోజకవర్గం ప్రజల చేత వత్తిడి చేయించుకుని మరీ రాజినామ చేసేందుకు ≫2



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 58.56 కోట్లు

మరణాలు-64.28 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 19,893

మరణాలు - 53

రాష్ట్రంలో కొత్తగా

**1061 కేసులు**

మృతులు జీరో

2లో

- రూ.600 కోట్లతో హైదరాబాద్-వైజాగ్ గ్రీన్‌ఫీల్డ్ హైవే
- ఖమ్మం-సూర్యాపేట రహదారి పనులు పూర్తి
- ఖమ్మం-కొవ్వూరు నడుమ ఆరంభమైన పనులు
- హైదరాబాద్ నుండి వైజాగ్‌కు తగ్గనున్న ప్రయాణ భారం
- రూ.14వేల కోట్లతో విజయవాడ నాగపూర్ ఎక్స్‌ప్రెస్ హైవేకు శ్రీకారం
- ఖమ్మం - వరంగల్ మంచిర్యాల మీదుగా రోడ్డు నిర్మాణం



## తెలుగు రాష్ట్రాల మెడలో 'భారతమాల'

**ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం:** దేశంలోని ప్రధాన నగరాల నడుమ రవాణాను వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం భారతమాల పరియోజనలోభాగంగా చేపట్టిన గ్రీన్‌ఫీల్డ్ హైవేల నిర్మాణం ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు వరంగా మారింది. పాత కాలపు రోడ్లతో ప్రయాణ భారాన్ని మోస్తున్న వాహనదారులకు భారతమాల ప్రాజెక్ట్ ద్వారా భారం దిగినట్లయింది. దేశ వ్యాప్తంగా 22 గ్రీన్‌ఫీల్డ్ హైవేల నిర్మాణానికి ≫2



గురువారం హైదరాబాద్‌లో పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం బ్రోచర్‌ను విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్. చిత్రంలో మంత్రులు తలసాని, మహమూద్ అలీ, మల్లారెడ్డి, సిఎస్ సోమేశ్ కుమార్, డిజిపి మహేందర్‌రెడ్డి, సిపి ఆనంద్ తదితరులు

# పోలీసు 'పవర్'ఫుల్

>> అనుకున్నది కాదని, ఎంతో గొప్ప సంకల్పంతో రూపుదిద్దుకున్నదని, దేశంలో ఇలాంటిది ఎక్కడా లేదని ఆయన అన్నారు. కమాండ్ కంట్రోల్ నిర్మాణ ఘనత డిజిపి మహేందర్ రెడ్డికే దక్కు తుందని, దీనికోసం ఆయన ఎంతగానో శ్రమించారని సిఎం కొనియాడారు. వాస్తవానికి రెండేళ్ల క్రితమే దీని నిర్మాణం పూర్తి కావాల్సి వున్నా కరోనా కారణంగా ఆలస్య మయ్యిందని ఆయన అన్నారు. కమాండ్ కంట్రోల్ పోలీసు శాఖ ఆధీనంలోనే వున్నా రాష్ట్రంలో ఎక్కడ విపత్తులు సంభవించినా పోలీసుల సహకారంతో ఇతర సర్కారీ విభాగాలు ఇక్కడి నుంచి ఏర్పాట్లను పర్యవేక్షిస్తాయని సిఎం అన్నారు. కమాండ్ కంట్రోల్‌లో తనతో సహా అన్ని సర్కారీ విభాగాలకు ఛాంబర్లు వున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణ ఏర్పాటయ్యాక రాష్ట్రంలో నేరాలు చాలావరకు తగ్గాయని, శాంతి భద్రతలు భేషుగ్గా వున్నాయని, ఇదంతా పోలీసుల కృషి వల్లే సాధ్యమయ్యిందని సిఎం గుర్తు చేశారు. ఇదే సమయంలో పోలీసులు ఎన్నో త్యాగాలు చేయడం వల్లే ఇదంతా సాధ్యమయ్యిందని ఆయన తెలిపారు. ఎస్ఐబి, సిఐ సెల్ వంటివి ఏర్పడడం అప్పటి పోలీసు అధికారుల ముందుచూపుకు నిదర్శనమని సిఎం అన్నారు. ఇందుకుగానూ పోలీసులను ఆయన అభినందించారు, అయితే ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల మహమ్మారి అత్యంత ప్రమాదకరంగా మారిందని సిఎం చెబుతూ వీటిని ఎట్టిపరిస్థితులైనా కట్టడి చేయాల్సిందేనని చెప్పారు. ఎక్కడో ఆఫ్రికా దేశాలలో వుంటున్న నేరగాళ్ల హైదరాబాద్ కేంద్రంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న విషయాన్ని ఆయన వెల్లడిస్తూ భవిష్యత్తులో ఇటువంటి నేరాలు ఆపేందుకు అదనపు డిజి స్థాయిలోని అధికారిని నియమించి ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేయాలని డిజిపి మహేందర్ రెడ్డిని ఆయన కోరారు. మాదకద్రవ్యాల విషయంలోనూ కఠినంగా వ్యవహరించకుంటే భవిష్యత్తులో యువత పెను ప్రమాదంలో పడే వీలుందని ఆయన అన్నారు. అమెరికాలోని న్యూయార్క్ నగరంలో గతంలో సైబర్ నేరాలు,మాదకద్రవ్యాల తీవ్రరూపం దాల్చిన విషయాన్ని సిఎం ఉదహరించారు. ఇప్పుడు అక్కడ పోలీసుల కఠిన చర్యల వల్ల ఇవి రెండు దాదాపు అంతమయ్యాయని ఆ యన తెలిపారు. ఈ విషయమై పాఠశాల, కళాశాలల స్థాయిలో పాఠ్యాంశాలు వుండాలని ఆయన కోరారు. రాష్ట్రం ఏర్పడిన కొత్తలో గుడుంబా మహమ్మారి వుండేదని, పేకాట క్లబ్బులు విచ్చలవిడిగా వుండేవవని, దీని వల్ల ఎన్నో కుటుంబాలు ఛిద్రమయ్యాయని, ఈ నేపథ్యంలోనే తమ సర్కారు వీటిపై ఉక్కుపాదమోపిందని సిఎం తెలిపారు. జూదగాళ్లు, గుడుంబా డాన్‌లు రాష్ట్రంలో ఎక్కడా కనబడడం లేదని ఆయన గుర్తు చేశారు. తాను గతంలో ఒకసారి సింగపూర్‌కు వెళ్లిన సమయంలో అర్థరాత్రి వేళ ఒంటరిగా ఒక్కడినే కొంతదూరం ప్రయాణం సాగించానని, అక్కడ ఏ సమయంలో కూడా ఎవరికీ ఇబ్బందులు లేని పరిస్థితులు వున్నాయని, అటువంటి పరిస్థితులు మనవద్ద కూడా రావాలని ఆయన ఆకాంక్షించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ గురించి సిఎం కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో రాష్ట్ర పోలీసులు మెరుగైన ఫలితాలు సా ధించారని, అయితే సంస్కారం విషయంలో మరింత పరిణతి సాధించాల్సి వుందని, అప్పుడే పోలీసు శాఖకు మంచి పేరు వస్తుందని ఆయన వెల్లడించారు. తెలంగాణ పోలీసు విభాగం దేశానికే రోల్‌మాడల్‌గా వుండాలని, ఈ విషయంలో అమెరికా తరహాలో ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావాలని, ఇందుకు సంబంధించిన పూర్తి కార్యచరణ ప్రణాళికను రూపొందిచాలని, దీనికి సర్కారు తరపున పూర్తి సహాయ సహకారాలు వుంటాయని సిఎం పేర్కొన్నారు. కమాండ్ కంట్రోల్ మరింత ఉన్నతంగా వుండేం దుకు విశ్రాంత పోలీసు ఉన్నతాధికారులు సహకారం అందించాలని సిఎం కోరారు. డిజిపి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సిఎంకెసిఆర్ సంకల్ప బలంతోనే కమాండ్ కంట్రోల్ రూపుదిద్దుకుందని అన్నారు. కమాండ్ కంట్రోల్ పూర్తి అధునాతన హంగులతో వున్నందున రాష్ట్రంలో ఎక్కడ ఎలాంటి విపత్తులు సంభవించినా ఎదుర్కొనేం దుకు సిద్ధంగా వున్నామని ఆయన తెలిపారు. అంతకు ముందు కమాండ్ కంట్రోల్‌లోని 19వ అంతస్తులో గల సిటీ కొత్వాల్ ఛాంబర్‌ను సిఎం కెసిఆర్ ప్రారంభించి పోలీసు కమిషనర్ ఆనంద్‌ను కుర్చీలో కూర్చొబెట్టారు. అనంతరం సిఎం కెసిఆర్ తన కోసం నిర్మించిన ఛాంబర్‌ను కూడా ప్రారంభించారు. సమావేశం అనంతరం సిఎం కెసిఆర్‌కు డిజిపి మహేందర్ రెడ్డి జ్ఞాపికను అందజేశారు. దీని తరువాత కమాండ్ కంట్రోల్‌ను నిర్మించిన బిల్డర్స్‌తో పాటు పలువురికి సిఎం కెసిఆర్ జ్ఞాపికలను అందజేశారు. ఈ సమావేశంలో హోం మంత్రి మహమూద్ అలీ, మంత్రులు తలసాని శ్రీనివాస యాదవ్, ప్రశాంత్ రెడ్డి, మల్లారెడ్డి, ఎంఎల్‌ఎలు దానం నాగేందర్, మాగంటి గోపీనాథ్ చౌదరి, నగర మేయర్ విజయలక్ష్మీ, సహా పలువురు పోలీసు ఉన్నతాధికారులు, విశ్రాంత డిజిపిలు, త్రివిధ దళాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రాజీనామా లేఖ

>> వారికి కీలక పదవి అప్పగించడం బాధగా ఉందన్నారు. ఇప్పటికే అనేక పార్టీలు మారి స్వలాభం కోసం ఓ ప్రజాప్రతినిధి చేయకూడని పనులు చేశారన్నారు. జైలు పాలైన వ్యక్తి ఆధ్వర్యంలో నేను కలిసి పనిచేయలేదన్నారు. తెలంగాణే అంటేనే ఆత్మాభిమానం, ఆత్మగౌరవం అన్న విషయం మీకు తెలియంది కాదూ అంటూ లేఖలో పేర్కొన్నారు. అరవై సంవత్సరాలక కలనుసాకారం చేసుకునేందుకు అనేక వందలమంది ఆత్మబలిదానాలు చేసిన విషయం మీకు తెలిసిందేనన్నారు. అందరి చొవరతో సాకారమైన తెలంగాణరాష్ట్రం కెసిఆర్ కుటుంబం చేతిలోబందీ అయింద న్నారు. ఈ బంది నుంచి విడిపిచేందుకు తెలంగాణాలో మరో ప్రజాస్వామిక పోరాటం అవసరం ఉందని నేను నమ్ముతున్నానన్నారు. ఎమ్మెల్యేపదవితో పాటు పార్టీకిరాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధం గా 8వ తేదిన అపాయింట్‌మెంట్ ఇవ్వాల్సిందిగా రాజగోపాల్‌రెడ్డి స్పీకర్‌ను సైతం కోరినట్లు సమాచారం.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:04/08/22

DAY - SINGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 359117
2nd Prize Rs.7000/- 26952
3rd Prize Rs.3500/-
02710 11828 20938 42568 58422
69879 72902 77916 78964 89562
4th Prize Rs.200/-
1746 1763 3439 6640 8444 8832 9084
9433 9725 9795
5th Prize Rs.100/-
0478 1000 2640 6822 8578 8758 9334
9362 9648 9980
6th Prize Rs.50/-
0144 1893 3417 4678 6291 7624 9048
0479 1924 3485 4794 6509 7670 9161
0491 1951 3532 4875 6643 7715 9189
0588 2055 3580 5038 6646 7865 9224
0656 2121 3666 5208 6661 7954 9246
0671 2131 3774 5329 6713 7977 9325
0689 2244 3891 5679 6979 8172 9390
0933 2280 4007 5803 7065 8235 9558
0971 2371 4146 5827 7075 8291 9656
1041 2495 4167 5832 7101 8328 9741
1280 2699 4336 5904 7178 8483
1399 2765 4408 6042 7205 8657
1421 3153 4432 6043 7233 8660
1636 3301 4562 6228 7345 8707
1692 3355 4592 6267 7457 9042

DAY - KUIL SERIES Dr No:146
1st Prize Rs.100000/- 739929
2nd Prize Rs.7000/- 03397
3rd Prize Rs.3500/-
04068 12266 25824 35748 72710
85880 89165 90774 97547 99950
4th Prize Rs.200/-
0746 2802 3025 3689 5055 6754 6947
7386 7835 8849
5th Prize Rs.100/-
0307 0705 1184 2744 3538 3754 5086
6460 7842 9248
6th Prize Rs.50/-
0008 1921 3523 5159 6393 7492 9113
0203 1937 3770 5189 6407 7579 9126
0228 2204 3873 5380 6442 7644 9143
0565 2283 3885 5424 6513 7674 9332
0655 2307 3934 5426 6526 7990 9337
0939 2425 4135 5565 6622 8031 9537
0958 2438 4431 5684 6773 8271 9546
1147 2583 4468 5926 6807 8534 9731
1282 2611 4491 5971 6840 8545 9798
1391 2666 4616 5983 7008 8614 9819
1476 3161 4907 6037 7011 8666
1483 3198 4995 6152 7210 8752
1524 3302 5074 6161 7253 8812
1684 3319 5122 6274 7347 8826
1735 3427 5150 6370 7401 8925

**ROSA DEER PLATINUM THURSDAY**
DrawDate on:04/08/22

DAY - ROSA SERIES Dr No:146
1st Prize Rs.100000/- 885630
2nd Prize Rs.7000/- 89194
3rd Prize Rs.3500/-
05489 09834 33928 42755 43598
61351 75879 77500 84028 92776
4th Prize Rs.200/-
0581 1056 3641 4170 4590 5070 6128
6939 7798 9669
5th Prize Rs.100/-
1153 3364 3462 3500 4568 5299 6108
7021 7178 9932
6th Prize Rs.50/-
0042 1831 3039 4419 5754 7244 8700
0113 1916 3068 4451 5796 7320 8744
0120 2029 3224 4488 5937 7444 9079
0475 2119 3319 4564 6038 7619 9187
0753 2253 3501 4680 6049 7740 9233
0769 2343 3636 4773 6366 7843 9481
0793 2365 3688 4784 6376 7975 9585
0822 2446 3716 5083 6498 8058 9729
1048 2448 3745 5092 6643 8123 9800
1079 2618 3887 5154 6833 8218 9851
1175 2633 3984 5191 6870 8328
1260 2713 4228 5249 6970 8380
1470 2750 4310 5419 7019 8497
1543 2945 4335 5443 7091 8564
1685 3017 4404 5709 7153 8587

DAY - DEER SERIES Dr No:146
1st Prize Rs.100000/- 672123
2nd Prize Rs.7000/- 05980
3rd Prize Rs.3500/-
11568 23826 24760 24890 25776
27560 31848 40138 49397 75263
4th Prize Rs.200/-
0426 0965 1862 2045 2368 3552 4489
6359 7003 7538
5th Prize Rs.100/-
0306 1363 4518 4802 5072 5280 6002
7071 8655 9808
6th Prize Rs.50/-
0048 1593 2655 4180 5311 7223 9050
0080 1627 3024 4204 5379 7246 9191
0083 1674 3034 4272 5446 7658 9258
0111 1677 3289 4313 5456 7800 9470
0199 1810 3416 4317 5531 7916 9485
0541 1922 3517 4374 5720 8025 9493
0552 2107 3539 4396 5750 8201 9705
0588 2206 3612 4438 5773 8256 9893
0771 2212 3890 4451 5795 8276 9969
0830 2228 3979 4843 5840 8318 9974
0929 2402 4026 4851 5984 8367
1012 2566 4099 4859 6152 8438
1237 2576 4103 4869 6268 8497
1453 2641 4134 4955 6424 8554
1496 2644 4147 5020 7110 8714

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:04/08/22

DAY - THANGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 587649
2nd Prize Rs.7000/- 18538
3rd Prize Rs.3500/-
11717 12560 22275 22707 33012
56909 58504 81252 85576 97567
4th Prize Rs.200/-
1426 2862 4783 5057 5089 6014 7400
8316 8476 9510
5th Prize Rs.100/-
1911 1965 2170 2439 4024 4883 5213
5868 8446 8694
6th Prize Rs.50/-
0347 2342 4482 5730 6491 8044 9480
0589 2410 4485 5776 6510 8085 9498
0667 2433 4509 5795 6516 8241 9513
0881 2448 4583 5925 6602 8438 9535
1171 2553 4646 5934 6609 8508 9576
1213 2654 4676 5979 6789 8556 9655
1304 2673 4850 5980 7094 8771 9669
1390 2857 4852 5981 7231 8794 9681
1588 3888 5039 6039 7232 8888 9813
1783 3922 5141 6062 7425 8952 9889
1912 4042 5156 6259 7451 8954
1983 4048 5325 6262 7546 8955
2008 4153 5362 6289 7548 8971
2055 4294 5497 6463 7648 9026
2134 4410 5515 6467 7944 9246

DAY - VAIRAM SERIES Dr No:5
1st Prize Rs.50000/- 279654
2nd Prize Rs.7000/- 31386
3rd Prize Rs.3500/-
07703 08640 11795 13707 20713
51543 54793 62145 80501 96770
4th Prize Rs.200/-
0241 0908 2438 4401 4484 6262 6586
7107 8083 8335
5th Prize Rs.100/-
0449 0977 2182 3531 3732 5276 6454
6600 6795 8094
6th Prize Rs.50/-
0011 1755 2694 4074 5734 7235 8506
0075 1834 2724 4104 5976 7393 8945
0171 1850 2781 4206 6155 7450 8979
0503 1853 3023 4442 6433 7511 9113
0559 1878 3046 4453 6460 7543 9396
0570 1888 3123 4735 6504 7613 9557
0892 1994 3204 4784 6720 7637 9663
0948 1995 3212 4833 6836 7781 9710
1121 2009 3388 4889 6858 7840 9728
1187 2222 3477 4993 6889 7903 9748
1341 2339 3513 5260 6934 7940
1349 2415 3770 5411 6956 8033
1601 2502 3904 5580 7093 8048
1646 2594 3930 5708 7102 8296
1709 2614 4012 5729 7112 8480

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:04/08/22

DAY - NALLANERAM SERIES Dr No:146
1st Prize Rs.50000/- 221198
2nd Prize Rs.7000/- 75480
3rd Prize Rs.3500/-
05466 09775 10614 16912 26273
43890 45052 48402 60169 97706
4th Prize Rs.200/-
1244 3288 4323 5268 5525 6230 6681
7327 8936 9057
5th Prize Rs.100/-
1301 2704 3079 4006 5334 6925 7194
8340 8492 8995
6th Prize Rs.50/-
0045 1658 3873 5356 6438 7512 9098
0164 1703 3975 5375 6502 7651 9119
0342 1714 4025 5457 6558 7846 9388
0636 1808 4039 5545 6700 7852 9419
0687 2160 4071 5584 6806 7874 9449
0835 2327 4100 5711 6881 8034 9620
0848 2379 4121 5752 6945 8151 9674
0965 2620 4194 5925 7056 8252 9778
0988 2625 4365 5928 7134 8289 9870
1303 2720 4513 6000 7265 8571 9925
1347 2737 4573 6026 7281 8688
1368 2834 4596 6060 7339 8793
1481 3194 4676 6238 7391 8944
1486 3416 5157 6263 7393 8962
1596 3759 5225 6409 7508 8971

DAY - MANI SERIES Dr No:5
1st Prize Rs.50000/- 543727
2nd Prize Rs.7000/- 88495
3rd Prize Rs.3500/-
17748 18229 23885 39939 45417
46403 54008 64951 79100 90409
4th Prize Rs.200/-
1967 4376 6376 6880 7899 8087 8770
8935 9599 9702
5th Prize Rs.100/-
0030 0407 0757 1731 2728 2771 3827
5839 5903 9025
6th Prize Rs.50/-
0066 2158 3538 5015 6121 7455 8717
0294 2184 3824 5064 6198 7654 8767
0514 2308 3939 5107 6485 7787 8783
0649 2459 4053 5221 6563 8152 8811
0683 2473 4076 5352 6721 8206 8825
0685 2703 4202 5377 6749 8211 8848
1149 2811 4281 5418 6879 8283 9022
1152 2934 4352 5419 6891 8350 9329
1252 3028 4412 5491 6947 8406 9561
1268 3075 4498 5748 7068 8440 9963
1664 3185 4519 5797 7122 8455
1764 3238 4693 5892 7191 8480
1902 3325 4767 6009 7198 8530
1917 3350 4827 6036 7235 8570
2069 3409 4856 6114 7386 8603

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:04/08/22

DAY - KUMARAN SERIES Dr No:146
1st Prize Rs.50000/- 937269
2nd Prize Rs.7000/- 26532
3rd Prize Rs.3500/-
05785 11443 25274 48415 49998
54548 61782 67432 77977 85307
4th Prize Rs.200/-
0071 0319 1003 1505 3166 5424 7723
7795 9383 9971
5th Prize Rs.100/-
0446 1201 3017 4407 6829 7598 7762
8457 8595 9603
6th Prize Rs.50/-
0050 1859 3057 4979 6523 8044 9042
0128 1877 3244 5218 6624 8047 9108
0202 1905 3329 5279 6650 8116 9160
0322 1945 3360 5346 6667 8270 9244
0388 2125 3448 5368 6843 8284 9440
0479 2280 3510 5426 7098 8380 9565
0498 2288 3534 5440 7152 8489 9752
0783 2336 3663 5551 7245 8492 9840
0940 2443 3928 5571 7248 8525 9851
0959 2447 3994 5632 7573 8533 9989
1037 2709 4074 5955 7576 8738
1073 2880 4187 6096 7659 8829
1108 2899 4217 6186 7709 8833
1628 2929 4506 6248 7831 8916
1747 3035 4766 6252 8041 9008

DAY - VISHNU SERIES Dr No:146
1st Prize Rs.50000/- 835262
2nd Prize Rs.7000/- 67927
3rd Prize Rs.3500/-
06849 17858 32635 41865 45305
57166 59360 59815 70706 89677
4th Prize Rs.200/-
0104 0147 2963 3537 4459 4629 6164
6286 7701 8970
5th Prize Rs.100/-
0708 5391 5542 6484 6533 7267 7505
8046 8327 9207
6th Prize Rs.50/-
0024 1440 3321 4798 6882 7766 9166
0221 1526 3340 4812 6979 7865 9167
0227 1528 3431 5209 7001 7914 9213
0230 1717 3469 5276 7044 8178 9337
0257 1808 3527 5338 7137 8195 9409
0268 1884 3623 5492 7150 8283 9433
0508 2195 3668 5572 7156 8299 9529
0841 2804 3875 5612 7162 8491 9776
1063 2876 4070 5922 7221 8612 9791
1107 2941 4129 6200 7244 8659 9955
1149 2966 4317 6324 7291 8696
1151 3033 4321 6366 7312 8745
1193 3239 4541 6410 7482 8758
1317 3311 4700 6464 7693 8885
1352 3312 4775 6597 7706 8980

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:04/08/22

SWARNALAXMI SERIES Dr No:146
1st Prize Rs.50000/- 192677
2nd Prize Rs.7000/- 57909
3rd Prize Rs.3500/-
13344 13979 24422 35109 35653
46209 57630 68809 79744 81921
4th Prize Rs.200/-
1751 2717 3673 4132 4358 4932 5157
6730 7177 7285
5th Prize Rs.100/-
1217 1789 1995 2970 3409 5921 6316
6555 6868 8363
6th Prize Rs.50/-
0033 1460 2937 4737 5828 7137 8796
0158 1517 2964 4954 6076 7292 9037
0162 1878 3057 4970 6164 7303 9326
0258 1883 3396 5128 6289 7466 9373
0476 1990 3422 5133 6369 7483 9528
0718 2015 3722 5197 6385 7635 9621
0765 2155 3821 5241 6543 7822 9801
0824 2309 3872 5558 6576 7836 9838
0957 2311 4002 5561 6636 7871 9896
0999 2386 4104 5569 6764 7911 9951
1008 2577 4110 5596 6846 8101
1019 2680 4208 5637 6864 8456
1144 2684 4241 5706 6937 8495
1223 2725 4510 5727 7097 8532
1445 2782 4688 5753 7136 8726

DAY - LION SERIES Dr No:5
1st Prize Rs.50000/- 434912
2nd Prize Rs.7000/- 45825
3rd Prize Rs.3500/-
12543 23929 34239 45441 56691
67823 78705 89860 89991 91504
4th Prize Rs.200/-
3295 4041 4111 6394 6473 6735 7257
8789 9156 9595
5th Prize Rs.100/-
0871 1512 3428 4504 6420 6466 7556
7737 8070 9923
6th Prize Rs.50/-
0019 1560 3081 4623 5735 7076 8328
0095 1573 3293 4817 5857 7383 8408
0173 1674 3464 4883 5871 7419 8510
0194 1675 3637 4889 5932 7512 8877
0247 1822 3795 5083 5956 7564 9268
0460 1843 4047 5162 6059 7655 9280
0642 1922 4187 5366 6167 7692 9335
0741 2158 4221 5489 6248 7697 9605
0758 2196 4241 5525 6289 7718 9741
0858 2263 4360 5528 6492 7943 9889
0955 2370 4368 5600 6599 7965
1209 2640 4382 5644 6779 8038
1276 2660 4438 5656 6797 8060
1387 2739 4460 5669 6973 8194
1501 2787 4622 5687 7020 8260

# 'సుప్రీం' కొత్త చీఫ్‌గా జస్టిస్ లలిత్!

>> రిటైర్ అవుతున్నారు. ఆ తర్వాత యుయులలిత్ చీఫ్‌జస్టిస్‌గా బాధ్యతలు స్వీకరిస్తారు. సుప్రీంకోర్టు 49వ ప్రధానన్యాయమూర్తిగా బాధ్యతలుస్వీకరించనున్న లలిత్ పదవీకాలం కేవలం 74 రోజులు మాత్రమే. ఆయన వచ్చే నవంబరు 8వ తేదీతో 65 ఏళ్లు వస్తాయి. గత ఏడాది ఏప్రిల్ నెలలో ఎస్ఎ బాబ్డేనుంచి జస్టిస్ రమణ బాధ్యతలుస్వీకరించారు. 16 నెలలపాటు చీఫ్‌జస్టిస్‌గా పనిచేసిన సంగతి తెలిసిందే. జస్టిస్ లలిత్ తర్వాత వచ్చే ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ డివై చంద్రచూడ్ అవుతారని అంచనా. ఆయన తండ్రి జస్టిస్ వైవిచంద్రచూడ్ కూడా చీఫ్‌జస్టిస్‌గా పనిచేసారు. 1978 నుంచి 1985వరకూ ఆయనే సుప్రీం చీఫ్ జస్టిస్‌గా పనిచేసారు. ఇప్పటివరకూ జస్టిస్ కమల్‌నారాయణ్‌సింగ్ 1991లో కేవలం 17 రోజులు మాత్రమే చీఫ్‌జస్టిస్‌గా పనిచేసారు. చీఫ్‌జస్టిస్‌గా రానున్న జస్టిస్ యుయులలిత్ కొల్లీజియంను కూడా పర్యవేక్షిస్తారు. న్యాయవ్యవస్థలో న్యాయమూర్తుల నియామకాలు ఇతర అంశాలకు సంబంధించి అత్యున్నత పర్యవేక్షణ సంస్థగా కొల్లీజియం వ్యవహరిస్తున్నది. 2014 ఆగస్టు 13వ తేదీ యుయులలిత్ సుప్రీం న్యాయమూర్తిగా బాధ్యతలుచేపట్టారు. అంతకుముందు ఆయన సీనియర్ న్యాయవాదిగాపనిచేసారు. ఆయన తండ్రి యుఆర్ లలిత్‌కూడా న్యాయవాదిగానేపనిచేసి ఢిల్లీ హైకోర్టులో న్యాయమూర్తిగాపనిచేసారు. 1957లో జన్మించిన యుయులలిత్ న్యాయవాదిగా 1983లో ప్రాక్టీసు ప్రారంభించారు. బాంబే హైకోర్టులో 1985 వరకూ ప్రాక్టీసుచేసిన ఆయన ఢిల్లీకి 1986లో తన ప్రాక్టీసును మార్చారు. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాదిగా 2004లో ఎన్‌రోల్ అయ్యారు. తర్వాత పదేళ్లకు ఆయన సుప్రీం న్యాయమూర్తిగాపదోన్నతిపొందారు. గత ఏడాది జూన్‌లోనే ఆయన నేషనల్ లీగల్‌సర్వీసెస్ అథారిటీకి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా వ్యవహరించారు. ట్రిపుల్ తలాక్ తీర్పులో కూడా జస్టిస్ లలిత్‌కూడా బెంచ్ న్యాయమూర్తిగా పనిచేసారు. ట్రిపుల్ తలాక్ అనేది రాజ్యాంగ విరుద్ధమని తీర్పుచెప్పిన న్యాయమూర్తుల్లో లలిత్‌కూడా ఉన్నారు.

# ఉప ఎన్నికలు చాలా వస్తాయి

>> ముందుకు వస్తున్నారని అన్నారు. చీకొటి వ్యవహారంలో కెసిఆర్ కుటుంబ పాత్రపై ఆరోపణలు వస్తున్నాయని చీకొటి ప్రవీణ్ వ్యవహారం కోర్టు చూసుకుంటుంది కానీ క్యాసినో వ్యవహారం తెరపైకి రావడంతో అందులో పాత్ర ఉన్న కొంత మంది టిఆర్ఎస్ నేతలు తమ ఆఫీస్‌లను బంద్ చేసుకుంటున్నా రన్నారు. బిజెపి అధికారంలోకి రాగానే జర్నలిస్టు సంక్షేమంపై విధానపరమైన నిర్ణయం తీసుకుని అమలు చేస్తామని అన్నారు. నయీం కేసుతో పాటు మొత్తం వ్యవహారంపై బిజెపి వచ్చాక ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేస్తామని, నయీం అరాచాల వెనుక టిఆర్ఎస్ హస్తం ఉందని, అయితే నయీంతోనే కేసిఆర్ కుటుంబానికి అనుకోని ఇబ్బంది రావడంతోనే ఎంకౌంటర్ చేయించాడన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి గెలిచి తీరుతుందని దీమా వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్ ఆర్టిసి ఆస్తులను ప్రయివేటీకరణ చేసేందుకు కుట్రకు తెరలేపారని ఆరోపించారు. తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బిజెపికి 62 సీట్లతో పాటు 47 నుండి 53 శాతం వరకు ఓట్లు వస్తాయని సర్వే నివేధికల్లో వెల్లడవుతుందన్నారు. ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా భువనగిరి శివారు నుండి పాదయాత్ర ప్రారంభించారు. కరోనా సమయంలో జర్నలిస్టుల పాత్ర మాటల్లో వర్ణించలేనిదని కరోనా సమయంలో కేసిఆర్ ఫాంహౌజ్‌లో పడుకున్నారన్నారు. పాలమూరు జిల్లాలో పాదయాత్ర సమయంలో జర్నలిస్టులు డబుల్ బెడ్ రూం ఇండ్ల విషయం దృష్టికి తేగా బిజెపి అధికారంలోకి వస్తే మీడియా మిత్రులకు ఇండ్లు కట్టించే బాధ్యత తీసుకుంటామన్నారు. జర్నలిస్టులను ఆయుష్మాన్ భారత్‌లో కలుపుతామని అన్నారు. డ్రగ్స్ స్కామ్‌లో కెసిఆర్ ప్రభుత్వం హడావుడి చేసి తర్వాత ఎలా నీరుకార్చిందో చూశామని, చీకొటి క్యాసినో విధానం కూడా అంతే అన్నారు. కాళేశ్వరం మునగడానికి ప్రధాన కారకుడు కేసిఆర్ అని కేసిఆర్ శంకర్‌దాదా ఎంబిబిఎస్ లాంటి ఇంజనీరింగ్‌తోనే ఇలా జరిగిందన్నారు. ధరణి పేరుతో భూములను ఖబ్జా చేస్తున్నారని, బిజెపి ప్రభుత్వం వస్తే ఉచిత విద్య, వైద్యం అందిస్తామని, అర్హులైన పేదలకు ప్రధానమంత్రి ఆవాస్‌యోజన క్రింద ఇండ్లు కట్టించి ఇస్తామన్నారు. బిజెపిలో అంతర్గత విభేతాలు లేవని అందరూ చర్చించి నిర్ణయం తీసుకుంటారని ప్రజల కోసం పార్టీ కోసం పనిచేసే వారికి మాత్రమే బిజెపిలో స్థానం ఉంటుందన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల నేపద్యంలో ఈ నెల 6న ఓటు వేసేందుకు డిల్లీకి వెళ్తున్న ఒక్క రోజు ప్రజా సంగ్రామ యాత్రకు సెలవు ఉంటుందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద 2.7 లక్షల పైగా ఇండ్లు మంజూరు చేయడంతో పాటు 4 వేల కోట్లు విడుదల చేసిందని సంబంధిత లబ్దిదారుల లిస్టు ఇవ్వమంటే కేసిఆర్ సర్కారు ఇవ్వడంలేదని పైగా నిధులను దారి మల్లించి డబుల్ బెడ్‌రూం పేరుతో కట్టించిన ఇండ్లు 8 వేలు మాత్రమేనని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన పేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద ఇండ్లు కట్టిస్తామన్నారు.

# డిస్కంలపై మరింత ఆర్థిక భారం

>> తుది ధరలను జాతీయ లోడ్ డిస్పాచ్ కేంద్రం ప్రకటిస్తుంది. ఇందువల్ల ప్రతీ రోజూ విద్యుత్ గరిష్ట డిమాండ్ ఉన్న సమయంలో ఎక్కువ ధరలకు కరెంటును డిస్కంలకు అమ్ముకునే వెసులుబాటు కలుగుతుంది. ఏ రాష్ట్రంలో అయితే డిమాండ్‌కు తగినంత కరెంటు లేక లోటులో ఉన్న రాష్ట్రాల డిస్కంలు మాత్రమే ఎక్కువ ధరలను కోట్ చేసి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి తప్పనిసరి కానుంది. ఇందుకు గరిష్ట ధర ఎంత ఉండాలనే నిబంధనలు ఏవీ లేకపోవడంతో వాటి రేట్లు భారీగా పెరిగే అవకాశం కలుగుతుంది. కాగా గతంలో గరిష్ట ధర ఎంత ఉండాలనే నిబంధన లేదు. ఇందువల్ల కొద్ది నెలల క్రితం వరకూ గరిష్ట ధర ఏ రోజుకారోజు విపరీతంగా పెరిగి ఒక దశలో యూనిట్‌ను 20 రూపాయల చొప్పున వివిధ రాష్ట్రాల డిస్కంలు కరెంటును కొనుగోలు చేశాయి. దీనివల్ల డిస్కంలపై ఆర్థిక భారం పడుతుండడంతో అవి అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఇంధన ఎక్స్ఛేంజ్‌లో విద్యుత్ కొనుగోలుకు సంబంధించి గరిష్ట ధరపై సీలింగ్ ఉండాలని తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలతో సహా పలు రాష్ట్రాల డిస్కంలు ఇంధన ఎక్స్ఛేంజ్‌ను కోరాయి. ఈ మేరకు ఎక్స్ఛేంజ్‌లో కొనుగోలు చేసే విద్యుత్ యూనిట్‌కు 12 రూపాయలు మించకూడదనే నిబంధను విద్యుత్ నియంత్రణా మండలి గతంలో అమల్లోకి తెచ్చింది. ఇది కొంతకాలం అమలు చేసిన విద్యుత్ పంపిణీ సంస్థలు ఈ కరెంటు కొనుగోలు ధరలకు గరిష్ట పరిమితి విధించడం వల్ల తమకు నష్టాలు వచ్చి విద్యుత్‌ను అమ్ముకోలేకపోతున్నట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లాయి. ఈ నేపథ్యంలో మళ్లీ విద్యుత్ కొనుగోలు విషయంలో ప్రస్తుతం అమల్లో ఉన్న ధరల గరిష్ట పరిమితిని ఎత్తివేసి గతంలో ఏ రోజు కారోజు ధరల ప్రకారం కరెంటును తీసుకునే ప్రతిపాదన చేసినట్లు, త్వరలో ఇది అమల్లోకి వస్తుందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.



గురువారం న్యూఢిల్లీలో ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# తెలుగు రాష్ట్రాల మెడలో 'భారతమాల'

>> నడుం బిగించగా అందులో రెండు ప్రాజెక్టులు ఆంధ్రా-తెలంగాణ నడుమ మరింత అనుసంధానతను పెంచబోతున్నాయి. ప్రధానంగా హైదరాఆద్ నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదిత రాజధాని వైజాగ్ వరకూ చేపట్టిన గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు 30శాతం వరకూ పూర్తయ్యాయి. హైదరాబాద్ నుండి సూర్యాపేట వరకూ ఇప్పటికే నేషనల్ హైవే ఉండగా సూర్యాపేట నుండి ఖమ్మం మీదుగా వైజాగ్‌కు రూ.600 కోట్లతో ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు ప్రారంభమయ్యాయి. మొదటి దశలో సూర్యాపేట - ఖమ్మం నడుమ రూ.2వేల కోట్లతో 59 కిలోమీటర్లు నాలుగు వరుసలుగా రహదారి పనులు పూర్తయ్యాయి. అక్టోబర్ నాటికి ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రారంభం కానుండగా ఖమ్మం-కొవ్వూరుల నడుమ కూడా కాస్త ఆలస్యంగా పనులు ప్రారంభమయ్యాయి. సూర్యాపేట-కొవ్వూరు హైవే పనులను మూడు విభాగాలుగా విభజించగా తొలుత సూర్యాపేట- ఖమ్మం రహదారి పనులు పూర్తయ్యాయి. ఖమ్మం -దేవరపల్లి, దేవరపల్లి - కొవ్వూరు పనులు కూడా ప్రస్తుతం ప్రారంభదశలో ఉన్నాయి. ఈరోడ్డ నిర్మాణం పూర్తయితే వైజాగ్-హైదరాబాద్‌ల నడుమ50 కిలోమీటర్ల దూరం తగ్గడంతో పాటు వైజాగ్ విజయవాడలనడుమ ట్రాఫిక్‌భారం తగ్గనుంది. మరోవైపు తెలంగాణ ప్రాంతం నుండి కృష్ణపట్నం, విశాఖపట్నం పోర్టులకు సరుకు రవాణా మరింత సులభం కానుంది.
అదలా ఉండగా మరోవైపు విజయవాడ -నాగపూర్‌ల నడుమ రూ.14వేల 666 కోట్లతో చేపట్టిన ఎక్స్‌ప్రెస్ హైవే పనులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ ఊపందుకుంది. విజయవాడ నుండి ఖమ్మం వరకు భూసేకరణ పరంగా ఎటువంటి ఇబ్బందులు ఎదురు కానప్పటికీ ఖమ్మం -చంద్రాపూర్ మధ్యలో భూసేకరణలో కాస్త జాప్యంజరుగుతోంది. విజయవాడ వైపునుండి ఈ ఎక్స్‌ప్రెస్ హైవేల పనులకు ఇప్పటిక శ్రీకారం చుట్టగా 2025 నాటికి పూర్తి చేయాలని కేంద్రం గడువు పెట్టింది. ఈ రహదారి నిర్మాణం విజయవాడలోని జక్కంపూడి నుండి ప్రారంభం కానుండగా ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, మంథని, మంచిర్యాల, ఆసీఫాబాద్ మీదుగా మహారాష్ట్రలోని చంద్రాపూర్ వరకూ కొనసాగనుంది. ఈ రోడ్డు నిర్మాణంలో విజయవాడ-నాగపూర్‌ల నడుమ 160 కిలోమీటర్ల దూరం తగ్గనుండగా ఆంధ్రా-మహారాష్ట్రల నడుమప్రయాణం తెలంగాణలోని 6జిల్లాల ప్రజలకు సులభతరం కానుంది. హైదరాబాద్-వైజాగ్, విజయవాడ-నాగపూర్‌ల నూతన రహదారులకు ఖమ్మం కనెక్టివిటీ కేంద్రంగా మారడంతో ఖమ్మం ప్రధాన కేంద్రం కాబోతోంది. ఈ రెండు రహదారుల నిర్మాణంలో ఖమ్మం వాసులకు ఎక్కువగా ప్రయోజనం చేకూరనుంది. ఇప్పటికే ఖమ్మం-సూర్యాపేట గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు పూర్తి కావడంతో హైదరాబాద్‌కు మూడు గంటల్లో చేరుకునే అవకాశం లభించింది. మరోవైపు విజయవాడ -నాగపూర్ రహదారి పనులు పూర్తయితే తెలంగాణ రాష్ట్రంలోని 6 జిల్లాలకు అటు మహారాష్ట్ర, ఇటు విజయవాడకు ప్రయాణ భారం తగ్గనుంది.

## వారం - వర్జ్యం

**5-8-2022 శుక్రవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆశ్లేష
అష్టమి రా.11-11; స్వాతి మ.3-13
వర్జ్యం రా.8-36 ల 10-08
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాలకు హాజరవుతారు. క్రయ-విక్రయాలు లాభసాటిగా ఉంటాయి.

**వృషభం:** వివాదాలు తీరుతాయి. దేవాలయాలు సందర్శిస్తారు. గృహ యోగం.

**మిథునం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి.

**కర్కాటకం:** శత్రువులు మిత్రులవుతారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**సింహం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**కన్య:** అకారణంగా మానసిక వేదనకు లోనవుతారు. తీర్థ యాత్రలు చేస్తారు.

**తుల:** ప్రతికూలతలు ఎదురైనా ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. సంయమనం పాటించండి. ధన లాభం.

**ధనుస్సు:** కుటుంబంలో స్వల్ప మనస్పర్థలకు అవకాశం. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**మకరం:** వ్యాపారులకు సామాన్యం. నూతన వస్త్రాభరణాలు కొనుగోలు.

**కుంభం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. కోర్టు వ్యవహారాలు అసహనం కలిగిస్తాయి.

**మీనం:** వివాదాలకు దూరంగా వుండండి. చిరు వ్యాపారులకు లాభాలుంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రంలో తాజా కేసులు 1061

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు4:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మళ్లీ భారీగా పెరుగుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 1061 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,23, 724పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గడచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 43, 318మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3, 66, 72, 321మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,13,256మంది కోలుకోగా (98. 75శాతం)గురువారం 836మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 6357కు చేరింది. గురువారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 401 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో10, భద్రాద్రి కొత్తగూడెంలో12, జగిత్యాలలో10, జనగామ్‌లో34, జయశంకర్ భూపాలపల్లిలో4, జోగులాంబ గద్వాలలో9, కామారెడ్డిలో15, కరీంనగర్‌లో43, ఖమ్మంలో22, కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో6, మహబూబ్‌నగర్‌లో22, మహబూబాబాద్‌లో29, మంచిర్యాలలో25, మెదక్‌లో16, మేడ్చల్ మల్కాజిగిరిలో56, ములుగులో2, నాగర్‌కర్నూలులో9, నల్లగొండలో51, నారాయణ్‌పేటలో8, నిర్మల్‌లో0, నిజామాబాద్‌లో30, పెద్దపల్లిలో15, రాజన్న సిరిసిల్లలో46, రంగారెడ్డిలో63, సంగారెడ్డిలో 20, సిద్దిపేటలో26, సూర్యపేటలో14, వికారాబాద్‌లో3, వనపర్తిలో4, వరంగల్ రూరల్‌లో 6, హన్మకొండలో30, యాదాద్రి భువనగిరిలో 20 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# పాదయాత్రకు బ్రేక్.. రేపు బండి సంజయ్ ఢిల్లీకి

**హైదరాబాద్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేపడుతున్న ప్రజాసంగ్రామ పాదయాత్రకు బ్రేక్‌పడనుంది. ఈనెల 6వ తేదిన ఉపరాష్ట్రపతి ఎన్నిక ఉండడంతో ఓటు వేసేందుకు బండి సంజయ్ ఢిల్లీకి వెళ్లనున్నారు. ఇప్పటికే మూడో విడత పాదయాత్రను ప్రారంభించి ముందుకు వెళ్తున్న బండి సంజయ్ యాత్రకు బ్రేక్ పడనుంది. శనివారం విరామం ఇచ్చిన మరుసటి రోజు నుంచి పాదయాత్ర యధాతథంగా కొనసాగుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి.

# సిటీ కమిషనరేట్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు బదలీ

## బషీర్‌బాగ్ కార్యాలయం ట్రాఫిక్ విభాగానికి కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ కేంద్ర కార్యాలయం బషీర్‌బాగ్ నుంచి బంజారాహిల్స్‌లో కొత్తగా నిర్మించిన పోలీసు కమాండ్ కంట్రోల్‌కు బదలీ కానుంది. కొత్తగా నిర్మించిన కమాండ్ కంట్రోల్‌ను సిఎం కెసిఆర్ గురువారం ప్రారంభించడం తెలిసిందే. ఇందులో సిటీ కొత్వాల్ ఆనంద్‌తో పాటు శా ంతి భద్రతల ఉప కొత్వాల్ డిఎస్ చౌహాన్, సిట్ క్రైం ఉప కొత్వాల్ ఏ.ఆర్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచి జాయింట్ సిపి విశ్వప్రసాద్, ట్రాఫిక్ జాయింట్ సిపి రంగనాథ్ సహా పలువురు అధికారులకు ప్రత్యేక ంగా ఛాంబర్లు కేటాయించారు. కొత్వాల్ ఆనంద్ ఛాంబర్‌ను సిఎం కెసిఆర్ లాంఛనంగా ప్రారంభించి అక్కడి కుర్చీలో కమిషనర్‌ను సిఎం స్వయంగా కూర్చొబెట్టారు. సి టీ పోలీసు విభాగంలో పోలీసు కమిషనర్‌ను కుర్చీలో సిఎం స్వయంగా కూర్చొబెట్టడం ఇటీవల కాలంలో ఇదే తొలిసారిగా చెప్పాలి. బషీర్‌బాగ్‌లో రెండువేల దశకంలో ఏర్పాటు చేసిన సిటీ కమిషనరేట్‌ను అప్పటి సిఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించిన సమయంలో ఆ సమయంలో కొత్వాల్‌గా వు న్న పేర్వారం రాములు ఛాంబర్ ను కూడా ప్రారంభించారు. ఆ తరువాత కొత్తగా ఏర్పాటైన కమాండ్ కంట్రోల్‌లో సిటీ కొత్వాల్ కోసం అధునాతన ఛాంబర్ రూపుదిద్ద కోగా ఆయనను ప్రస్తుత సిఎం కెసిఆర్ స్వయానా కూర్చొబెట్టడంతో పాటు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. సిటీ పోలీసు విభాగంలో ఇది ఓ అరుదైన ఘటనగా చెప్పాలి. పోలీసు కమాండ్ కంట్రోల్ లో కొత్వాల్ సహా ఇద్దరు ఉప కొత్వాళ్లు, స్పెషల్ బ్రాంచి జాయింట్ సిపి ఛాంబర్లు ఏర్పాటవడంతో ఈ విభాగాల ఉన్నతాధికారులు వారం రోజుల వ్యవధిలో ఇక అక్క డి నుంచి విధులు నిర్వహించే వీలుంది.

ప్రస్తుతం వీరిలో శాంతి భద్రతల ఉప కొత్వాల్, స్పెషల్ బ్రాంచి జాయింట్ సిపి బషీర్‌బాగ్ నుంచి, సిట్ క్రైం ఉప కొత్వాల్ ప బ్లిక్ గార్డెన్స్ వద్ద గల ట్రాఫిక్ కాంప్లెక్స్‌లో గల తమ కార్యాలయాల నుంచి విధులు నిర్వహిస్తున్నారు. బషీర్‌బాగ్‌లోని సిటీ పోలీసు కమిషనరేట్ నుంచి కొత్వాల్ సహా ఇతర ఉన్నతాధికారులు కమాండ్ కంట్రోల్‌కు వెళిపోతుండడంతో బషీర్‌బాగ్ కార్యాలయాన్ని సిటీ ట్రాఫిక్ విభాగానికి కేటాయించాలని పోలీసు శాఖ నిర్ణయించింది. ట్రాఫిక్ విభాగం ప్రస్తుతం పబ్లిక్ గార్డెన్స్ ఎదురుగా వున్న ట్రాఫిక్ కాంప్లెక్స్‌లో పనిచేస్తోంది. ఇదే కాంప్లెక్స్‌లోనే సిసిఎస్‌తో పాటు సెంట్రల్ జోన్ డిసిపి సహా ఆయన కార్యాలయం పనిచేస్తుండడం గమనార్హం. ట్రాఫిక్ విభాగం అక్కడి నుంచి ఖాళీ అయి బషీర్‌బాగ్ కార్యాలయానికి మారితే ఇక్కడ ఖాళీగా వు న్న ప్రాంతాన్ని సిసిఎస్, సెంట్రల్ జోన్ డిసిపి కార్యాలయాల అవసరాలకు వాడుకునే వీలుంది. వాస్తవానికి ట్రాఫిక్ కాంప్లెక్స్ భవనం పోలీసు శాఖది కాదు. ఈ స్థలం ఎల్‌బి స్టేడియం ఆస్తి. అయితే 50 ఏళ్ల క్రితం సిటీ కమిషనరేట్ అవసరాల కోసం ఈ స్థలాన్ని పోలీసు శాఖకు సర్కారు అప్పగించింది. రెండు వేల సంవత్సరం వరకు ఈ ప్రాంగణంలోనే సిటీ పోలీసు కమిషనర్ సహా పలువురు జాయింట్ సిపిలు విధులు నిర్వహించేవారు. సిటీ కొత్వాల్‌కు పాతబస్తీలోని పురాని హావేలిలో కూడా మరో కార్యాలయం వుంది.

# ఇకపై యేటా స్నాతకోత్సవం నిర్వహిస్తాం



## 31 మందికి 55 గోల్డ్‌మెడల్స్, 260 మందికి పిహెచ్‌డి పట్టాలు
## 82వ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా
## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి రమణ హాజరు
## ఉస్మానియా యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ రవీందర్

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** 105 సంవత్సరాల చరిత్ర ఉన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం 82వ స్నాతకోత్సవం నేడు(శుక్రవారం) జరగనుంది. ఈ స్నాతకోత్సవంలో 31 మంది విద్యార్థులకు 55 గోల్డ్‌మెడల్స్ అందజేయనున్నట్టు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డి రవీందర్ తెలిపారు. 82వ స్నాతకోత్సవానికి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ ముఖ్య అతిధిగా హాజరుకానున్నట్టు తెలిపారు. స్నాతకోత్సవానికి సంబంధించిన వివరాలను యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మినారాయణ, ఓఎస్‌డీ రెడ్యా నాయక్, ఓయూ సీవోఈ శ్రీనగేష్‌తో కలిసి ప్రొఫెసర్ రవీందర్ గురువారం మీడియాకు స్నాతకోత్సవంకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఉస్మానియా యూనివర్సిటీ 2021 సంవత్సరంలో ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంక్ 32 ఉండగా.. 2022 సంవత్సరంలో ఎన్‌ఐఆర్‌ఎఫ్‌లో 22వ ర్యాంక్‌కు ఎగబాకిందని వీసీ తెలిపారు. దేశంలో ఏ యూనివర్సిటీ ఇన్ని ర్యాంకులు ఎకబాకింది లేదన్నారు. 3 సంవత్సరాల తరువాత స్నాతకోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇకపై ప్రతి ఏడాది స్నాతకోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్టు చెప్పారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణకు గౌరవ డాక్టరేట్ ఇవ్వనున్నట్టు తెలిపారు. 21 సంవత్సరాల తరువాత ఒక న్యాయమూర్తికి గౌరవ డాక్టరేట్ ఇవ్వబోతున్నట్టు తెలిపారు. 105 సంవత్సరాల ఉస్మానియా చరిత్రలో 47 మందికి గౌరవ డాక్టరేట్ ఇచ్చామని.. ఇప్పుడు 48వ వ్యక్తిగా సీజేఐకి ఇవ్వనునన్నట్టు చెప్పారు. 33 మంది విద్యార్థులకు 55 గోల్డ్‌మెడల్స్ సాధించినట్టు తెలిపారు. వారికి వర్సిటీ ఛాన్సలర్ అయిన గవర్నర్ తమిళ సై, సీజేఐ జస్టిస్ ఎన్‌వి రమణ అందజేయనున్నారు. వారిలో 27 మంది మహిళలు ఉండగా.. 4 పురుషులు ఉన్నారు. శుక్రవారం జరగనున్న 82వ స్నాతకోత్సవంలో 260 మందికి పీహెచ్‌డీ పట్టాలను అందించనున్నట్టు తెలిపారు. వీరిలో 96 మంది పురుషులు ఉండగా.. 143 మంది మహిళలున్నారు. స్నాతకోత్సవానికి హాజరయ్యే వారు వైట్ డ్రెస్‌లో హాజరు కావాలని నిర్ణయించినట్టు తెలిపారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

### ఉత్సవాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలి
### రాష్ట్ర బిసి కమిషన్ సభ్యుడు ఉపేంద్ర

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు సీహెచ్ ఉపేంద్ర అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆజన్మాంతం కృషి చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి ఉత్సవాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. జయశంకర్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకి ఉపేంద్ర ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాల ట్యాగ్‌లైన్‌తో 1952 నుంచి తెలంగాణ వాదాన్ని బలపరుస్తూ భావజాల వ్యాప్తి, ఉద్యమాలు, రాజకీయ ప్రక్రియ ద్వారానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించవచ్చున్న సిద్ధాంతాన్ని ప్రతిపాదించి టీఆర్ఎస్ పార్టీ స్థాపనలో క్రియాశీలక భూమికను జయశంకర్ సార్ పోషించారని ఉపేంద్ర గుర్తు చేశారు. నాటి ఉద్యమనేత నేటి ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకి అన్ని సమయాల్లో వెన్నుదన్నుగా ఉంటూ కొండంత ధైర్యాన్ని అందించి ప్రోత్సహాన్ని అందించిన మహానీయుడు జయశంకర్ అని కొనియాడారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ దేశంలో నంబర్ వన్ స్థానంగా ఉండాలని కోరుకున్న జయశంకర్ కలలను నేడు సీఎం కేసీఆర్ నిజంచేసి సార్‌కు ఘనమైన నివాళి అరిస్తున్నామని ఉపేంద్ర పేర్కొన్నారు.

## ప్రధానోపాధ్యాయులు ఎంఇఒలుగా అదనపు బాధ్యతలు చేపట్టాలి

### విద్యాశాఖ కార్యదర్శికి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాధికారులు(ఎంఈవో)గా అదనపు బాధ్యలు ఇవ్వాలని తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాష్టర్స్ అసోసియేషన్ (టీఎస్‌జీహెచ్‌ఎంఏ) డిమాండ్ చేసింది. ఒకటికంటే ఎక్కువ అదనపు బాధ్యతల్లో ఉన్న ఎఫ్ఏసీ ఎంఈవోల స్థానాల్లో గతంలో ఎఫ్ఏసీ ఎంఈవోలుగా పనిచేసి బదలీలు లేదా ఇతర వ్యక్తిగత కారణాల వలన కేవలం పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న వారికి తిరిగి ఎఫ్ఏసీ ఎంఈవోగా అవకాశం కల్పించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రాజభాను చంద్రప్రకాష్, ప్రధాన కార్యదర్శి రాజగంగారెడ్డి విద్యా శాఖ కార్యదర్శికి విజ్ఞప్తి చేశారు. ఇలా నియామకాలు చేపట్టినట్టయితే సుమారుగా 100 మంది మానవ వనరులు ఎఫ్ఏసీఎంఈవోలుగా అందుబాటులోకి రావడానికి అవకాశం ఉందన్నారు. ఎఫ్ఎల్ఎన్ మండల్ నోడల్ ఆఫీసర్లుగా కూడా ఎఫ్ఏసీ ఎంఈవోలుగా మండలాల్లో నియమించినట్టయితే ప్రతి మండలానికి ఒక ఎఫ్ఏసీఎంఈవో అందుబాటులోకి వస్తారని తెలిపారు. ఈ నియామకాలను చేపట్టినట్లయితే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మన ఊరు– మన బడి పనులను, కార్యక్రమాన్ని విజయవంతంగా పర్యవేక్షణ చేయగలుగుతారని తెలిపారు.

# రైతులకు సత్వర న్యాయసహాయం

## నల్సార్ 'వర్సిటీ లీఫ్స్ సంస్థతో ఒప్పందం

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** తెలంగాణలోని రైతాంగానికి సత్వర న్యాయం అందించేందుకు నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం చర్యలు చేపట్టింది. దుక్కి దున్నడం దగ్గర నుండి పండిన పంట అమ్ముకునే వరకూ రైతులకు చట్టాలతో అవసరం ఉంటుంది. అయితే దాదాపు 200కు పైగా సాగు చట్టాలు ఉన్నా వాటి గూర్చి రైతాంగానికి అవి ఉన్నాయనే విషయమే తెలియదు. దీంతో వీటిపై రైతులకు అవగాహన, అవసరమై నప్పుడు ఉచిత న్యాయసలహాలు, న్యాయ సహాయం అందించాల్సిన అవసరం ఏర్ప డింది. ఇందుకుగాను రైతులకు ఈ సేవలను అందించేందుకు నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయం గురువారం లీఫ్స్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. దేశంలోనే అత్యు త్తమ న్యాయ విశ్వవిద్యాలయంగా పేరున్న నల్సార్ విశ్వవిద్యాలయం సుశిక్షితులైన న్యాయ నిపుణులు తయారు చేయడమే కాకుండా మారు మూల గ్రామాల్లో యువతకు పారా లీగ్ శిక్షణ ఇస్తుంది. వీరి ద్వారా ఇప్పటికే సుమారు 10 లక్షల మంది పేదల భూ సమస్యలకు పరిష్కారం లభించాయి. తాజాగా రైతులకు సాగు న్యాయం అందించే ప్రయత్నం నల్సార్ విశ్వవిద్యాలయం చేపట్టింది. భూమి హక్కుల పరీక్ష కేంద్రం, సాగు న్యాయం, భూ న్యాయ శిబిరాలు, సాగు చట్టాలు, మీ భూమి మీ హక్కు, సాగు నేస్తం, న్యాయ గంట వంటి పలు కార్యక్రమాల ద్వారా రైతులకు అండగా నిలవాలని నిర్ణయించింది.

# రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలిగా దీపికారెడ్డి పదవీస్వీకారం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 4, ప్రభాతవార్త :** కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత, ప్రముఖ కూచిపూడి నృత్యగురువు దీపికారెడ్డి గురువారం ఉదయం రవీంద్రభారతి ప్రాంగణం కళాభవన్ 2వ అంతస్తులోని తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ కార్యాలయంలో తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు తెలం గాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, తెలంగాణ సాహి త్య అకాడమీ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్, సంగీత నాటక అకాడమీ కార్యదర్శి జి.వసుం ధర, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ సుల్తానీయా, కేంద్ర విశ్వవిద్యాల యం నృత్యశాఖా ధిపతి రామలింగ శాస్త్రి, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ తొలి అధ్యక్షుడు బాద్మి శివకుమార్‌ల తోపాటు పలువురు నాట్యగురువు, నాటక సంస్థల అధిపతులు, రంగస్థల నటీనటులు, వివిధ కళల ప్రముఖ కళాకారులు, సాంస్కృతిక సంస్థల అధిపతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా వేదమంత్రాలతో దీపికారెడ్డికి స్వాగతం పలికి, అకాడమీ కార్యాలయంలో పండితులు, అర్చకులు పూజాది కార్యక్రమాలు ఘనంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం దీపికారెడ్డి ప్రముఖుల హర్షధ్వానాల మధ్య అధ్యక్ష స్థానంలో ఆశీనురాలై సంతకం చేసి రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం దీపికారెడ్డి మాట్లాడుతూ నామీద అపార నమ్మకంతో గురుతర బాధ్యత అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన శాయశక్తులా అకాడమీ కార్యకలాపాలను, కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా ముందుకు తీసుకువెళ్తానన్నారు. నాట్యం, సంగీతం, నాటకరంగంలో నిష్ణాతుల సలహాలతో ముందడుగు వేస్తానని, ఎన్నో చేయాలన్న కార్యక్రమాలు మనసునిండా ఉన్నాయని, ఈనాటి మొదటిరోజు అన్ని చెప్పలేకపోతు న్నానని, ముఖ్యంగా హైదరాబాద్ నగరం లో కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని యువతను అన్ని విభాగాల్లో ప్రోత్సహించేందుకు కృషి చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో చారిత్రాత్మక కట్టడాలున్నాయని, అక్కడ జాతీయ స్థాయిలో నాటకాలు, సంగీత ఉత్సవాలు, వేడుకలు చేయాలన్న పట్టుదల కోరిక ఉందని, తాను ఖజురాహో, కోణార్క్ తదితర చారిత్రాత్మక ప్రదేశాల్లో నృత్య ప్రదర్శనలు ఇచ్చినప్పుడు మన తెలంగాణ రాష్ట్రంలో కూడా ఉన్న అలాంటి ప్రదేశాల్లో ప్రదర్శనలు మనవద్దా కల్పించాలన్నది మనస్సులో ఉందని, తద్వారా అంతర్జాతీయ పర్యాటకులను కూడా ఆకర్షించే అవకాశాలు మెండుగా ఉంటాయని, మన శాస్త్రీయ, సంప్రదాయ కళలు, సంస్కృతి విశ్వవ్యాప్తంగా విరాజిల్లు తుందన్నారు. అలాగే యువతకు, భావితరాలకు మన కళల గురించి, వాటిని నేర్చుకుంటే పొందే ప్రయోజనాలపై అవగాహన కల్గించేందుకు ప్రత్యేకంగా సదస్సులు, సమావేశాలు, శిక్షణా శిబిరాలు నిష్ణాతు లతో ఏర్పాటు చేస్తానన్నారు. తెలంగాణ మనందరిదని, అందరమూ కలిసి నేటి పాశ్చాత్యహోరును అధిగమిస్తూ మన కళలను గొప్పదనాన్ని తెలియజేస్తూ ప్రోత్సహిద్దామని, అందుకు అందరి తోడ్పాటు కావాలని కోరుకున్నారు.



పదవీబాధ్యతలు స్వీకరిస్తున్న దీపికారెడ్డి, మంత్రి నిరంజన్‌రెడ్డి, రమణాచారి, సుల్తానియా, గౌరీశంకర్, వసుంధర, బాద్మి శివకుమార్ తదితరులు

# పరిష్కారం దొరికిన తర్వాతే సినీ షూటింగ్‌లు

## ● తుదినిర్ణయం కోసం మళ్లీ ప్రొడ్యూసర్ల గిల్డ్, 'మా' భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభించిన తరువాతనే సినిమా షూటింగ్‌లను జరపాలని సినీ సంస్థలు నిర్ణయించాయి. అప్పటి వరకూ షూటింగ్‌లు నిలిపివేసేందుకే ప్రొడ్యూ సర్స్ గిల్డ్ స్పష్టం చేస్తోంది. ఈ నేపథ్యంలో సినిమా షూటింగ్‌లు మరి కొంత కాలం బంద్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రొడ్యూసర్స్ గిల్డ్‌తో మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) జరిపిన చర్చలు సైతం ఫలితాన్ని ఇవ్వ లేదు. సినిమా నిర్మాణ వ్యయం భారీగా పెరగడం, థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య క్రమంగా తగ్గిపోవడం, ప్రధానంగా భారీ బడ్జెట్ చిత్రాలు సైతం థియోటర్లలో విడుదలైన కొద్ది రోజులకే ఓటీటీలో ప్రదర్శించడం, టికెట్ ధరలు భారీగా పెరగడం, సినిమా వర్కర్ల వేతనాలు పెంపు, స్టార్ హీరోల రెమ్యూనరేషన్ భారీ స్థాయిలో ఉండడం వంటి వాటి పలు సమస్యలపై ప్రొడ్యూసర్స్ గిల్డ్, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌ల మధ్య జరిగిన చర్చలు ఒక కొలిక్కి రాలేదు. దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ భేటీలో చిత్ర పరిశ్రమలోని నటులకు సభ్యత్వం ఇవ్వడం, నటుల రెమ్యూనరేషన్ వంటి పలు అంశాలపై ఈ రెండు సంస్థలు చర్చించాయి. అలాగే ఆర్టిస్టుల రెమ్యూనరేషన్, టైమింగ్, ఆర్టిస్ట్స్‌లు, టెక్నీషియన్ల వైపు నుండి ఎదురయ్యే సమస్యలపై చర్చించాయి. అయినా వాటికి ఒక దారి దొరకకపోవడంతో మరోసారి ప్రొడ్యూసర్స్ గిల్డ్, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ మరోసారి భేటీ కావాలని నిర్ణయించాయి. ఆయా సమస్యలపై పరిష్కారం దిశగా ప్రొడ్యూసర్స్ గిల్డ్ ఈ నెల 1వ తేదీ నుండి సినిమా షూటింగ్‌లను నిలిపివేశారు. అయినా కొందరు తెలుగు నిర్మాతలు తమిళం, కన్నడం, మలయాళం పేర్లతో తెలుగు సినిమా పరిశ్రమకు చెందిన ఆర్టిస్టులు, టెక్నీషియన్ల వినియోగిస్తూ షూటింగ్‌లు జరపడం పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో షూటింగ్‌ల బంద్‌కు ఒక పరిష్కారం తీసుకువచ్చే దిశగా తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి, నిర్మాతల మండలి, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వివిధ కోణాల్లో చర్చిస్తున్నాయి. ఈ సమస్యలను ఒక కొలిక్కి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నాయి.

## చిత్ర పరిశ్రమ సమస్యల పరిష్కారానికి నాలుగు కమిటీలు: నిర్మాత దిల్ రాజు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** తెలుగు చలన చిత్ర పరిశ్రమలోని సమ్యలపై నాలు గు కమిటీలు పనిచేస్తున్నాయని నిర్మాత దిల్ రాజు తెలిపారు. ప్రస్తుతం సినిమా షూటింగ్‌లను నిలిపివేశామని గురువారం మీడియాకు స్పష్టం చేశారు. అయితే నెలల తరబడి షూటింగ్‌లను ఆపివేయాలనే ఉద్దేశ్యం తమకు లేదన్నారు. నాలుగు అంశాలపై వేసిన నాలుగు కమిటీల వివరాలను తెలియచేస్తూ ఎన్ని వారాల తర్వాత సినిమాలు ఓటీటీలో విడుదల చేయాలనే అంశాన్ని నిర్ణయించేందుకు ఒక కమిటీని వేశామని ఆ కమిటీ ఓటీటీ అంశంపై పనిచేస్తుందని చెప్పారు. థియేటర్లలో ఎవీపీఎఫ్ చార్జీలు, పర్సంటేజీలు ఎలా ఉండాలనే దానిపై మరో కమిటీ వేశామని, ఈ కమిటీ ఎగ్జిబిటర్లతో చర్చలు జరుపుతుందని తెలియచేశారు. అంతేకాకుండా ఫెడరేషన్ వేతనాలు, ఎన్ని గంటలు పాటు షూటింగులు జరపాలనే దానిపై మరో కమిటీని వేశామని వివరించారు. ఈ నాలుగు కమిటీలు హోమ్ వర్క్ చేస్తున్నాయని తెలిపారు. వీటికి సంబంధించి త్వరలోనే ఫలితాలు వస్తాయన్నారు. కాగా నిర్మాతలపై భారాన్ని తగ్గిచాలనేదే తమ అభిమతమని పేర్కొన్నారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమలోని ఎదురవుతున్న ప్రధాన సమస్యలు నాలిగింటిపై చర్చిస్తున్నట్లు వెల్లడించారు.

## గిరిజన సహకార ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా ఇస్లావత్ రామ్‌చందర్‌నాయక్ నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 4:** తెలంగాణ గిరిజన సహకార ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు ఇస్లావత్ రామ్‌చందర్ నాయక్‌ని ముఖ్యమంత్రి కల్వకుంట్ల



చంద్రశేఖర్‌రావు నియమించారు. సిఎం కెసిఆర్ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించి తన నియామక పత్రాన్ని గురువారం ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్ చేతుల మీదుగా రామ్‌చందర్ నాయక్ అందుకున్నారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు,దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ ఉన్నారు. రవీందర్ నాయక్ 1987 నుంచి 1992 వరకు ఎంపీపీగా విధులు నిర్వహించారు. మిర్యాలగూడ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంపీగా 1998లో పోటీ చేశారు. 2009లో నాగార్జునసార్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడుగా సేవలు అందిస్తున్నారు.

## 12న హైదరాబాద్‌కు బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్‌చుగ్ రాక

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** మునుగోడు ఉపఎన్నిక నేపథ్యంలో బిజెపి ముందస్తు సన్నాహక సమావేశాలను ప్రారంభించింది. అందులో భాగంగానే రాష్ట్రంతో తాజా రాజకీయ పరిస్థితులను సమీక్షించేందుకు బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్‌చుగ్ రాష్ట్రానికి రానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న తాజా రాజకీయ పరిస్థి తులు, మునుగోడు ఉప ఎన్నిక, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పాదయాత్ర తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో విజయేమే లక్ష్యంగా కార్యచరణను రూపొందించనున్నట్లు తెలిసింది. కాగా ఈనెల 12న తరుణ్‌చుగ్ సమక్షంలో టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పులువురు నేతలు తరుణ్‌చుగ్ సమక్షంలో బిజెపిలో చేతున్నారని పార్టీ వర్గాలు ప్రకటించాయి.



ఆసుపత్రి ఆవరణలో ఆందోళన చేస్తున్న బంధువులు

## వనస్థలిపురం ప్రభుత్వాస్పత్రి వైద్యుల నిర్లక్ష్యంతో పసికందు మృతి

### డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి: బంధువుల ఆందోళన

**హైదరాబాద్ (వనస్థలిపురం), ఆగస్టు 4, ప్రభాతవార్త :** వనస్థలిపురం ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం చోటుచేసుకుంది. సాధారణ ప్రసవం చేస్తుండగా బిడ్డ మృతి చెందింది. దీంతో బంధువులు ఆందోళన చేపట్టారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే పసికందు మృతి చెందిందని పెద్దఎత్తున ఆందోళన చేసారు. వివరాల్లోకి వెళితే.. కర్మన్‌ఘాట్ నందనవనానికి చెందిన రామదాసు భార్య సరిత (24) కొన్ని నెలలుగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నెలవారీగా వైద్యుల వద్దకు వచ్చి చూపించుకుంటుంది. కాగా నవమాసాలు నిండడంతో గురువారం సాయంత్రం ప్రసవం నిమిత్తం బంధువులతో కలిసి వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి వచ్చింది. గైనకాలజీకి సంబంధించిన వైద్యురాలు.. సరితను సాధారణ ప్రసవం నిమిత్తం డెలివరీ గదిలోకి తీసుకెళ్లారు.

బిడ్డ బయటకు వస్తుండగా తల్లి గర్భం నుండి శిశువును బలవంతంగా తీయడంతో చర్మం ఊడి బిడ్డ మృతి చెందిందని బంధువులు ఆరోపిస్తున్నారు. వైద్యుల నిర్లక్ష్యం మూలంగానే పసికందు మృతి చెందిందని అందుకు బాధ్యురాలైన గైనకాలజిస్ట్‌తోపాటు ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇతర వైద్యులపై తగిన చర్యలు తీసు కోవాలని బంధువులు పెద్ద ఎత్తున ఆందోళన చేసారు. విషయాన్ని తెలుసుకున్న వనస్థలిపురం పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి నచ్చచెప్పినప్పటికీ ఆందోళన విరమించలేదు. తమ బిడ్డకు ప్రసవం చేసిన వైద్యురాలిని పిలిపించాలని, తమ బిడ్డ ఎలా చనిపోయిందో చెప్పాలని భీష్మించుకుకూర్చున్నారు. ప్రసూతి కేంద్రం అరుపులు కేకలతో దద్దరిల్లిపోయింది.

### భయాందోళనల్లో ప్రసవానికి వచ్చిన గర్భిణీ స్త్రీలు

ఇదిలా ఉండగా అక్కడికి ప్రసవానికి వచ్చిన ముగ్గురు మహిళలు ఈ ఉదంతాన్ని చూసి తీవ్రంగా ఆందోళన చెందారు. మరి కాసేపట్లో గర్భిణీ స్త్రీలకు ప్రసవం నిమిత్తం సిజేరియన్ చేయాల్సి ఉంది. కాగా ఈ సంఘటనకు బాధ్యులైన వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ప్రసవం నిమిత్తం వచ్చిన గర్భిణీ స్త్రీల బంధువులు ఆందోళన చెందారు. ప్రసవం నిమిత్తం వచ్చినటువంటి తమ బిడ్డలకు సిజేరియన్ కావాల్సి ఉండగా వైద్యులు అందుబాటులో లేకపోవడంతో తల్లుల బాధ వర్ణనాతీతమైంది. అందుబాటులో ఉన్నటువంటి ఆసుపత్రి ఆర్ఎంఒలు, పోలీసులను వేడుకున్న పరిస్థితి, వైద్యులు లేరని బయట నుండి పిలిపిస్తున్నామని చెప్పడంతో తల్లిదండ్రులు ఏమి చేయాలో తెలియని దిక్కులేని పరిస్థితిలో ఉండిపోయారు.

### సంబంధిత గైనకాలజిస్ట్‌పై చర్యలు తీసుకోవాలి

సాధారణ ప్రసవం అవుతున్న సమయంలో సంబంధిత వైద్యురాలు నిర్లక్ష్యం చేయడం మూలంగానే పసికందు మృతి చెందిందని ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సంబంధిత వైద్యులపై చర్యలు తీసుకోవాలని బంధువులు కోరారు. కాగా ఇంత తతంగం జరుగుతున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ అక్కడికి రాకపోవడం గమనార్హం.

తెలంగాణ ప్రభుత్వం
పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగము, సూపరింటెండింగ్ ఇంజనీర్ పంచాయతీ రాజ్, ఖమ్మం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నెం.87/2022-23, తేది: 02.08.2022
ఈ దిగువ సంతకం దారుచే MRR పథకము క్రింద భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ములకలపల్లి మండలములోని (1) అభివృద్ధి పని "Road from PWD Road to Gurralakunta, ములకలపల్లి మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అంచనా విలువ రూ.20.00 లక్షలు, ఆన్‌లైన్ టెండర్లు రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి పిలువబడుతున్నవి. ECV, EMD ఇతర వివరములు https://tender.telangana.gov.in నందు తేది: 04.08.2022 నుండి లభించును. భవిష్యత్తులో ఏవైనా సవరణలు, నిబంధనలలో మార్పులు ఉన్నచో పై వెబ్‌సైట్ నుండి మాత్రమే ప్రచురించబడును. టెండర్ ఆన్‌లైన్ దాఖలుకు చివరి తేది: 12.08.2022. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 08742-226893.
DIPR.No.18-03-DP/CL/Advt/1/2022-23, తేది: 04.08.2022 సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, P.R. ఖమ్మం.

వార్త

నిజాయితీతో కూడిన శ్రమలోనే
గౌరవం ఉంటుంది.

–హోమ్

# విద్యావ్యాపారాన్ని నియంత్రించలేమా?


'మే ధస్సును పంచేవారు మనిషి. మనస్సును పంచేవాడు మహర్షి' అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనసును పంచేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న అనేకమంది విద్యార్థుల జీవితాలను అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. విద్య ఒక వ్యాపార రంగంగా రూపాంతరం చెందినప్పటి నుండి ఈ దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇవి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఒక పద్ధతి, క్రమం లేకుండా పాలకులు తీసుకుంటున్న నిర్ణయాలు కూడా ఈ పరిస్థితులకు మరింత దోహదం చేస్తున్నాయి. మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన విద్యను అందించడంలో పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. ఇదేదో ఈ ప్రభుత్వాలు వచ్చిన తర్వాత జరుగుతున్నదని చెప్పడం లేదు. ఏనాటి నుంచో జరుగుతున్నది. అలాగని ప్రభుత్వరంగంలో నిధులేమి తక్కువ ఖర్చు పెట్టడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో యేటా వేలాదికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. విద్యాబోధన ప్రమాణాలు ఆశించిన మేరకు పెరగడం లేదు. ఇందుకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? గాడితప్పుతున్న విద్యారంగాన్ని ఎలా సక్రమమార్గంలో పెట్టాలన్న ఆలోచన పాలకులు వస్తున్నా అవి ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా పాఠశాలలో, కళాశాలలో ఏమి జరుగుతున్నది? పాఠాలు ఎలా చెబుతున్నారు? బోధనా సిబ్బందితో ప్రభుత్వమే ఇతర పనులు ఏమేమీ చేయిస్తున్నది? అందువల్ల విద్యార్థులకు జరుగుతున్న నష్టం అధ్యయనం చేసి లొసుగులు సరిదిద్దే పర్యవేక్షణా యంత్రాంగం దాదాపు లేదనే చెప్పాలి. దీనికితోడు ప్రభుత్వాలు మారినప్పుడు ముఖ్యమంత్రులు మారినప్పుడు విద్యా విధానంలో మార్పులు చోటుచేసుకుంటుండటం లాంటి కారణాలు కూడా ప్రభుత్వరంగంలో విద్యావిధానాన్ని నష్టపరుస్తున్నాయి. అందుకే ప్రభుత్వ పాఠశాలలో చేరితే చదువు రాదనే అభిప్రాయం బలంగా ఉంది. రెక్కాడితే కాని డొక్కాడని రోజువారీ కూలీలు సైతం ఏమాత్రం అవకాశం ఉన్నా ప్రైవేట్ విద్యపై మొగ్గుచూపుతున్నారు. మారుమూల గ్రామాల్లో ఉన్నవారు మరోమార్గం లేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలలకు పంపుతున్నారు. దీనిని అదునుగా తీసుకొని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు కొన్ని ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధికఫీజులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని పాలకులు పదేపదే ప్రకటనలు చేస్తున్నా అవేమీ పట్టించుకోకుండా అమ్మా అని స్పష్టంగా పిలవలేని మూడేళ్ల నిండని పసిపిల్లల కోసం ప్రీ స్కూల్స్ పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేసే కార్పొరేట్ పాఠశాలలు వెలిశాయి. పిల్లలనే కాదు వారి తల్లిదండ్రులను కూడా ఇంటర్వ్యూచేసి వారి ఆర్థిక స్తోమతను పూర్తిగా తెలుసుకున్న తర్వాతనే సీట్లు కేటాయిస్తున్నారు. ప్రాథమిక విద్య పరిస్థితి ఇలావుంటే ఇంటర్మీడియేట్ విద్య ఇందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది విద్యార్థుల భవిష్యత్ నిర్ణయంలో ఎంతో కీలకపాత్ర వహిస్తున్నది. ఇంటర్ విద్య, పాఠశాల విద్యకు ఉన్నత విద్యకు వారధిగా ఉంది. ఈ స్థాయిలో విద్యార్థులు తమ గమ్యాన్ని ఎంచుకుంటారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుంటారు. ఈ దశలోనే పాలకులు ఒక స్పష్టమైన, నిర్దిష్టమైన, పటిష్టమైన విధానం ఉండాలి. గత రెండు, మూడు దశాబ్దాలుగా పరిశీలిస్తే విధానాలు ఎన్నిసార్లు మార్చారో లెక్కబెట్టలేం. ఇలాంటి మార్పులు చేర్పులతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారవుతున్నది. ఇంటర్‌స్థానంలో పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించలేక ఆనాడు ఎంసెట్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్ దాదాపు రెండువేల కేంద్రాలకుపైగా పరీక్షలు నిర్వహిస్తుంటే ఎంసెట్ మూడువందలకు పరిమితం చేసి పకడ్బందీ పర్యవేక్షణతో అవకతవకలకు అవకాశంలేకుండా నిర్వహించాలని ఉద్దేశించారు. కానీ అందులో ఆనాటి పాలకులు ఘోరంగా విఫలమయ్యారు. ఎన్నిసార్లు ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయో చెప్పలేం. మొత్తానికి ఎంసెట్ అనేది ఎంతో కీలకంగా మారిపోయింది. దీనిని సొమ్ముచేసుకునేందుకు ప్రైవేట్ యాజమాన్యాలు పోటీ పడుతున్నాయి. ఆ తర్వాత ఇంటర్ మార్కులు కూడా కలిపే విధానానికి మళ్లీ శ్రీకారంచుట్టారు. అరకొర వసతులతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు నష్టపోతారని ఎన్ని అభ్యంతరాలు వచ్చినా పట్టించుకోలేదు. ఒక దశలోఎంసెట్ ఎత్తివేయాలని ప్రతిపాదనలు కూడా వచ్చాయి. ఇప్పుడు కేంద్రప్రభుత్వం మెడికల్‌కు సంబంధించి 'నీట్' పరీక్షా విధానాన్ని ప్రవేశ పెట్టింది. కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు తమ వ్యాపారం కోసం చదువుల పోటీలో పిల్లలపై పెడుతున్న ఒత్తిడి అంతాఇంతా కాదు. మానసిక ఒత్తిడి, అశాంతి భరించ లేక, అటు తల్లిదండ్రులను ఒప్పించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకరిద్దరు కాదు. యేడాదికి పదుల సంఖ్యలో బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో తాము ఎందుకు ఆత్మహత్యకు పాల్పడవలసి వచ్చింది స్పష్టంగా లేఖలు రాసి మరీ తనువు చాలిస్తున్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? తీసుకోనిస్తారా? ఈ దోపిడీని నివారించగలుగుతారా? అన్ని జవాబులేని ప్రశ్నలే. అందుకు ప్రధానకారణం విద్యావ్యాపార రంగంలో ప్రభుత్వం కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలే భాగ స్వాములు కావడం. అందుకే ఎన్ని ఫిర్యాదులు చేసినా తల్లిదండ్రులు వీధుల్లోకి వచ్చినా లక్ష్యంనెరవేరడం లేదు. పిల్లుల తప్పులు ఎలుకలకు ఫిర్యాదు చేసినట్లుగా అవుతున్నదే తప్పా ఆశించిన ప్రయోజనాలు కలగడం లేదు. రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన తరుణమిది.

> తాము అజ్ఞానులమని ప్రజలు తెలుసుకోవడం కష్టం. ఎందుకంటే ఆ విషయం తెలుసుకోవడానికి విజ్ఞానం ఉండాలి.



జేమ్స్‌స్టైల్

> నిరాశానిస్పృహలకు లోనుకాకుండా ప్రయత్నం కొనసాగిస్తే మనం ఏ పనైనా సాధించగలం.



షేక్స్పియర్

## ప్రజావాక్కు

### పారిశుధ్యం అధ్వానం!

రాష్ట్రంలో నగరాలు, పట్టణాలు, పల్లెల్లో ఎక్కడ చూసినా పారిశుద్ధ్యం అధ్వాన్నంగా తయారైంది. రోడ్లపై కుక్కల, పందుల, పశువుల విసర్జితాలతో భీతావాహ పరిస్థితి నెలకొంది అంటే అతిశయోక్తికాదు. చెత్తపన్ను వేస్తున్నా, ఆస్తిపన్ను భారీగా విధిస్తున్నా, పారిశుద్ధ్యంమాత్రం ఏమాత్రం మెరుగుపడలేదు. మరో వైపు డ్రైనులన్నీ వ్యర్థపదార్థాలతో నిండి దుర్గంధం వెదజల్లుతున్నాయి. అధికవర్షాలు, దోమలతోవిషజ్వరాలు విజృంభించి ప్రజలు అల్లాడుతున్నారు. ప్రజలు ఉచితాల ప్రలోభాలకు ఆశపడి ఆరోగ్యంగాబతికేప్రాథమిక హక్కునువిస్మరించడం బాధాకరం.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### మ్యూజియంలోకి ఉచిత ప్రవేశం

స్వాతంత్ర్య అమృతోత్సవాల సందర్భంగా ఆగస్టు5 నుంచి 15వరకు భారత పురావస్తుశాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్నఅన్ని మ్యూజియంలు, స్మారక కట్టడాలు, ఇతర పర్యాటక ప్రాంగణాల్లోకి ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ ప్రకటించింది. ఈ 11 రోజుల పాటు స్వదేశీయులతోపాటు విదేశీయుల నుంచి కూడా ఎలాంటి ప్రవేశ రుసుము వసూలు చేయడం జరగదు. పాఠశాలల, కళాశాలల విద్యార్థులు ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అమృతోత్సవాల వేళ రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రసిద్ధ సందర్శన స్థలాలైన సాలార్ జంగ్ మ్యూజియం, గోల్కొండకోట, చార్మినార్, వేయిస్తంభాల గుడి, రామప్పగుడి, వరంగల్ కోట, ఉండవల్లి గుహలు, జిల్లా కేంద్రాలలో ఉన్న పురావస్తు సందర్శనశాలలను ఉచితంగా సందర్శించవచ్చు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పెరుగుతున్న వ్యాధిగ్రస్తుల సంఖ్య

దేశంలో అసాంక్రామిక వ్యాధుల్లో అధిక రక్తపు పోటు బారిన గురైన వ్యాధిగ్రస్తులసంఖ్య నానాటికీ పెరుగుతుండడంపై ప్రపంచఆరోగ్యసంస్థ ఆందోళన వ్యక్తంచేసింది. ఎలాంటి ప్రాథమికలక్షణాలు కనిపించకపోయినా, చాపకిందనీరులా ప్రవహించి చివరకు గుండెపోటు, పక్షవాతం, మూత్రపిండాల వ్యాధులు, మానసిక సమస్యలు వంటి ప్రాణాంతక వ్యాధులకు గురి చేసి ప్రాణాలు తీసే ఈ మహమ్మారి పట్ల తగు శ్రద్ధ వహించాలని ప్రపంచ ఆరోగ్యసంస్థ మనదేశానికి హెచ్చరికలు పంపించింది. 2026 నాటికి ప్రపంచంలోనే అత్యధిక రక్తపుపోటు వ్యాధిగ్రస్తులు మన దేశంలోనే ఉంటారన్న సదరు నివేదిక పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం స్పందించాలి.

-ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

### నగదు బదలీ అమలు ఎప్పుడు?

రేషన్ దుకాణాలలో లబ్ధిదారులకు ఉచితంగా రేషన్‌సరుకులు అందించే బదులు వారికి నగదు బదలీ చేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పిస్తోంది. అందుకు ప్రయోగశాలగా పుదుచ్చేరిని ఎంచుకొని గత మే నెల నుండి రేషన్ షాపుల ద్వారా సరకులు అందించడం మానివేసి తత్సమానమైన నగదును లబ్ధిదారుల బ్యాంకుఅకౌంట్లకు బదలీచేయడం ప్రారంభించింది. ఈ ప్రయోగం సఫలమైతే దేశవ్యాప్తంగా దశలవారీగా సదరు పథకాన్ని ప్రవేశపెట్టాలన్నది ప్రభుత్వ సంకల్పం. అయితే ఈ ప్రయోగం అంతగా సత్ఫలితాలను నివ్వలేదని క్షేత్రస్థాయి గణాంకాలు తెలియచేస్తున్నాయి. నగదువచ్చినా సరకులు ధరలు విపరీతంగా పెరిగిపోవడంవలన లబ్ధిదారులకు ఎలాంటి ఉపయోగం ఉండడంలేదు. ప్రజలకుఉచితంగా, సబ్సిడీ ధరలకుఅందించే బియ్యం, ఇతర ఆహార పదార్థాలు అందడం లేదు. శాశ్వత ఆదాయం లేని, రేషన్‌పైఆధారపడిన పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. రేషన్ వస్తువులకు బదులుగా నగదును అందించడమంటే కాలక్రమేణా ఆహార సబ్సిడీని పూర్తిగా నిలిపి వేయడమేనని గత అనుభవాలు తెలియచేస్తున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### విశ్వకర్మబీమా పథకం!

విశ్వబ్రాహ్మణులకు బీమా పథకం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి. విశ్వబ్రాహ్మణ వృత్తులైన కమ్మరం, వడ్రంగం, కంచరి, శిలాశిల్పం, స్వర్ణకార సాంప్రదాయ వృత్తులతో జీవనం సాగిస్తున్న చేతివృత్తికార్మికులకు ప్రభుత్వం విశ్వకర్మ బీమాపథకాన్ని ప్రారంభించి అమలు జరపాలి. మల్టీ బ్రాండెడ్ కంపెనీలు తమ జీవనోపాధిని కొల్లగొడుతూ విశ్వకర్మీయులను ఆర్థికంగా దయనీయస్థితి లోకి నెట్టివేశాయి. ప్రస్తుత కాలానికి కావలసినంత సాంకేతిక పరిజ్ఞానం వినియోగించే స్తోమత లేని సాంప్రదాయ వృత్తులలో జీవనం సాగిస్తున్న విశ్వబ్రాహ్మణ వృత్తికార్మికులు జీవనోపాధి కరవై ఆత్మహత్యలే శరణ్యంగా బతుకుతున్నారు.

-ఉల్లి వెంకటేశ్వర్లు, వరంగల్

### జాడలేని రోడ్ల మరమ్మతులు

బండ్లగూడ జాగీర్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని తీర్మానం చేసి నిధులు కేటాయించినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండడం గమనార్హం. ఎడతెరపి లేని ముసురు రోడ్లను కందకాలు చేసినా ప్రమాదాలకు గురి అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. ప్రజలు నానాకష్టాలు పడుతున్నా పనులు ఇంతవరకు చేపట్టక పోవడం నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం.

-పూసాల సత్యనారాయణ, గంధంగూడ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 75ఏళ్ల స్వాతంత్ర్యం.. అసంపూర్ణ స్వప్నం!

*మనకంటే రెండేళ్ల తర్వాత స్వాతంత్ర్యం తెచ్చుకున్న చైనా ఒలంపిక్స్ నుంచి అంతరిక్షంవరకూ, విద్య,వైద్యం మొదలుకొని మహిళల అభివృద్ధివరకూ సాంకేతికరంగంలో సంచలనాలు సృష్టిస్తూ, జీవన ప్రమాణాల్లో, మానవాభివృద్ధి సూచికల్లో ఇలా అన్నిరంగాల్లో అమెరికాకు పోటీగా,అనేక అంశాల్లో దాన్నిమించిపోతూ పురోగమిస్తున్నది. పరాయిదేశం పరుగులు పెడుతుంటే మనదేశం ఇంకా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. దేశంలోని ధనికులసంపద ఎప్పటికప్పుడు విపరీతంగా పెరిగిపోతుంటే సామాన్యుడి కనీసఅవసరాలు తీరని పరిస్థితిఉంది.అంతేకాదు ఈ 75ఏళ్ల భారతంలో ఇంకా ఆకలికేకలు వినిపిస్తుండడం విషాదకరం.నిరక్షరాస్యత,నిరుద్యోగం,అసమానతలు పెరిగిపోతుండడం దేశానికి సిగ్గుచేటుగా మారుతుంది.బాధ్యతలు, బాధలు ప్రజలవి. అధికారాలు, ఆడంబరాలు పాలకులవి.*

ముద్దం నరసింహ స్వామి

స మాజంలోని అన్ని రకాల అసమానతలను తొలగించాలనే సంకల్పంతో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకికతత్వం, సామ్యవాదం పునాదులుగా ఏర్పడిన దేశం మనది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా భారత్ గౌరవాన్ని అందుకుంటున్నది. ఇదే సందర్భంలో స్వాతంత్ర్యం సాధించి డెబ్బైఐదేళ్లు అయిన సందర్భంగా దేశం 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' పేరిట ఉత్సవాలను జరుపుకొంటోంది. స్వాతంత్ర్య సమర యోధులకు ఘనమైన నివాళిగా కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర్య అమృత మహోత్సవాలను నిర్వహిస్తోంది. గతేడాది మార్చి 12( ఉప్పు సత్యాగ్రహం) నుంచి ఈ ఏడాది ఆగస్టు 15 (స్వాతంత్ర్య దినోత్సవం) వరకు సంకేతాత్మకంగా డెబ్బైఐదు వారాలపాటు మన సంగ్రామ చరిత్రలోని ప్రతిధ్వనులు ప్రతి ఒక్క భారతీయుడికి తలపునకు వచ్చే విధంగా ఒక సమగ్ర ప్రణాళికతో రూపొందించిన కార్యక్రమాలు దేశవ్యాప్తంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా ఏడున్నర దశాబ్దాల స్వతంత్ర భారతం సాధించింది ఏమిటి? అన్నది ఒక్కసారి ఆత్మవలోకనం చేసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. ఈ ఏడున్నర దశాబ్దాల్లో చెప్పుకోదగిన విజయాల్నే సాధించాం. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత వలస పాలనలో ఇంతస్థాయిలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకున్న దేశం మరొకటి లేదు. మనకు ఎప్పుడూ ఎన్నికైన ప్రభుత్వాలే ఉంటున్నాయి. ఆర్థిక వ్యవస్థ వృద్ధిచెందింది. అక్షరాస్యత పెరిగింది. జీవన ప్రమాణాలు పెరిగాయి. వైద్యవసతి పెరిగింది. కానీ ఈ రంగాలలో సాధించవలసిన లక్ష్యాలను సంపూర్ణంగా సాధించలేక పోయామనే అభిప్రాయం సర్వత్రా ఉంది. కానీ లోతుగా చూస్తే ఎన్నో వైఫల్యాలు కనిపిస్తాయి. స్వాతంత్ర్యం ఉందిగానీ, స్వపరిపాలన లేదు. ఓటుహక్కు ఉందిగానీ, వారసత్వ రాజకీయాల్ని అడ్డుకోలేం. రాజ్యాంగం ఉందిగానీ, సార్వభౌమాధికారం లేదు. అందరికీ ఒకే చట్టం అంటారు గానీ, ఉన్నవారికో న్యాయం,లేని వారికో న్యాయం. ఏ చిన్న సమస్యకు పరిష్కారం కావాలన్నా సంచలన, హింసాత్మక ఘటనలకు పాల్పడాల్సిందే. సమాచార హక్కు చట్టం చేసుకున్నాం. కానీ ప్రభుత్వాలు సమాచార కమిషనర్లను నియమించవు. సమాచారం అందించవు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం చేశాం. కానీ ఫిరాయింపులను నిస్సంకోచంగా, ప్రోత్సహిస్తాం. ఈనాటికీ 70 శాతం మంది కుల, మత, లింగ, వివక్షతల వల్ల ఉన్నత అవకాశాలను కోల్పోక తప్పటం లేదు. ప్రజాస్వామ్యం నాణ్యతపై నీలినీడలున్న మాట



నిజం. రాజకీయ పార్టీలు సొంత సామ్రాజ్యాలుగా మారిపోయాయి. ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి, నేర, ధన రాజకీయాలు కలగాపులగం కావడం, వ్యక్తుల చేతిలో విపరీతమైన అధికార వికేంద్రీకరణ సమస్యలుగా ఘనీభవించిపోయాయి. స్వతంత్ర వ్యవస్థలు బలహీనం అయిపోతున్నాయి. వాక్‌స్వాతంత్ర్యం, వ్యక్తి స్వేచ్ఛ తీవ్ర ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుల స్థిరీకరణ కోసం మొరటు హింసాత్మక, విభజనవాద వైఖరులు తీసుకోవడం పెను ప్రమాదంగా తయారైంది. న్యాయబద్ధ సమాజం అందని ద్రాక్షగా మారింది. పౌరులందరికీ సమానంగా స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అందలేదు. ఆర్థికపతనం, వ్యవసాయ సంక్షోభం, గ్రామీణ ప్రజల దైన్యం, తారాస్థాయికి చేరిన నిరుద్యోగితా రేటు, జిడిపిలో ప్రతికూల వృద్ధి, దళితులు, మహిళలు, మైనారిటీలపై అణచివేత అఘాయిత్యాలు, అవినీతి, వంటి సమస్యలు దేశాన్ని పట్టిపీడిస్తూనే ఉన్నాయి. మన ప్రజాస్వామ్యం కీర్తించదగిన విజయగాథగానే మొదలైనా అసంపూర్ణ స్వప్నంగా మిగిలిపోయింది. రెండున్నర దశాబ్దాల క్రితం వరకు ప్రపంచంలోనే అధిక జనాభాలో దీనంగా ఉన్న చైనా దేశం ఇప్పుడు అగ్రరాజ్యాలకే ధీటుగా దూసుకుపోతోంది. మనకంటే రెండేళ్ల తర్వాత స్వాతంత్ర్యం తెచ్చుకున్న చైనా ఒలంపిక్స్ నుంచి అంతరిక్షం వరకూ, విద్య,వైద్యం మొదలుకొని మహిళల అభివృద్ధి వరకూ సాంకేతిక రంగంలో సంచలనాలు సృష్టిస్తూ, జీవన ప్రమాణాల్లో, మానవాభివృద్ధి సూచికల్లో ఇలా అన్ని రంగాల్లో అమెరికాకు పోటీగా, అనేక అంశాల్లో దాన్ని మించిపోతూ పురోగమిస్తున్నది. పరాయి దేశం పరుగులు పెడుతుంటే మనదేశం ఇంకా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. దేశంలోని ధనికుల సంపద ఎప్పటికప్పుడు విపరీతంగా పెరిగిపోతుంటే సామాన్యుడి కనీస అవసరాలు తీరని పరిస్థితి ఉంది. అంతేకాదు ఈ 75 ఏళ్ల భారతంలో ఇంకా ఆకలికేకలు వినిపిస్తుండడం విషాదకరం. నిరక్షరాస్యత, నిరుద్యోగం, అసమానతలు పెరిగిపోతుండడం దేశానికి సిగ్గుచేటుగా మారుతుంది. బాధ్యతలు, బాధలు ప్రజలవి. అధికారాలు, ఆడంబరాలు పాలకులవి. ఈ పరిస్థితి మార్చడానికే మనం పోరాటం చేయాలి. అయితే బ్రిటిష్ వారి కాలంలో మాదిరిగా ఇప్పుడు మనం బానిసల్లా పోరాడాల్సిన పనిలేదు. సార్వభౌముల్లా మనలోని చెడును, వ్యవస్థలోని లోపాల్ని సవరించుకునేందుకు పోరాడాలి. మన లక్ష్యాలను సంపూర్ణంగా సాధించటంకోసం మరో 75ఏళ్లు ఆగాల్సిన పనిలేదు. ఇప్పుడు అవకాశాలు, సాంకేతిక పరిజ్ఞానం, మాధ్యమాలు అందుబాటులో ఉన్నాయి. యువత, ఆలోచనాపరులంతా నిజాయితీగా వ్యవస్థలో మార్పుకోసం ముందుకొచ్చి సంఘటితంగా కృషిచేయాలి. అలాగే ఓటు అనే ఆయుధాన్ని అస్త్రంగా మార్చుకోవాలి. అప్పుడే మనం సంస్కరించుకోగలం. దేశం గర్వంగా తలెత్తుకునేలా చేయగలం. ●

# గవర్నర్ వ్యవస్థ దుర్వినియోగం!



డా.సంగని మల్లేశ్వర్

బి జేపేతర రాష్ట్రాల్లో లేని సమస్యలు సృష్టించి పాగా వేసేందుకు తహతహలాడుతున్న బిజెపి, గవర్నర్ వ్యవస్థను పావుగా వాడుకుంటున్నది. రాజ్యాంగ పరిమితులను అతిక్రమించి ప్రజా ప్రభుత్వాన్ని గవర్నర్లు ఇబ్బంది పెట్టడం, కేంద్రంలోని రాజకీయ పార్టీకి ఏజెంట్ల మాదిరిగా పనిచేయడమనేది చాలా కాలంగా విమర్శకు గురవుతున్నది. ఇది గమనించి కేంద్రానికి, రాష్ట్రానికి సమన్వయం దెబ్బతినకుండా ఉండాలంటే ఆయా సంబంధిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను సంప్రదించిన తర్వాతే నియామకం జరపాలని 1969లో మొదటి పరిపాలనా సంస్కరణల కమిషన్ సిఫారసు చేసింది. గవర్నర్‌గా నియమితుడయ్యే వ్యక్తి ఏదైనా ఒక ప్రముఖ రంగంలో నిష్ణాతుడై, ఒక ఉన్నతోన్నత వ్యక్తిగా, రాగద్వేషాలకు అతీతమైన వ్యక్తిగా, స్థానిక, రాష్ట్ర రాజకీయాలకు సంబంధం లేని వ్యక్తిగా ఉండాలనీ సర్కారియా కమిషన్ అక్టోబరు1987లో అప్పటి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో పేర్కొనడం జరిగింది. రాష్ట్రాల్లో ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీన పరుస్తున్నది గవర్నర్లేనని కమిషన్లన్నీ అభివర్ణించాయి. గవర్నర్ నియామకానికి తక్షణ పూర్వరంగంలో సాధారణ రాజకీయ కార్యకర్తగా కానీ, క్రియాశీలక రాజకీయ నాయకులు ఉండకూడదని కూడా సిఫార్సులో ఉంది. మరీ ఈ మధ్యకాలంలో గవర్నర్లను కరుడుగట్టిన బిజెపి కార్యకర్తలను నియమించడం వల్లనే మరీ వివాదానికి గురైందనక తప్పదు. రాజ్యాంగంలో పేర్కొన్నట్టు సమాఖ్య స్ఫూర్తిని కాపాడటంలో దేశానికి గవర్నర్ వ్యవస్థ అవసరమైనప్పటికీ దాని పరిధి దాటి, సమాంతర ప్రభుత్వం నడిపించడం, డా.బి.ఆర్అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానించడమే. సమాజంలో ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులకు అనుగుణంగా వ్యవస్థలను సమీక్షించుకోవడంపైనే ప్రజాస్వామ్య చైతన్యం ఆధారపడి ఉన్నది. మనదేశంలో ఈ సూత్రం కనుమరుగైంది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీని వ్యతిరేకించే బిజేపేతర ప్రభుత్వాలు కూలదోసి కేంద్రం మెప్పుపొందాలని అవకాశం కోసం గవర్నర్లను ప్రోత్సహించడం, దేశంలో బిజెపి పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో ఎక్కడ లేని విధంగా గవర్నర్ వ్యవస్థను రాజకీయాలకు వాడుకోవడం, రాష్ట్ర ప్రభుత్వాలపై అర్టికల్ 356 ప్రయోగించడం చూశాం. ఉమ్మడి రాష్ట్రంలో 1984లో ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని నాటి గవర్నర్ రాంలాల్ కూలదోసిన సంగతి విదితమే.



గతంలో అనేకరాష్ట్రాల్లో కాంగ్రెస్‌పార్టీ గవర్నర్ల వ్యవస్థను ఇలాగే వాడుకున్నది. దీనిపై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బిజెపి కూడా తీవ్ర విమర్శలు చేసింది. మోడీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలతోపాటు గవర్నర్ వ్యవస్థను కూడా భ్రష్టుపట్టించింది. గవర్నర్లంటే కేంద్రంలోని రాజకీయ పార్టీకి ఏజెంట్లుగా పని చేస్తున్నారన్న అభిప్రాయం. అరుణాచల్‌ప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొట్టడం, కేరళ గవర్నర్ అరిఫ్ మహమ్మద్ ఖాన్ అక్కడి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టారు. పశ్చిమబెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు గవర్నర్ జగదీప్ ధన్కర్ చేయని ప్రయత్నం లేదు. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేందుకు లెఫ్టినెంట్ గవర్నర్ అనీల్ బైజల్ చేసిన కుతంత్రాలు పని చేయక సింగపూర్ పర్యటనకు వెళ్లడానికి అడ్డుపుల్ల వేయడం. ఇక మధ్యప్రదేశ్‌లో కమల్‌నాథ్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి గవర్నర్ లాల్జీటాండన్‌ను వాడుకున్న విషయం తెలిసిందే. కర్ణాటకలో సైతం గవర్నర్ బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతోపాటు కాపాడుతున్నారు. ఇప్పుడు కొత్తగా మహారాష్ట్ర ప్రభుత్వం మార్పుకు, తమిళనాడులో అధికార దుర్వినియోగం మర్చిపోకముందే ఇటీవలి కాలంలో తెలంగాణలో గవర్నర్ డా.తమిళిసై రాష్ట్రంలో రాజకీయాలు మాట్లాడి వారి పరిధి దాటి రాజ్యాంగ వ్యవస్థను కించపరిచే విధంగా ప్రవర్తించడం కాంగ్రెస్, బిజెపిలు దొందుదొందేనని మేధావులు అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య దేశాల రాజ్యాంగం ఒక స్థిరమైన, చలనం లేని డాక్యుమెంటులాగా కాకుండా ఎప్పటికప్పుడు మార్పులకు ఆలవాలం కావాలి. బహుశా అందుకేనేమో భారత రాజ్యాంగానికి అది అమల్లోకి వచ్చిన 1950 నుండి గత 72 సంవత్సరాలుగా వందకుపైగా సవరణలు వచ్చాయి. రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాల్సిన గవర్నర్ తీరుతో రాజకీయ దుమారం రేగుతుంది. కెసిఆర్ ప్రభుత్వానికి సమాంతరంగా గవర్నర్ ప్రజాదర్బార్ నిర్వహించడం, రాజ్యాంగ పదవిలో ఉండి విపక్షనేతగా రాజకీయ వ్యాఖ్యలు చేయడం, టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలనే భావిస్తున్నారు. బిజెపి ప్రభుత్వానికి చేతకాక, అధికార దాహంతో బిజేపేతర రాష్ట్రాల్లో గవర్నర్‌తో రాజకీయాలు చేయిస్తున్నారనే విమర్శ ఉంది. బిజెపికి లబ్ధి చేకూర్చాలనే కుతుహాలంతో గవర్నర్ రాజ్యాంగ వ్యవస్థను అవహేళన చేస్తుంది. ఆమె ఇంకా బిజెపి నాయకురాలిగానే ఆలోచిస్తున్నట్టున్నారు. రాష్ట్ర ప్రథమ పౌరులుగా ఉన్న గవర్నర్ రాష్ట్రంలో రాజకీయాలు చేయడం ఏమిటి? మేధావులు ప్రశ్నిస్తున్నారు. కెసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి వెళతాడా?లేదా అనేది ఆయన వ్యక్తిగతం. రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు జరుగుతాయా? లేదా అనేది టిఆర్ఎస్ పార్టీ అభిప్రాయం. గవర్నర్ కొంత కాలంగా అపహాస్యం చేసే విధంగా ఏదో ఒకరకమైన వివాదస్పద వ్యాఖ్యలు చేయడం వెనుకాల కేంద్ర ప్రభుత్వం కుట్రదాగి ఉందని, వారి నియామకంలో సమాఖ్య స్ఫూర్తి లోపించిందనేది జగద్విదితం. ●

# ఉపాధి రంగాలు బలోపేతం కావాలి

ఐ.ప్రసాదరావు

భా రతదేశంలో అనాదిగా, ఇటీవలకాలం వరకు పెద్ద ఉపాధి అవకాశాలు కల్పించేరంగం వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు. అల్ప ఉపాధి లేదా ప్రచ్ఛన్న నిరుద్యోగం ఈ రంగంలో గత ఎన్నో ఏళ్లగా వెంటాడుతూనే ఉంది. బెంగళూరులోని ఒక యూనివర్సిటీలో పనిచేస్తున్న అమిత్ బోస్లే నివేదిక ప్రకారం గత మూడు దశాబ్దాలుగా వ్యవసాయ రంగంలో ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయి అని తెలిపారు. వాస్తవం కూడా. 1993-94 మధ్యకాలంలో మనదేశ జనాభాలో 62 శాతంజనాభా వ్యవసాయరంగంలో ఉపాధి అవకాశాలు పొందేవారు. తదుపరి కొంతమంది చదువుకుని ఇతర రంగాలలో చిన్న చిన్న వేతనాలు సంపాదించుకుంటూ ఇతర అసంఘటిత రంగంలో పనిచేయడానికి వెళ్లుట జరిగింది. అందుచేతనే 'జాతీయ గణాంక కార్యాలయం ఎంప్లాయిమెంట్ ఆన్ ఎంప్లాయిమెంట్' నివేదిక ప్రకారం వ్యవసాయరంగంలో 1993 నుంచి 2019 మధ్యకాలంలో 62శాతం నుంచి 41.4శాతం వర్క్‌ఫోర్స్ తగ్గింది. వాస్తవంగాచెప్పాలంటే కేవలం 34 శాతం జనాభాకు మాత్రమే ఉపాధి అవకాశాలు ఉంటున్నాయి. మిగిలిన వారికి ఇతర పనులు లేక వ్యవసాయ రంగంలో పనిచేస్తున్నారు. దీనికితోడు కొవిడ్ కాలంలో మొదటి దఫా లాక్‌డౌన్ ప్రకటించడంతో దేశంలో ఇతర ప్రాంతాల్లో వివిధ ప్రదేశాల్లో వివిధ పనులు చేస్తున్న కార్మికులు బతుకు జీవుడా అంటూ వలసబాట పట్టి, సొంత ప్రాంతాలకు చేరారు. ప్రస్తుతానికి కూడా వారు తిరిగి ఆయా ప్రాంతాలకు వెళ్లలేదు. దీంతో అక్కడ పనులు స్తంభించడం జరగటం, ఇక్కడ వ్యవసాయం మీద ఆధారపడి కాలక్షేపం చేయడం జరుగుతుంది. దీనితో వీరి తలసరి ఆదాయం తరుగుట అదే సమయంలో జాతీయ ఆదాయం కూడా కుదేలవుతున్నది. ఇటువంటి పరిస్థితుల్లో ఇతర రంగాలు బోలపేతంగా ఉండాలి. అనగా స్ట్రక్చరల్ ట్రాన్స్‌ఫర్మేషన్ బలంగాఉండాలి. ఈ వ్యవస్థ మనదేశంలో బలహీనతగా ఉండుట వలన నిరుద్యోగం పెరుగుతుంది. ఆదాయాలు క్షీణించడం మొదలైంది. తయారీరంగం, గనుల తవ్వకం వంటి రంగాలు పుంజుకోవడం జరగాలి. ఇటీవల కాలంలో కొత్త పరిశ్రమలు స్థాపనలులేవు. సరికదా పవర్ హాలిడే, రివర్స్ మైగ్రేషన్ జరగక, పన్నుల భారం తదితర కారణాల వలన పరిశ్రమలు మూతపడ్డాయి. దీంతో కొందరు వ్యవసాయ రంగంలో ఉపాధి పొందేవారు కన్‌స్ట్రక్షన్ రంగంవైపు ప్రయాణం చేయడం ప్రారంభించారు. ఐ.టి, బిజినెస్ ప్రాసెస్ ఔట్‌సోర్సింగ్, టెలీకమ్యూనికేషన్, ఫైనాన్స్, హెల్త్‌కేర్, విద్యా, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వంటి రంగాలకు మళ్లించారు. అయితే పనికితగ్గ వేతనాల సౌకర్యాలు లేక నిరుద్యోగంతో బాధపడుతున్నారు. దీనినే కుజ్‌నెట్ ప్రాసెస్ అంటారు. ధరలు పెరగడం, రష్యా,ఉక్రెయిన్ యుద్ధంతో నిత్యావసర వస్తువులు కూరగాయల ధరలు పెరగడంతో మోయ



లేని భారం పడుతుంది. బతుకులు చిందరవందర అవుతున్నాయి. ఇటువంటి క్లిష్టపరిస్థితుల్లో కూడా సర్వీసు సెక్టార్ అనగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఊపు అందుకుంది. ఇండియాలో ప్రముఖ ఐదు సాఫ్ట్‌వేర్ కంపెనీల హవా నడుస్తోంది. ఈ కరోనా కాలంలో సుమారు 36 శాతం ఉద్యోగాలు పెరిగాయి. 125లక్షల ఉద్యోగాల నుంచి 141 లక్షల ఉద్యోగాలు పెరిగాయి. అదేస్థాయిలో వేతనాలు పెరుగుటకొంచెం ఊరట లభించింది. రైల్వే ఉద్యోగాలు, త్రివిధ దళాల సిబ్బందితో సరిసమానంగా సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగాలు పెరుగుదల గమనార్హం. దీంతో సాఫ్ట్‌వేర్ ఎగుమతులు 2019-20లో 84.64 బిలియన్ల అమెరికన్ డాలర్లు ఎగుమతులు మన దేశం నుంచి ఇతర దేశాలకు జరగగా, 2021-22లో 109.54 బిలియన్ అమెరికన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. శుభపరిణామం. సాఫ్ట్‌వేర్ రంగం మినహా, మిగిలిన రంగాలు ముఖ్యంగా తయారీ రంగం పరిశ్రమలు అనుకున్నంత స్థాయిలో ఉద్యోగాలు కల్పించుట లేదు. దీనికి ప్రధాన కారణం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు నూతన పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు రాకుండా, ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించడం జరుగుతుంది. దిగుమతులపైనే ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. హర్‌ఘర్ తిరంగ్ కార్యక్రమం ఆర్భాటంగా ఈనెల ఒకటవ తేదీ నుంచి పదిహేనో తారీఖు వరకు జరపాలని, దీనిలో ముఖ్యంగా జాతీయ జెండా ప్రతీ ఒక్కరూ తమతమ ఇంటిమీద ఎగురవేయాలని ప్రభుత్వాలు కోరుతున్నాయి. అయితే మన జాతీయ జెండాలు అందరికీ సరఫరా చేయుటకు, మనదేశంలో తయారు చేయుటకు అవకాశం లేకపోవడంతో ఇతర దేశాల నుంచి ముఖ్యంగా చైనా నుండి దిగుమతి చేసుకుంటున్నాం. ఇది తాజా ఉదాహరణ. ఒకపక్క వ్యవసాయరంగం, మరో పక్క పారిశ్రామికరంగం, క్షీణించడం, మరోపక్క కరోనా, మంకీ ఫాక్స్ వంటి అనారోగ్యాల మధ్యదేశంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక చరిత్రలో ఎన్నడూచూడని సుమారు నాలుగు దశాబ్దాల కాలంనుంచి చూడని నిరుద్యోగం తారాస్థాయికి చేరుకుంది. ధరలు పెరిగి సామాన్య ప్రజల నడ్డివిరిచే పరిస్థితి ఏర్పడింది. దీనికితోడు ఈ ఐదు సంవత్సరాల కాలంలో సుమారు పదివేల పైబడిన బడా పారిశ్రామిక సంస్థలవేత్తలు సుమారు 10 లక్షల కోట్ల రూపాయలు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయారు. ప్రజల సొమ్మును తినేసి, బ్యాంకులను బురిడీ కొట్టించి, దేశాన్ని దివాలా తీయిస్తున్నారు. ఇటు కేంద్రప్రభుత్వం, అటు వివిధ రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోయి, వచ్చిన ఆదాయం వడ్డీలకు చెల్లించే పరిస్థితి ఏర్పడింది. భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇక నుంచైనా ప్రభుత్వాలు ఉత్పత్తి రంగాన్ని బలోపేతం చేయాలి. ఉపాధి అవకాశాలు కల్పించాలి. దిగుమతులు తగ్గించుకోవాలి. ధరలు నియంత్రణ చేపట్టాలి. ఉచితాలకు స్వస్తి పలకాలి. ప్రభుత్వరంగానికి ఎక్కువ నిధులు మంజూరు చేయాలి. వ్యవసాయ, చేనేత రంగాన్ని ప్రోత్సహించాలి. విద్యవైద్యం కోసం ప్రజలు చేస్తున్న ఖర్చులకు ఫుల్‌స్టాప్ పెట్టే విధంగా ప్రభుత్వాలు చూడాలి. అనగా మానవ అభివృద్ధి సూచికలు మెరుగుపరచడానికి ఈ రెండు విద్యావైద్య రంగాలే కీలకం అని భావించి, వీటికి అధిక మొత్తంలో బడ్జెట్ కేటాయింపులు చేయాలి. స్కిల్ డెవలప్మెంట్‌కు పెద్ద పీట వేయాలి. నాణ్యమైన విద్య, మెరుగైనవిద్య అందుబాటులో ఉంచాలి. అప్పుడు మాత్రమే ప్రజల జీవితాలు, తలసరి ఆదాయం పెరుగుదల జరుగుతుంది. ఇతర రంగాలను బలోపేతం చేయడం ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడి భవిష్యత్తులో భారత్ ఉన్నత స్థాయికి చేరుకుంటుంది. ●



# కేరళలో ఎనిమిది జిల్లాలకు రెడ్ అలర్ట్

## భారీ వర్షాలకు జలమయమైన లోతట్టు ప్రాంతాలు

**తిరువనంతపురం,ఆగస్టు 4:** భారీ వర్షాలు వరదల కారణంగా కేరళ ప్రభుత్వం శబరిమలై సందర్శనను నిలిపివేసింది. భక్తులను గురువారం మధ్యాహ్నం నుంచి దేవాలయ సందర్శనకు రావద్దని ఆంక్షలు విధించింది. శబరిమలైలో ఇప్పటికే ఉన్న భక్తులు సురక్షితప్రాంతాలకువెళ్లిపోవాలని, భారీ వర్షాలు కురిసే సూచనలున్నందున భక్తులకు దర్శనాలనునిలిపివేస్తున్నట్లు ఆలయ నిర్వాహక కమిటీ ప్రకటించింది. శబరిమలై, పంపా ప్రాంతాలకు భారీ వరదలు వచ్చే అవకాశాలున్నట్లు వాతావరణశాఖ హెచ్చరించింది. భారీ వర్షాల కారనంగా ఎర్నాకుళం జిల్లాలో విద్యాసంస్థలకు ఒకరోజు శెలవుప్రకటించారు. కలెక్టర్‌రేణురాజ్ ఈమేరకు ఉత్తర్వులు జారీచేసారు. క్షేత్రస్థాయి వాతావరణపరిస్థితులపై నివేదికలు అందినందున విద్యాసంస్థలకు శెలవుదినం ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో ఆరెంజ్ ఉత్తర్వులనుంచి రెడ్ అలర్ట్ ఉత్తర్వులు జారీచేసారు. 2018లో వచ్చిన వరదల తరహాలోనే చాలకుడి నది పొంగిప్రవహిస్తోంది. వాతావరణం పూర్తిగా మారిపోవడంతో కోజికోడ్ ఎయిర్‌పోర్టువకుచ్చే మధ్యప్రాచ్యచదేశాల విమానాలను కొచ్చిన అంతర్జాతీయ విమానాశ్రయానికి తరలించారు. కోజికోడ్‌లో పూర్తిగా వాతావరణం మారిపోవడంతో విమానసర్వీసులన్నింటినీ కొచ్చిన్ ఎయిర్‌పోర్టుకు తరలించినట్లు ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు. కేరళలో ఎనిమిది జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీచేయగా ఐదు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీచేసారు. పతనంతిట్ట, అలప్పూజ, కొట్టాయం, ఎర్నాకుళం, ఇడుక్కి, త్రిస్సూ రు, పాలక్కడ్; కన్నూరు జిల్లాల్లో రెడ్ అలర్ట్ హెచ్చరికలుచేసారు. కొల్లం, మలాప్పురం, కోజికోడ్, వాయనాడు, కాసర్‌గాడ్ జిల్లాలకు యెల్లె అలర్ట్ జారీ అయిందని వాతావరణ శాఖ వెల్లడించింది. కేరళ కొండప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది.

# సౌదీ నుంచి బైడెన్‌కు మరో షాక్!

## అతి తక్కువ చమురు ఉత్పత్తి పెంపు



**న్యూఢిల్లీ,ఆగస్టు4:** బండ్లు ఓడలు.. ఓడలు బండ్లవుతాయని సామెత ఉంది. కొన్ని నెలల క్రితం వరకు హుతి రెబెల్స్ దాడి చేస్తున్నారు. ఆయుధాలు ఇవ్వాలని సౌదీ అమెరికాకు విజ్ఞప్తి చేసింది. కానీ అమెరికా ఏవో సాకులు చెప్పి ఆయుధాల విక్రయం నిలిపివేసింది. కాలం మారింది. చమురు సంక్షోభం భగ్గుమంది. దీంతో ఇంధన ఉత్పత్తి పెంచాలని అమెరికా సౌదీని కోరింది. దీనికి అంగీకరించి పెంచింది. దాదాపు 40 యేళ్ల అతి తక్కువ పెంపు అదే కావడం అమెరికాను షాక్‌కు గురి చేసింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడి మొదలుపెట్టడం ప్రపంచవ్యాప్తంగా చమురు సంక్షోభానికి ఆజ్యం పోసింది. దీంతో అమెరికాలో ద్రవ్యోల్బణం పతాక స్థాయిలో 9 శాతాన్ని దాటేసింది. మరికొన్నాళ్లలో అమెరికా మిడ్‌టర్మ్ ఎన్నికలు ఉండటంతో బైడెన్ సర్కారులో కంగారు మొదలైంది. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా చమురు ఉత్పత్తి పెంచడం దాని లక్ష్యంగా మారింది. కానీ రష్యా బైడెన్ మాట వినదు. ఇక కొద్దో గొప్పో వినేది సౌదీనే. ఈ నేపథ్యంలో ఇటీవల సౌదీ పర్యటనకు వెళ్లిన బైడెన్ చమురు ఉత్పత్తి పెంచడంపై అక్కడి యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌తో చర్చించారు. అప్పటి వరకు మహమ్మద్ బిన్ సల్మాన్ పాలనలోని సౌదీని బైడెన్ కార్యవర్గం దూరం పెట్టింది. కానీ చమురు కోసం ఒక్కసారిగా దగ్గరయ్యేందుకు చేసిన యత్నం పెద్దగా ఫలితం చూపించలేదు. సౌదీ నేతృత్వంలోని ఒపెక్ బృందం కేవలం రోజుకు 1,00,000 పీపాల చమురు ఉత్పత్తి మాత్రమే తీర్చగలదని సిఎన్‌బిసి కథనంలో పేర్కొంది. బైడెన్ కార్యవర్గానికి ఇదో పెద్ద షాక్. అమెరికాలోనే 2021 లెక్కల ప్రకారం రోజువారి చమురు వినియోగం 19.78 మిలియన్ పీపాలుగా ఉందంటే తాజా పెంపు ఎంత తక్కువో అర్థం చేసుకోవచ్చు. 1986 నుంచి అతి తక్కువ చమురు ఉత్పత్తి పెంపుగా ఇది నిలిచిందని వాషింగ్టన్‌కు చెందిన కన్సల్టెంట్ గ్రూప్ ర్యాపిడాన్ ఎనర్జీ అధ్యక్షుడు బాబ్ మెక్‌నల్లీ పేర్కొన్నారు. వాస్తవానికి జులై, ఆగస్టు నెలల్లో రోజుకు 6,48,000 పీపాల చమురు ఉత్పత్తి పెంచుతామని జూన్‌లో ఒపెక్ పేర్కొంది. తాజా పెంపు వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని శ్వేతసౌధం కూడా పేర్కొంది. ఒపెక్ నిర్ణయాన్ని అమెరికా పత్రికలు బైడెన్ వైఫల్యంగా పేర్కొంటున్నాయి. బైడెన్ కార్యవర్గానికి ఇదో చెంపపెట్టు అని సిఎన్ఎన్ విశ్లేషకుడు మాట్ స్మిత్ పేర్కొన్నట్లు న్యూయార్క్ పోస్టు కథనం వెల్లడించింది. ఒపెక్ దేశాల సమావేశానికి కొద్ది గంటల ముందే బైడెన్ కార్యవర్గం కీలక నిర్ణయం తీసుకుంది. సౌదీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు కొన్ని నెలల నుంచి నిలిపివేసిన ఆయుధ విక్రయాలను పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటించింది. ఈ డీల్ ప్రకారం 5 బిలియన్ డాలర్ల విలువైన క్షిపణి రక్షణ వ్యవస్థలు ఇతర పరికరాలు ఉన్నాయి. సౌదీలోని కీలక స్థావరాలను హుతి రాకెట్ల నుంచి కాపాడేందుకు వీలుగా 3 బిలియన్ డాలర్ల విలువైన పేట్రియాట్ క్షిపణులు, యుఎఇకి 2.2 బిలియన్ డాలర్ల విలువైన హై ఆల్టిట్యూడ్ మిసైల్ డిఫెన్స్ వ్యవస్థను అందచేయనుంది. అత్యాధునిక థాడ్ గగనతల రక్షణ వ్యవస్థను విక్రయించనుంది. ఈ సందర్భంగా అమెరికా విడుదల చేసిన ప్రెస్‌నోట్‌లో కూడా అమెరికా విదేశాంగ విధాన లక్ష్యాలను సాధించడానికి, మిత్రదేశానికి రక్షణ కలిప్పచడం ద్వారా అమెరికా భద్రతను పెంపొందించుకోవడానికి ఉపయోగపడుతుంది. ఈ విక్రయాలు గల్ఫ్‌లో రాజకీయ స్థిరత్వాన్ని, ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తాయి అని పేర్కొన్నారు.



‘శివసేన’ కోసం పోరు..

# ఉద్ధవ్ థాకరేకు సుప్రీంలో ఊరట

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** శివసేనలో చీలిక జరిగిన తర్వాత నుంచి ఆ పార్టీపై హక్కుల కోసం మాజీ సిఎం ఉద్ధవ్ థాకరే, ప్రస్తుత ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే మధ్య నెలకొన్న పోరులో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. థాకరే వర్గానికి సుప్రీంకోర్టులో కాస్త ఊరట లభించింది. తమ పార్టీనే అసలైన శివసేనగా గుర్తించాలంటూ షిండే వర్గం చేసిన వినతిపై ప్రస్తుతానికి ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దని సర్వోన్నత న్యాయస్థానం ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఇక మహారాష్ట్ర రాజకీయ సంక్షోభంపై దాఖలైన పలు పిటిషన్లు రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ చేయాలా వద్దా అన్నదానిపై వచ్చే సోమవారం నిర్ణయం తీసుకుంటామని చీఫ్ జస్టిస్ ఎన్.వి.రమణ నేతృత్వంలోని ధర్మాసనం వెల్లడించింది. అసలైన శివసేన పార్టీ తమదేనని చెబుతూ షిండే వర్గం ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. పార్టీ నియంత్రణ, ఎన్నికల గుర్తు‘ విల్లు, బాణం’ తమకే కేటాయించాలని కోరింది. అయితే దీన్ని థాకరే వర్గం వ్యతిరేకించింది. ఎమ్మెల్యేల అనర్హత, పార్టీ వ్యవహారాలకు సంబంధించి పలు అంశాలపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నందున షిండే వినతిపై తదుపరి చర్యలేమీ తీసుకోకూడదని థాకరే వర్గం విజప్తి చేసింది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల కీలక నిర్ణయం తీసుకొంది. దీంతో విల్లంబుల గుర్తు తమదేనని రుజువు చేసే పత్రాలను ఆగస్టు 8 కల్లా సమర్పించాలని షిండే, ఉద్ధవ్ వర్గాలకు ఇసి సూచించింది. శివసేనన శాసనసభా పక్షంతో పాటు పార్టీ సంస్థాగత విభాగ సభ్యుల మద్దతు లేఖలను కూడా ఇవ్వాలని రెండు వర్గాలను కోరింది. దీంతో థాకరే వర్గం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారం ఇంకా తేలలేదు. కనుక షిండే వర్గం పెట్టుకున్న అర్జీపై ఇసి చర్యలు తీసుకోకుండా నివారించాలని పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై నేడు విచారణ జరిపిన జస్టిస్ ఎన్.వి.రమణ నేతృత్వంలోని ధర్మాసనం ప్రస్తుతానికి షిండే వర్గం చేసిన వినతిపై ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దని ఇసి స్పష్టం చేసింది.

## గుజరాత్ సిఎం అభ్యర్థి అమిత్‌షా?

# సోషల్ మీడియాలో ఆప్ సెటైర్లు

**అహ్మదాబాద్,ఆగస్టు 4:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు వాతావరణం వేడెక్కుతున్నవేళ రాష్ట్రంలోని అధికార పార్టీ బిజెపిపై ఆమ్ ఆద్మీపార్టీ గురువారం సోషల్‌మీడియా వేదికగా ఓ సెటైర్ వేసింది. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో సిఎం అభ్యర్థిగా కేంద్ర హోంశాఖ మంత్రిని ఖరారుచేసినట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయని ఆప్ పోస్టుచేస్తూ ఈ వార్త నిజమేనా అంటూ తన ట్వీట్‌లో బిజెపిని ప్రశ్నించింది. ప్రస్తుతం గుజరాత్ సిఎంగా కొనసాగుతున్న భూపేంద్రపటేల్ నాయకత్వంపై బిజెపి అసంతృప్తిగా ఉందని తెలుస్తోందని ఈ మాటకూడా నిజమేనా అంటూ భూపేంద్రను ప్రశ్నించింది. మరో అడుగు ముందుకేసి ఆప్ గుజరాత్‌లో నానాటికీ బలోపేతమవుతున్న తమనుచూసి భయపడుతోందని ఆమ్ ఆద్మీపార్టీ వ్యాఖ్యలుచేసింది. మొత్తంగా తమ దినదినాభివృద్ధిని ఎలా అడ్డుకోవాలో అర్థంకాక బిజెపి తలపట్టుకుందని ఆప్ కామెంట్‌చేసింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 19,893, మృతులు 53

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,40,87,037

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్‌ఆగస్టు4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 19,893 కేసులు నమోదయ్యాయి. 53 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,40,87,037కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,34,24,029మంది కోలుకోగా 1,37,478మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,530కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.50 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,52,103కి చేరగా,78,91,665 మంది వరకు కోలుకున్నారు.1,48,117మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,24,917కి చేరింది.అందులో 66,41,693మంది కోలుకున్నారు.70,509మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,12,522కి చేరింది.అందులో 39,61,187మంది కోలుకున్నారు.40,150మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,48,195కి చేరింది.అందులో 34,98,770మంది కోలుకున్నారు.38,033మంది మరణించారు.

# అంచెలంచెలుగా ఎదిగిన ప్రధాని అభ్యర్థి లిజ్‌ట్రస్



**న్యూఢిల్లీ, ఆగస్టు4:** బ్రిటన్‌లో దాదాపు 40 యేళ్ల క్రితం ఓ పాఠశాలలో నిర్వహించిన నాటకంలో ఓ బాలిక మార్గరేట్ థాచర్ పాత్ర పోషించింది. ఆ నాటికలో ఉత్తుత్తి ఎన్నికలు నిర్వహించారు. దానికి ముందు అభ్యర్థులు ప్రసంగించాలి. ఆ బాలిక కూడా అలానే చేసింది. కానీ ఒక్క ఓటు కూడా ఆ బాలికకు రాలేదు. చివరికి తన ఓటు కూడా తనకు వేసుకోలేదు. దాదాపు 39 యేళ్ల తర్వాత ఆ బాలిక ఇప్పుడు బ్రిటన్ ప్రధాని రేసులో హాట్ ఫేవరెట్‌గా నిలిచింది. ఆమే లిజ్ ట్రస్! బ్రిటన్ ప్రధాని పదవి నుంచి బోరిస్ జాన్సన్ వైదొలగుతారని తేలగానే ఆయన వారసుడిగా తొలుత వినిపించిన పేరు రిషి సునాక్! కానీ ప్రధాని పదవి కోసం కన్జర్వేటివ్ పార్టీలో పోటీ ముదిరే కొద్దీ సునాక్ మెల్లగా వెనకబడుతూ వస్తున్నారు. తాజాగా రేసులో అందరికంటే ముందు నిలిచిన లిజ్ ట్రస్ ఇప్పుడు ప్రధాని పదవికి దగ్గరవుతున్నారు. పోటీ ముగింపు దశకు చేరేకొద్దీ పరిస్థితులు ఆమెకు అనుకూలంగా మారుతున్నాయి. 1975లో ఆక్స్‌ఫర్డ్‌లో వామపక్ష భావజాలం ఉన్న కుటుంబంలో లిజ్ ట్రస్ జన్మించారు. ఆమె తండ్రి లెక్కల ప్రొఫెసర్ కాగా తల్లి నర్స్. వారి కుటుంబం తర్వాత గ్లాస్గోకు వలసవెళ్లింది. ఆమె చిన్నప్పుడు తల్లితో కలిసి అణ్వాయుధ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొంది. అప్పట్లో అమెరికా అణ్వాయుధాలను రాయల్ ఎయిర్‌ఫోర్స్ బేస్‌లో ఉంచాలని నిర్ణయించారు. ఆ తర్వాత రౌండ్‌లో స్కూల్ విద్యాభ్యాసం పూర్తి చేసి ఆక్స్‌ఫర్డ్‌లో చేరారు. అక్కడ ఫిలాసఫీ, పాలిటిక్స్, ఎకనామిక్స్‌ను ఎంపిక చేసుకున్నారు. విద్యార్థి రాజకీయాల్లో లిబరల్ డెమోక్రాట్ల తరఫున చురుగ్గా పాల్గొన్నారు. 1994 లో ఆమె పార్టీలో ప్రసంగిస్తూ రాజరికాన్ని అంతమొందించాలన్నారు. లిబరల్ డెమొక్రాట్లు అందరికీ అవకాశాలు ఇవ్వడాన్ని విశ్వసిస్తారని పేర్కొన్నారు. పాలించడం కోసమే కొందరు పుడతారనే దానిని విశ్వసించబోమని చెప్పారు. ఆ తర్వాత కొన్నేళ్లకే ఆమె కన్జర్వేటివ్ పార్టీకి మారారు. డిగ్రీ తర్వాత ఆమె అకౌంటెంట్‌గా పనిచేశారు. ఆ సమయంలో ఆమె హ్యూ ఓ లియారినీ పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. 2001లో ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీ తరఫున ట్రస్ హెమ్స్‌వర్త్ నుంచి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. మరోసారి 2005 ఎన్నికల్లో కాల్డర్ వ్యాలీలో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత తొలిసారి ఆగ్నేయ లండన్‌లోని గ్రీన్‌విచ్ నుంచి కౌన్సిలర్‌గా విజయం సాధించారు. 2008లో రైట్ ఆఫ్ సెంటర్ రిఫార్మ్ థింక్‌ట్యాంక్‌లో డిప్యూటీడైరెక్టర్‌గా చేరారు. కన్జర్వేటివ్ పార్టీ నేత డేవిడ్ కేమరూన్ 2010లో జరిగిన ఎన్నికలకు ఆమెను అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఆ ఎన్నికలోల ఆమె నార్‌ఫోక్ నుంచి పోటీ చేయడానికి ఎంపికయ్యార. అక్కడ గెలిచారు. 2012లో విద్యాశాఖ మంత్రి అయ్యారు. ఈ క్రమంలో పాఠశాల సంస్కరణలపై డిప్యూటీ ప్రైమినిస్టర్ నిక్‌తో ఆమె గొడవపడ్డారు. 2014లో ఆమెను ప్రధాని కేమరూన్ తన కేబినెట్‌లో పర్యావరణ శాఖ సెక్రటరీ నియమించారు. బ్రిటన్ చరిత్రలో జరిగిన అత్యంత కీలకమైన బ్రెగ్జిట్‌ను ఆమె తీవ్రంగా వ్యతిరేకించారు. ఐరోపా సమాఖ్యలో కొనసాగడానికే ఆమె మొగ్గుచూపారు. 2016లో ఆమె థెరిసా ప్రభుత్వంలో జస్టిస్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టారు. బోరిస్ జాన్సన్ ప్రధాని అయ్యాక ఇంటర్నేషనల్ ్న ట్రేడ్ సెక్రటరీగా లిజ్‌కు బాధ్యతలు అప్పగించారు. ఆ తరువాత బ్రిటన్ విదేశాంగ శాఖ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించారు. అదే సమయంలో ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేపట్టింది. లిజ్ ట్రస్ మాస్కోకు వ్యతిరేకంగా బ్రిటన్ తరఫున గళం వినిపించారు. కానీ ఇది ఐరోపాలో తీవ్ర సంక్షోభం కావడంతో ఆమె పాత్రను బోరిస్ ఎక్కువగా పోషించాల్సి వచ్చింది. ఫలితంగా ట్రస్‌కు అనుకున్నంత పేరు రాలేదని చెప్పాలి. కానీ బోరిస్ ప్రధాని పదవి నుంచి వైదొలగుతున్నప్పుడు లిజ్ ట్రస్ పేరు తెరపైకి వచ్చింది. రిషిపై జాన్సన్ గుర్రుగా ఉండటంతో ట్రస్‌కు తెరవెనుక మద్దతునిస్తున్నారు.



# నిన్న సంజయ్‌రౌత్ నేడు భార్య వర్షారౌత్

## సమన్లు జారీచేసిన ఇడి అధికారులు

**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** భూలావాదేవీలకు సంబంధించిన కేసులో మనీలాండరింగ్ జరిగిందన్న ఆరోపణలపై శివసేన ఎంపి సంజయ్‌రౌత్‌ను అరెస్టుచేసిన ఇడి అధికారులు తాజాగా ఇపుడు ఆయన సతీమణి వర్షారౌత్‌ను విచారణకు హాజరు కావాలని సమన్లు పంపించారు. ఒక హౌసింగ్ ప్రాజెక్టులో మనీలాండరింగ్ జరిగిందన్న ఆరోపణలపై సంజయ్‌రౌత్‌ను ఇడి అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. అరెస్టు అనంతరం కోర్టుకు హాజరురచగా ఆయన్ను ఈనెల 8వ తేదీవరకూ ఇడి కస్టడీకి అనుమతించారు. అలాగే ఇదే కేసులో సంజయ్‌రౌత్ సతీమణి వర్షారౌత్‌పేరును కూడా దర్యాప్తు అధికారులు పదేపదే వెల్లడించినా ఇప్పటివరకూ ఆమెను విచారించలేదని తేలింది.

నాలుగు నెలలక్రితం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పాత్రాచాల్ హౌసింగ్ ప్రాజెక్టులో వెయ్యికోట్లం రూపాయల కుంభకోణం జరిగిందని, ముంబయిలోని గోరేగాంవ్‌లో ఈప్రాజెక్టు నడిచిందని అభియోగాలు నమోదు చేసింది. ఇందుకు సంబంధించి వర్షారౌత్‌కు సంబంధించిన 11 కోట్ల విలువైన ఆస్తులను సంజయ్‌రౌత్ అసోసియేట్లకు చెందిన మరో ఇద్దరు అనుయాయుల ఆస్తులను కూడా జప్తుచేసింది. దాదర్‌లో వర్షారౌత్‌కు ఉన్న ఫ్లాట్, ఆలిబాగ్‌లో ఉన్న ఎనిమిది ఫ్లాట్లు జప్తుచేసారు. వీటిని స్వప్న పట్కార్‌తో కలిసి ఆమె అధీనంలో ఉంచుకున్నారు. సంజయ్ రౌత్ సన్నిహితుడు సుజిత్ పాట్కర్ సతీమణి స్వప్న అని దర్యాప్తు అధికారులు తేల్చారు. ఆమె ఈకేసులో సాక్షిగా ఉన్నారు. గతనెలలోనే తనను రేప్‌చేసి చంపేస్తామని బెదిరిస్తున్నారని కూడా ఆమె వెల్లడించింది. అయితే సంజయ్‌రౌత్ వీటన్నింటినీ ఖండించారు. పాత్రాచాల్‌ప్రాజెక్టులో సంజయ్‌రైత్ కుటుంబానికి కోటి రూపాయల వరకూ అక్రమ సొమ్ములు అందాయని, ఈప్రాజెక్టు నిరాఘాటంగా సాగేందుకు ఈ ముడుపులు ముట్టచెప్పారని ఇడి నమోదుచేసింది. అయితే సంజయ్‌రౌత్ తాజాగా తనకు ఎలాంటి వెలుతురులేని గదిలో ఇడి అధికారులు ఉంచారని ఆరోపించారు. అయితే ఇడి అధికారులు మాత్రం తాము సంజయ్‌రౌత్‌ను ఎసి గదిలో ఉంచామని అందువల్లనే ఎలాంటి కిటికీ ఉండదని తెలిపారు. 60 ఏళ్ల సంజయ్‌రౌత్ రాజ్యసభ సభ్యుడు శివసేన అధినేత ఉద్ధవ్‌థాకరేకు అత్యంత సన్నిహితుడు.

ఇడి చర్యలు కేవలం రాజకీయ కక్షలతోనే నడుసున్నాయని బిజెపి ఆధ్వర్యంలోని కేంద్రం ఇడిని వాడుకుని ప్రత్యర్థులపై కక్ష తీర్చుకుంటున్నదని ఆరోపించారు.

# ఒక్కరోజులోనే 4.85 లక్షల కేసులు

## ప్రపంచంలో 58.56 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు - 64.28 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా,ఆగస్టు 4:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో ప్రపంచంలో 4.85 లక్షలకేసులు వెలుగులోకి వచ్చాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 75,129 మందికి కరోనాసోకి 825 మంది చనిపోతున్నారు. ప్రపంచదేశాల్లో గురువారం నాటికి 58.56 కోట్లమందికి వైరస్‌సోకి 64.28 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 55.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.30 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 21.66 కోట్లమందికి కరోనాసోకి 18.81 లక్షలమంది చనిపోయారు. మరో 9251 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.72 కోట్లవరకూ ఉంటే మరో 75.14 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.11కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.06 లక్షలమంది చనిపోయారు. మరో 9939 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 10.37 కోట్లవరకూ ఉన్నాయి. మరో 58.22 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.14 కోట్లమందికి కరోనాసోకి 14.49 లక్షలమంది చనిపోయారు. మరో 12,772 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 16.27 కోట్లవరకూ ఉంటే మరో 72.20 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.24కోట్లమందికి కరోనాసోకి 13.17 చనిపోయారు. మరో 10,565 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 5.97 కోట్లకుపైగా నమోదుకాగా మరో 14.21 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా కేసులునమోదుకాగా 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.17 కోట్లమందివరకూ కోలుకోగా మరో 5.70 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్ప దేశాల పరంగాచూస్తే మొత్తం 1.15 కోట్లమందికి కరోనాసోకి వారిలో 17,178 మంది చనిపోయారు. రికవరీలు 1.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.80 లక్షల మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. చిన్నదేశాల్లో నాలు గైదు దేశాలు మినహా మిగిలిన అన్నింటా ఐదునుంచి 95లక్షలవరకూ కేసులునమోదయ్యాయి.

## మోడీ, అమిత్‌షాలకు

# భయపడే ప్రశ్నేలేదు




పార్లమెంటు ఆవరణలో ఎంపి రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** ప్రధాని నరేంద్రమోడీకి భయపడేది లేదని, నేషనల్ హెరాల్డ్‌కేసులో ఇడి అధికారుల చర్యలకు జడిసి వెనుకంజవేసే ప్రశ్నేలేదని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. ఇడిఅధికారులు ముందురోజు హెరాల్డ్ హౌస్‌లో ఉన్న యంగ్ ఇండియన్ కార్యాలయాన్ని సీల్‌చేయడం, పార్టీ కార్యాలయం, రాహుల్,సోనియాల నివాసాలముందు పోలీసులు పెద్ద ఎత్తున మొహరించిన సంఘటనలపై రాహుల్ పార్లమెంటు ఆవరణలో మీడియాతోమాట్లాడారు. ఈచర్యలు కేవలం భయభ్రాంతులకు గురిచేసేందుకేనని, ఇలాంటి చర్యలకు భయపడేదిలేదని, అలా అని నరేంద్రమోడీ అంటేఎలాంటి భయంలేదని చివరి వరకూ పోరాడతానని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధీనంలోని నేషనల్ హెరాల్డ్ కార్యాలయం యంగ్ ఇండియాను ఇడి సీల్‌చేసిన తర్వాత మొట్టమొదటిసారిగా ఆయన మీడియా ముందుకువచ్చారు. వారేంచేయదలుచుకున్నారో చేసుకోవచ్చు. అదేమి పెద్ద చర్చకాదు. దేశసుస్థిరత, ప్రజాస్వామ్యపరిరక్షణకు మా కృషి కొనసాగుతూనే ఉంటుంది. శాంతిసామరస్య వాతావరణం ఏర్పాటుకే మా పోరాటం ఉంటుందని, తమకు వ్యతిరేకంగా ఏంచేయాలనుకున్నా చేసుకోనివ్వండి అంటూ ఆయన స్పష్టంచేసారు. వాస్తవాలకు సంకెళ్లు అడ్డంకులు వేయలేమని మీకిష్టం అయింది చేసుకోండి. నేనేమీ ప్రధానికి భయపడను. దేశశ్రేయస్సు కోసమే నేను పనిచేస్తా అని రాహుల్ ప్రకటించారు. ఒత్తిడి పెంచడంద్వారా తమను మౌనంగా ఉంచాలని చూస్తోందని, తమ వాణి వినిపిస్తూనే ఉంటామని, నరేంద్రమోడీ, అమిత్‌షాలకు వ్యతిరేకంగా తాము పనిచేస్తామని ప్రజాస్వామ్యవ్యతిరేక చర్యలను ఎండగడుతూనే ఉంటామని ఆయన అన్నారు. చట్టంనుంచి తప్పించుకోలేరన్న బిజెపి ప్రశ్నలపై ఆయన స్పందిస్తూ ఎవరు పరారయ్యారని, తామెప్పుడూ సిద్ధంగానే ఉన్నామని, చర్చించాలి రమ్మంటే వారే పరారవుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌పార్టీసభ్యులు ఉభయసభల్లోను ఇడి చర్యలపై ప్రశ్నలు లేవనెత్తారు. కొందరుసభ్యులు వాయిదా తీర్మానం నోటీసులు కూడా ఇచ్చారు. అయితే వీటిని ఛైర్మన్ అనుమతించలేదు.

## నామినేటెడ్ రాజ్యసభ ఎంపిల హాజరు కూడా తక్కువే!

**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** రాజ్యసభకు నామినేట్ అయిన ఎంపిల్లో హాజరు కూడా అంతంతమాత్రంగానే ఉన్నట్లు తేలింది. గతనెలలోనే రాష్ట్రపతి ప్రముఖులను రాజ్యసభకు నామినేట్‌చేసారు. వారిలో పిటి ఉష, ఇళయరాజా, వీరేంద్ర హెగ్గడే, వి.విజయేంద్రప్రసాద్‌లు కూడా ఉన్నారు. సాహిత్యం, సైన్స్, కళలు, సామాజికసేవల్లో విస్తృతంగా పనిచేసిన వారి సేవలను గుర్తించి వారిని ఎంపిలుగా నామినేట్‌చేస్తారు. ఈసారి దక్షిణభారత్‌కు మోడీ ప్రాధాన్యతనిచ్చి నలుగురిని నామినేట్‌చేసిన సంగతి తెలిసిందే. వీరితోపాటు మొత్తం రాజ్యసభకు నామినేట్ అయిన సభ్యుల హాజరును చూస్తే జాతీయ సగటుకంటే తక్కువగా ఉంది. అఈందరు రాజ్యసభ సభ్యుల హాజరు 2009రనుంచి 79శాతంగా ఉంది. వీరిలో 20 నామినేటెడ్ రాజ్యసభ సభ్యుల హాజరుచూస్తే 79శాతంకంటే తక్కువగానే ఉంది. నటి రేఖ ఐదుశాతం, క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ఎనిమిదిశాతం, మాజీ ఛీఫ్‌జస్టిస్ రంజన్‌గగోయ్ 25శాతంమాత్రమే హాజరయ్యారు. ఆరుగురు నామినేట్ అయిన ఎంపిలు 50శాతం కంటే తక్కువ హాజరు ఉన్నట్లు రాజ్యసభ సచివాలయ గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి.

# బిజెపి తీర్థం పుచ్చుకున్న బిష్ణోయ్ దంపతులు




**ఛండీఘర్,ఆగస్టు 4:** హర్యానా కాంగ్రెస్‌నేత కుల్‌దీప్ బిష్ణోయ్ ఆయన సతీమణి రేణుకా బిష్ణోయ్‌లు భారతీయ జనతాపార్టీలో చేరారు. ఢిల్లీలో ఆయన కేంద్ర మంత్రి షెకావత్, హర్యానా సిఎం మనోహర్‌లాల్ ఖట్టర్‌ల సమక్షంలో బిజెపి సభ్యత్వం తీసుకున్నారు. హర్యానా అసెంబ్లీలో ఎమ్మెల్యేగాను, పార్టీ సభ్యత్వానికి కూడా ఆయన రాజీనామాచేసారు. నాలుపర్యాయాలు కాంగ్రెస్ ఎమ్మెల్యేగాను, రెండుపర్యాయాలు ఎంపిగాను బిష్ణోయ్ పనిచేసారు. భారతదేశ అత్యుత్తమ ప్రధానుల్లో నరేంద్రమోడీ ఒకరని ఆయన కొనియాడారు. ముఖ్యమంత్రిగా మనోహర్‌లాల్‌ఖట్టర్ తన ఎనిమిదేళ్ల కాలంలో ఎలాంటి మచ్చలేనిముఖ్యమంత్రిగా కొనసాగారని అన్నారు. ఇటీవలి రాజ్యసభ ఎన్నికల్లో బిజెపికి ఓటువేసారని కాంగ్రెస్ పార్టీ ఆయనపై వేటు వేయడంతో బిష్ణోయ్ తన వైఖరిని మార్చుకుని బిజెపికి మారారని తెలుస్తోంది. ఆయనతో బిజెపిలో చేరిన రేణుక కూడా మాజీ ఎమ్మెల్యే. ఎప్పటినుంచో బిజెపిలో చేరాలని భావిస్తున్నానని, కాంగ్రెస్‌పార్టీకి గడ్డురోజులేనని ఇకరానున్న కాలంలో మనుగడ కష్టం అవుతుందని అందువల్లనే తన మనుగడ రాజకీయ భవిష్యత్తు దృష్ట్యా తాను బిజెపిలో చేరాలని భావించినట్లు తెలిపారు. బిష్ణోయ్ ఒకప్పుడు హర్యానా మాజీ సిఎం స్థాపించిన హర్యానా జన్‌హిత్‌పార్టీని కూడా పర్యవేక్షించారు. రాష్ట్రముఖ్యమంత్రి భజన్‌లాల్ బిష్ణోయ్‌తండ్రి. మూడేళ్లపాటు బిజెపితో పొత్తులు నడిచాయి. ఆ తర్వాత 2014అసెంబ్లీ ఎన్నికలకుముందు వాటిని రద్దుచేసుకున్నారు. రాజస్థాన్‌లోని బిష్ణోయ్ కులస్తుల్లో కుల్‌దీప్‌కు మంచి పట్టు ఉంది.

## జూబ్లీహిల్స్ గ్యాంగ్‌రేప్ ఘటన
# నిందితులందరు బెయిలుపై విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన జూబ్లీహిల్స్ అమ్నీషియా పబ్ వద్ద జరిగిన రొమేనియా మైనర్ బాలిక గ్యాంగ్ రేప్ ఘటన లో అందరు నిందితులు బెయిలుపై విడుదలయ్యారు. గత మే నెల 28వ తేదీన జరిగిన ఈ ఘటన రాజకీయంగా కూడా దుమారం రేపడం తెలిసిందే. ఒక దశలో ప లు రాజకీయ పార్టీల నాయకులు జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌ను ముట్టడించడం విదితమే. ఈ నేపథ్యంలో ఈ దారుణ ఘటనలో నిందితులుగా వున్న నలుగురు మైనర్ల తో పాటు సాదుద్దీన్ అనే యువకుడిని జూన్ మొదటి వారంలో పోలీసులు అరెస్టు చేయడం విదితమే. దీని తరువాత నలుగురు మైనర్లను జువైనల్ హోంకు, సాదుద్దీన్ ను చంచల్‌గూడ జైలుకు తరలించారు. నలుగురు మైనర్లలో ఒకడు ఎంఎల్ఎ తనయుడు, ఇంకో బాలుడు వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ కుమారుడు, ఇంకో బాలుడు సంగారెడ్డి జిల్లా కౌన్సిలర్ కుమారుడు, ఇంకో మైనర్ ఎంఎల్ఎ మనవడు కావడం గమనార్హం, వీరందరు వారం రోజుల క్రితం బెయిలుపై విడుదలయ్యారు. తాజాగా సాదుద్దీన్ బుధవా రం నాడు బెయిలుపై విడుదలయ్యాడు. దీంతో ఈ కేసులో నిందితులందరికి బెయిలు లభించినట్లయ్యింది. మరోవైపు నిందితుల బెయిలు రద్దు చేయించేందుకు పోలీసు అధికారులు కోర్టులో పిటిషన్ వేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ కేసులో ఇప్పటికే చార్జిషీటు దాఖలు చేసిన పోలీసులు మైనర్లను మేజర్లుగా పరిగణించాలని కోరడం తెలిసిందే.



# రాష్ట్రంలో తగ్గిన బాల్యవివాహాలు

### సాంఘిక సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీముబారక్‌తో రాష్ట్రంలో బాల్య వివాహాలు తగ్గాయని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కె ఈశ్వర్ అన్నారు. నార్సింగ్ ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం పిల్లల మాసపత్రిక తుంబిని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు చదువు కుంటే కుటుంబంతో పాటు, దేశం బాగుపడుతుందన్నారు. అందరికీ ఉచిత విద్య అందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ గురుకులాలను ఏర్పాటు చేశారని చెప్పారు. మారుమూల గ్రామాల్లోని బాలబాలికలకు ఇంగ్లీషులో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని చెప్పారు. మహనీయుల జీవిత చరిత్రలు, విజయగాధలు, నీతి కథలు, పెయింటింగ్స్, కార్టూన్స్‌తో కూడిన తుంబి మాసపత్రిక గురుకుల విద్యార్థులకు తీసుకు వస్తే మంచిదన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సి న గురుతర బాధ్యత ఈ తుంబిని గుర్తు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి రోనాల్డ్ రోస్, డైరక్టర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్‌పోర్టులో నిషేధిత సిగరెట్లు, ప్రొటీన్ పౌడర్ స్వాధీనం

**శంషాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం తెల్లవారుజామున కస్టమ్స్ అధికారులు దాదాపు మూడు లక్షల రూపాయల విలువైన నిషేధిత సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు.దీనితో పాటు 150 బాటిల్స్ ప్రోటీన్ పౌడర్‌ను అక్రమంగా తరలిస్తుండగా దానిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.14మంది ప్రోటిన్ ఫౌడర్‌ను తరలించడానికి ప్రయత్నించగా అధికారులు వారిని అదుపులోకి తీసుకున్నారు.పట్టుబడిన ప్రోటీన్ పౌడర్ విలువ కోటి 15లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు.నిషేధిత సిగరెట్లను స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# తల్లి పాలల్లో వ్యాధి నిరోధకశక్తి

### మహిళా సంక్షేమ శాఖ జెడి లక్ష్మీదేవి

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** తల్లి పాలల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తుందని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరక్టర్ కెఆఎస్ లక్ష్మీదేవి అన్నారు. అంతేకాకుండా తల్లి పాలలో వ్యాధి నిరోధకశక్తి ఉందని తద్వారా పిల్లలు వ్యాధుల బారిన పడకుండా కాపాడుతుందని చెప్పారు. హైదరాబాద్‌లోని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలో గురువారం తల్లి పాల వారోత్సవాల సందర్భంగా జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ నెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకూ వారం రోజుల పాటు ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను తెలంగాణలో జరుపుతున్నామన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో గల గర్భిణీ స్త్రీలకు తల్లి పాల వలన కలిగే ప్రయోజనాలు, ఆవశ్యకతను తెలియచేయుటకు అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. బిడ్డ పుట్టగానే తల్లి పాలు తాగించాలని, ఇందువల్ల వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ రమేష్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరక్టర్ పద్మజ, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# నేడు కాంగ్రెస్ చలో రాజ్‌భవన్

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** దేశంలో తీవ్రమైన ఆర్థిక మాంద్యం, అడ్డగోలుగా పెరిగిన నిత్యావసర వస్తువులు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపు, జిఎస్‌టి పెంపు, నిరుద్యోగం, అగ్నిపథ్, రాష్ట్రంలో వరదలు తదితర అంశాలపై ఏఐసిసి పిలుపు మేరకు శుక్రవారం ఛలో రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. గ్రేటర్ పరిధిలోని కార్యకర్తలు, నాయకులు ఉదయం 10గంటలకు ఇందిరాపార్కు ధర్నాచౌక్ ప్రదర్శనకు రావాలన్నారు. భారీగా కాంగ్రెస్ శ్రేణుల తరలి వచ్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఉద్యమించాలన్నారు. అదేవిధంగా అన్ని జిల్లా, నియోజకవర్గ కేంద్రాలలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక చర్యలను ఖండించాలని మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు.

# ఒకే ఇంట్లో ముగ్గురి ఆత్మహత్య

### సంగారెడ్డి జిల్లా బానూర్‌లో ఘటన

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం బానూర్ గ్రామంలో ముగ్గురు ఆత్మహత్యకు పాల్పడడం జిల్లాలో సంచలనం కలిగించింది. బతుకు తెరువు కోసం పుట్టి పెరిగిన గ్రామాన్ని వదిలేసి, వలస వచ్చిన చోట మూడు ప్రాణాలు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాయి. దీనికి సంబంధించిన వివరాలు పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. పటాన్‌చెరు మండలం భానూర్‌లో ఒకే ఇంట్లో ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి వసుదేవ్ (27), రేఖ (28), సోనమ్ (2) ముగ్గురు ఇంట్లో ఒకటే తాడుకు ఉరివేసుకొని బలన్మరణానికి పాల్పడ్డారు. ఇక్కడికి వీరు వలస కూలీలుగా వచ్చి గత కొద్దికాలంగా బానూర్‌లోని గ్రానైట్ పనులు చేసుకునే వారని పోలీసులు గుర్తించారు. తల్లి, కూతురుతోపాటు సమీపబంధువు అయిన మరో వ్యక్తి కలిసి ఆత్మహత్య చేసుకోవడంతో పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఇవి ఆత్మ హ్యాతలా, హత్యనా అని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుల బంధువుల ఫిర్యాదుతో స్థానిక బిడిఎల్ బానూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# డిజిపి సేవలు మరో రూపంలో వాడుకుంటాం

## ముఖ్యమంత్రి కెసిఆర్ వెల్లడి
## మహేందర్‌రెడ్డి పదవీవిరమణ తరువాత సలహాదారుగా నియమించేందుకు సర్కారు నిర్ణయం?

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** నగరంలోని బంజారా హిల్స్‌లో కొత్తగా నిర్మించిన పోలీసు కమాండ్ కంట్రోల్‌ను సిఎం కెసిఆర్ గురువారం ప్రారంభించిన సంద ర్భంగా డిజిపి మహేందర్ రెడ్డిని పొగడ్తలతో ముంచెత్తారు. కమాండ్ కంట్రోల్ నిర్మాణంలో డిజిపి పాత్ర మరువలేనిదని, సాంకేతిక అంశాలలో ఆయనకు అపారమైన ప ట్టువుందని సిఎం కొనియాడారు. వచ్చే డిసెంబర్ నెలలో డిజిపి పదవీ విరమణ చేస్తున్నారని, అయితే అంతమాత్రాన ఆయన సేవలను తాము వదులుకోబోమని, మరో రూపంలో వాడుకుంటామని సిఎం కెసిఆర్ ఈ సందర్భంగా చెప్పడంతో సభికులు చప్పట్లతో సంతోషం వ్యక్తం చేశారు.



డిజిపి మహేందర్ రెడ్డి పదవీ విరమణ చేసిన త రువాత ఆయనను రాష్ట్ర ప్రభుత్వం సైబర్ నేరాల నియంత్రణ, సాంకేతిక అంశాలకు సంబంధించి సలహాదారుడిగా నియమించనుందని కొద్ది రోజులుగా వార్తలు వస్తునా ్నయి. ఇప్పుడు సిఎం కెసిఆర్ స్వయంగా డిజిపి సేవలను తాము మరో రూపంలో వాడుకుంటామని చెప్పడంతో మహేందర్ రెడ్డి పదవీ విరమణ చేసిన తరువాత సలహాదారుగా నియమించడం ఖాయంగా కనిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విశ్రాంత డిజి స్థాయి అధికారులు ఇద్దరిని సలహాదారులుగా నియమించడం తెలిసిందే. ఇం దులో విశ్రాంత ఎసిబి డిజి అబ్దుల్ ఖయ్యూం ఖాన్ మైనారిటీ సంక్షేమ విభాగానికి సంబంధించి సలహాదారుగా వుండగా తెలంగాణ రాష్ట్ర మొదటి డిజిగా పనిచేసిన వి శ్రాంత డిజిపి అనురాగ్ శర్మ హోం శాఖకు సంబంధించిన సలహాదారుగా వున్నారు. ప్రస్తుత డిజిపి మహేందర్ రెడ్డి పదవీ విరమణ చేశాక ఆయనను కూడా సలహాదారుగా నియమిస్తే ఈ సంఖ్య మూడుకు చేరుతుంది.

## స్వాతంత్ర్య వజ్రోత్సవ ద్విసప్తాహంలో భాగంగా
## 9 నుంచి 21 వరకు రవీంద్రభారతిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ద్విసప్తాహంలో భాగంగా ఈనెల 9 నుంచి 21 వరకు జాతీయోద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించే కార్యక్రమాలను ప్రదర్శించనున్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రోజువారీ ప్రతిపాదిత కార్యక్రమాల షెడ్యూల్‌ను ఉత్సవాల కమిటీ చైర్మన్, ఎంపి కేశవరావు గురువారం విడుదల చేశారు. ఇందులో భాగంగా ఈనెల 9న వందేమాతరం 75 మంది మందితో పేరిణి నృత్య ప్రదర్శనతో ప్రారంభమై 21న పి.సుశీల, ఎస్పి శైలజ సారథ్యంలో సినీ దేశభక్తి గీతాల ఆలాపనతో ముగుస్తాయి. మధ్యలో స్వాతంత్ర్య స్ఫూర్తి వజ్రోత్సవ దీప్తి అంశంపై కవి సమ్మేళనం, దేశంలోని వివిధ నృత్య కళల సమాహారం భిన్నత్వంలో ఏకత్వం భారతీయ కళా వైభవం కార్యక్రమాలు ప్రదర్శితం కానున్నాయి.

# విద్యార్థుల్లో దేశభక్తిని పెంచేలా కార్యక్రమాలు ఉండాలి

## స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలు
## 15 రోజులపాటు విద్యాసంస్థల్లో నిర్వహించాలి
## విద్యాశాఖ అధికారులకు మంత్రి సబిత ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** విద్యార్థుల్లోన దేశభక్తిని పెంపొందించడానికి విద్యాశాఖ తరపున ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నామని విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో 15 రోజులపాటు పండుగ వాతావరణం నెలకొనేలా చూడాలని అధికారును మంత్రి ఆదేశించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం కార్యక్రమం సందర్భంగా గురువారం మంత్రి తన కార్యాలయం నుంచి జిలాలన విద్యాశాఖా ధికారులు(డీఈవో), జిల్లా ఇంటర్ విద్యాధికారులు (డీఐఈవో)తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కళాశాల విద్య కమిషనర్ నవీన్ మిట్టల్, ఇంటర్ విద్య కమిషనర్ సయ్యద్ ఉమర్ జలీల్, పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన తదితరులు పాల్గొన్నారు. స్వేచ్ఛా భారతావని కోసం అశువులు బాసిన ఎంతో మంద త్యాగధనుల చరిత్రను గుర్తు చేస్తూనే నేటితరం యువతలో దేశభక్తిని పెంపొందించేలా కార్యక్రమాలను నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో పాల్గొన్న పోరాటయోధులను స్మరిస్తూనే వారి త్యాగాలను నేటి యువతకు తెలిసేలా చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో 15 రోజులపాటు పండుగ వాతావరణం నెలకొనేలా చూడాలని అధికారులకు మంత్రి సూచించారు. స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో ఆగస్టు 8 నుంచి 22 వరకు వివిధ కార్యక్రమాలను చేపట్టనున్నట్టు మంత్రి తెలిపారు. విద్యార్థులతోపాటు ఉద్యోగులు, ఉన్నతాధికారులు ఈ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన పోరాటాలు, జరిగిన త్యాగాలు, నాటి జాతీయ నాయకులు, అమరుల వివరాలు నేటి తరానికి తెలిసేలా వక్తృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలు, జాతీయ భావాలను రగిలించే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్, డిగ్రీ, పీజీ కాలేజీలు విశ్వవిద్యాలయాలు సహ గురుకులాల్లో 15 రోజులపాటు కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు తెలిపారు. విద్యార్థులోన దేశభక్తిని పెంపొందించేందుకు గాంధీ సినిమాను చూసే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని మంత్రి తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఆగస్టు 10వ తేదిన వజ్రోత్సవ వన మహోత్సవాన్ని నిర్వహించి ప్రతి విద్యా సంస్థలో కనీసం 75 మొక్కలను నాటాలని కోరారు. జిల్లా విద్యా శాఖాధికారులు, జిల్లా ఇంటర్ విద్యాధికారులు, యూనివర్సిటీల వైస్‌ఛాన్సలర్లు ప్రణాళికాబద్ధంగా కృషి చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.



# ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తున్న ముఖ్యమంత్రి

- బాసర ట్రిపుల్ఐటీకి పూర్తిస్థాయి విసి, డైరెక్టర్‌ను నియమించాలి
- సోషల్ డెమోక్రటిక్ ఫోరం కన్వీనర్, మాజీ ఐఏఎస్ అధికారి అకునూరి మురళి




**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తున్నారని సోషల్ డెమోక్రటిక్ ఫోరం కన్వీనర్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి అకునూరి మురళి విమర్శించారు. ఈ మేరకు గురువారం బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్య లపై సోషల్ డెమోక్రటిక్ ఫోరం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద పిల్ల విద్యకోసం ప్రభుత్వం బడ్జెట్ నుంచి నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. విద్యార్థుల కనీస అవసరాలకు డబ్బులు ఇవ్వడం లేదన్నారు. సిఎం కెసిఆర్ పేదల సమస్యలను పట్టించుకోడం లేదని బాసర ట్రిపుల్ ఐటీలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామని రెండు నెలల క్రితమే హామీ ఇచ్చిందన్నారు. కానీ తీరా చూస్తే ఒక్క సంవత్సరానికి విసి డిప్యుటేషన్ ఇచ్చారని విసిఏడాదిలో ఏం చేయగలరని నిలదీశారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సపోర్టు చేయకుంటే ఆయన మాత్రం ఏం చేయగలరని మండిపడ్డారు. బాసర ట్రిపుల్ఐటికి పూర్తి స్థాయి విసి, డైరెక్టర్‌ను ఇవ్వాలని, రాష్ట్ర బడ్జెట్ నుంచి 100కోట్లు బడ్జెట్ కేటాయించాలన్నారు. అయితే అవి బడ్జెట్ పుస్తకాల్లో రాసుకోవడానికి కాకుండా పూర్తి బడ్జెట్ రిలీజ్ చేయాలని అన్నారు. అలాగే ప్రతి 30మంది విద్యార్థులకు ఒక ఫ్యాకల్టీ మెంబర్ ఉండాలని అకునూరి మురళీ డిమాండ్ చేశారు. కోకన్వీనర్ గడ్డం ఝాన్సీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హెచ్‌సియు ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ఎన్ఐటి ప్రొఫెసర్ రమా, కాంగ్రెస్ నేత దాసోజు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీగా పడిపోయిన ఉల్లి ధర

## 16 నుండి సరఫరా నిలిపివేయనున్న మహారాష్ట్ర రైతు సంఘం

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఉల్లి ధరలు భారీగా పడిపోయాయి. దీంతో తమకు నష్టాలు వస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశీయ మార్కెట్‌లో ఉల్లి ధర తగ్గుముఖం పట్టడంలో ఉల్లి పండించే రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉల్లి గత నెలలో ధరలు సుమారు 19 శాతం తగ్గాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఉల్లి ధర సుమారు 32 శాతం తగ్గినట్లు మార్కెట్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. మహారాష్ట్రలోని లాసల్‌గావ్ మండిలో కిలో ధర దాదాపు 11 రూపాయలకు పడిపోయింది.

మహారాష్ట్రలో ఉల్లి రైతుల సంఘం సగటున కిలోకు 25 రూపాయల ధర ఇవ్వాలని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తోంది. ధర రాకపోతే ఆగస్టు 16వ తేదీ నుండి మార్కెట్‌లోకి ఉల్లి సరఫరాను నిలిపివేస్తామని రైతు సంఘం హెచ్చరిస్తోంది. తెలంగాణకు ప్రధానంగా హైదరాబాద్ మార్కెట్‌కు మహారాష్ట్ర నుండి అధికంగా ఉల్లి వస్తుంది. ఉల్లి సరఫరాను నిలిపివేస్తే తెలంగాణలో మరల వాటి ధరలు పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మరోపక్క ఈ ఏడాది దేశంలోనే ఉల్లి రికార్డు స్థాయిలో ఉత్పత్తికావడం, మండీల్లో సరఫరా ఎక్కువగా ఉండడంతో రైతులు కోరుకున్న ధరలు లభించడం లేదు. కేంద్ర మార్కెటింగ్ మంత్రిత్వ శాఖ అధికారుల లెక్కల వివరాల ప్రకారం ఈ ఏడాది దేశంలో 317 లక్షల టన్నులకు పైగా ఉల్లి దిగుబడి వచ్చినట్లు అంచనా వేస్తోంది. ఇది గత సంవత్సరం కంటే సుమారు 51 లక్షల టన్నులు అధికం కావడం విశేషం. దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు, నిత్యావసర సరుకుల ధరలూ మండిపోతున్నాయి. అయితే ఇటీవల ఉల్లి ధరలు కూడా కోయకుండానే వినియోగదా రులకు కన్నీళ్లు పెట్టించింది. విపరీతంగా ధర పెరగడంతో సామాన్యుడు సైతం ఉల్లి కొనాలంటే వెనుకంజ చేశారు. అయితే ఇప్పుడు ఉల్లి ధర పడిపోవడంతో హైదరాబాద్‌కు మహారాష్ట్ర నుండి వచ్చే ఉల్లి ధరలు కూడా తగ్గాయి. హైదరాబాద్‌లో కిలో 15 రూపాయల నుండి 18 రూపాయల వరకూ ధరల్లో తగ్గుదల చోటు చేసుకుంది.

# డివిజనల్ అకౌంట్స్‌ఆఫీసర్ పోస్టులకు నోటిఫికేషన్

## 17 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం
## 53 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసిన టిఎస్‌పిఎస్

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని నిరుద్యోగులకు మరో శుభవార్త. తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ద్వారా మరో నోటిఫికేషన్ వెలువడింది. డైరక్టర్ ఆఫ్ వర్క్స్ అకౌంట్స్‌లో 53 పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్‌సీ గురువారం నోటిఫికేషన్ నంబర్ 08-2022ను జారీ చేసింది. డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్(వర్క్స్) గ్రేడ్-2 పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీ చేసినట్టు కమిషన్ కార్యదర్శి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థుల నుంచి ఈ నెల 17 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నట్టు తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సెప్టెంబర్ 6 వరకు స్వీకరించనున్నట్టు తెలిపారు. పూర్తి వివరాలకు కమిషన్ వెబ్‌సైట్‌లో చూడాలని సూచించారు.

**ఎంవిఐ ఆన్‌లైన్ దరఖాస్తులు వాయిదా**

**తేదీలను తరువాత ప్రకటిస్తామన్న టిఎస్‌పిఎస్‌సి**

రవాణా శాఖలో ఏఎంవిఐ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసిన తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణను వాయిదా వేసింది. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించడానికి టెక్నికల్ సమస్యలు తలెత్తడంతో దరఖాస్తుల స్వీకరణను వాయిదా వేసినట్టు కమిషన్ కార్యదర్శి ప్రకటించారు. దరఖాస్తులను ఎప్పటి నుంచి స్వీకరిస్తారనేది తరువాత ప్రకటిస్తామని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణలో మరిన్ని పర్యాటక కేంద్రాల గుర్తింపు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరిన్ని పర్యాటక కేంద్రాల గుర్తింపునకు టూరిజం శాఖ చర్యలు చేపట్టింది. చారిత్రక, వారసత్వ సంపద కలిగిన ప్రాంతాలను గుర్తించి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన పర్యాటక ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే కాళేశ్వరరం ప్రాజెక్టుతో పాటు రంగనాయక్ సాగర్, మల్లన్నసాగర్, కరివేన, ఉద్దండపూర్ రిజర్వాయర్ల పరిసరాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేశారు. అలాగే, దేశంలో అతిపెద్ద ఎకో టూరిజం పార్క్, కేసీఆర్ ఎకో పార్క్‌ను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేశారు. తాజాగా, రాష్ట్రంలో ఉన్న జలపాతాలను గుర్తించి వాటిని సైతం పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని పర్యాటక శాఖ భావిస్తున్నది.


# నేడు మునుగోడు కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల సమావేశం

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్రం కాంగ్రెస్ నాయకత్వం మీకు అండగా, తోడుగా ఉంది, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ సాక్షిగా మళ్లీ మునుగోడులో కాంగ్రెస్ జెండా ఎగరవేద్దాంటూ శుక్రవారం మునుగోడులో కాంగ్రెస్ నేతల ముఖ్య నేతల సమావేశం నిర్వహించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా ముఖ్యనాయకుల సమక్షంలో మునుగోడు ముఖ్యకార్యకర్తల సమావేశం చండూరులోని జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో సమావేశం నిర్వహించనున్నారు.

# విద్యుత్ బిల్లును ఆపకపోతే దేశవ్యాప్తంగా సమ్మె చేస్తాం

### 10న అన్ని జిల్లా కేంద్రాలు, జనరేటింగ్ స్టేషన్లలో నిరసన కార్యక్రమాలు
### తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ జెఎసి

**హైదరాబాద్, ఆగస్టు 4,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సవరణబిల్లు 2022ను ఆపకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ హెచ్చరించారు. ఈమేరకు గురువారం చైర్మన్ సాయిబాబు, కన్వీనర్ రత్నాకర్‌రావు ఆధ్వర్యంలో మింట్‌కాంపౌండ్‌లోని 1104 యూనియన్ కార్యాలయంలో జేఏసీ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ట్రాన్స్‌కో,జెన్‌కో సిఎండీ ప్రభాకర్ రావుకు వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్,ఇంజనీర్స్ (ఎన్‌సిసిఓఈఈఈ)పిలుపుమేరకు ఈనెల 10 తేదీన తెలంగాణ విద్యుత్ ఉద్యోగులందరూ జిల్లా కేంద్రాల్లో, జెనరేటింగ్ స్టేషన్లలో నిరసన కార్యక్ర మాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక ,ఉద్యోగ వ్యతిరేక వినియోగదారులకు, రాష్ట్ర ప్రభుత్వాల్ని నిర్వీర్యం చేసేవిధంగా ఈ పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని చూస్తున్న కేంద్రప్రభుత్వ ప్రయ త్నాల్ని ఆపాలన్నారు. ఒకవేళ కేంద్రం తమ డిమాండ్‌ను పట్టించు కోకుండా పార్లమెంట్‌లో బిల్లుపెడితే అదే రోజునుంచి సమ్మెకు దిగుతామని హెచ్చరిం చారు. కార్యక్రమంలో జేఏసీ నేతలు నరసింహులు, సదానందం, వేణుగోపాల్, వెంకటనారాయణరెడ్డి, నాగరాజు, కుమారస్వామి, ఈశ్వర్‌గౌడ్, నగేష్, బస్వ రాజు, శ్రీనివాస్, జనార్ధన్‌రెడ్డి, తులసి నాగరాణి తదితరులు పాల్గొన్నారు.



సిఎండి ప్రభాకర్‌రావుకు వినతిపత్రం ఇస్తున్న జెఎసి నేతలు సాయిబాబు, రత్నాకర్‌రావు తదితరులు

## ప్రజలకు గవర్నర్ తమిళిసై శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 4:** వరలక్ష్మీ వ్రతం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు గవర్నర్ తమిళిసై శుభాకాంక్షలు తెలిపారు. 'వరలక్ష్మీ వ్రతం' వరాలను ఇచ్చే లక్ష్మీదేవికి అంకితం చేయబడిందని ఆమె చెప్పారు. వివాహిత స్త్రీలు కుటుంబ సభ్యుల శ్రేయస్సు సంతానం కోసం ఈ వ్రతాన్ని ఆచరిస్తారని తెలిపారు. వరలక్ష్మీ వ్రతం రోజు లక్ష్మీదేవిని ప్రార్థించడం, సంపద, భూమి, విద్య, ప్రేమ, కీర్తి, ఆనందం, శాంతి, బలం వంటి అష్ట దేవతలను పూజించడంతో సమానమని చెబుతారని తమిళిసై పేర్కొన్నారు.



## ఒక్క రోజులో 19వేలు దాటిన కరోనా కేసులు

### మరో 53 మంది మృతి

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** ప్రపంచదేశాలతోపాటే భారత్‌లోకూడా కేసులు తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 19,893 మందికి కరోనాసోకి 53 మంది చనిపోయారు. రికవరీలు కూడా ఒక్కరోజులోనే 20,419వరకూ ఉన్నాయి. క్రియాశీలకేసులు కూడా 579 వరకూ తగ్గాయి. దీనితో దేశంలో మొత్తం బాధితులు 4,40,87,037కి చేరుకోగా క్రియాశీలకేసులు 1,36,478కి చేరాయి. రికవరీలు 4,34,24,209కి చేరుకోగా 5,26,530కి మృతులసంఖ్య పెరిగింది. ఇక వివిధ రాష్ట్రాలవారీగా చూస్తే మహారాష్ట్రలో 1932మందికిసోకి ఏడుగురుచనిపోగా కేరళలో 1449మందికిసోకి 16 మంది చనిపోయారు. కర్ణాటకలో 2136 మందికిసోకి ఇద్దరుచనిపోగా తమిళనాడులో 1288 మందికి సోకి ఒకరు చనిపోయారు. ఆంధ్రప్రదేశ్‌లో 259, ఉత్తరప్రదేశ్‌లో 786, పశ్చిమబెంగాల్‌లో 911,ఢిల్లీలో ఒకేసారి 2073మందికిసోకి ఐదుగురుచనిపోయారు. రాజస్థాన్‌లో 343,గుజరాత్‌లో 1059, ఛత్తీస్‌ఘర్‌లో 501, మధ్యప్రదేశ్‌లో 226, హర్యానాలో 978, బీహార్‌లో 167, తెలంగాణలో 992, పంజాబ్‌లో 484, అస్సాంలో 935,జమ్ముకాశ్మీర్‌లో 739, ఉత్తరాఖండ్‌లో 309, జార్ఖండ్‌లో 122,హిమాచల్‌ప్రదేశ్‌లో 965, గోవాలో 146, మిజోరామ్‌లో 405, పుదుచ్చేరిలో 146, త్రిపురలో 117, మేఘాలయలో 101మందికి కరోనాసోకినట్లు తేలింది. ఇక దేశంలోక్రియాశీలకేసులు మొత్తం కేసుల సంఖ్యలో 0.31 శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.50శాతంగా ఉంటే మరణాలరేటు 1.20శాతంగా నమోదయింది. రోజువారీ పాజిటివిటీ రేటు 4.94శాతంగా ఉంటే వారం ప్రాతిపదికనచూస్తే 4.64శాతంగా ఉంది. ఇప్పటివరకూ దేశవ్యాప్తంగా 205.22 కోట్ల టీకాడోసులు వేసినట్లు తేలింది.

## లైంగిక దాడులకు పాల్పడిన టీచర్‌కు

### 79 యేళ్ల కఠిన శిక్ష, 2.5 లక్షల జరిమానా



**తిరువనంతపురం, ఆగస్టు 4:** ఉపాధ్యాయవృత్తిలో కొనసాగుతున్న ఓ టీచర్ విలువలు మరిచి విద్యార్థినులపై లైంగిక దాడులకు పాల్పడ్డాడు. ఈ మేరకు అభియోగాలు నిర్ధారణ కావడంతో కేరళలోని తాలిపరంబ ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టు నిందితుడు పిఇ గోవిందన్‌నంబూద్రి(50)కి 79 ఏళ్ల కఠిన కారాగార జైలుశిక్ష విధిస్తున్నట్లు తీర్పు ప్రకటించింది. అలాగే రూ.2.7 లక్షలజరిమానా కూడా చెల్లించాలని జిల్లా ముఖ్యన్యాయమూర్తి ఆదేశాలు జారీచేసారు. కన్నూరులోని ప్రాథమిక పాఠశాలలో 4,5 తరగతులకు చెందిన నలుగురు విద్యార్థినులపై లెక్కలు మాస్టారు నంబూద్రి తరచూగా లైంగిక దాడులు చేసినట్లు పోలీసులు అభియోగాలు నమోదుచేసారు. 2013 జూన్‌నుంచి 2014 ఫిబ్రవరి మధ్య అతడుచేసిన దారుణాలు బైటకు వచ్చాయి. తరగతి గదిలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంపేరుతో వారిపై లైంగిక చర్యలకు పాల్పడినట్లు పోలీసు దర్యాప్తులో తేలింది.

## స్వతంత్ర భారత వజ్రోత్సవాలు

### 10న ఫ్రీడం ప్లాంటేషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 4:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో... ఈనెల 10వ తేదీన ఫ్రీడం ప్లాంటేషన్ కార్యక్రమం చేపట్టాలని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి(పీసీసీఎఫ్) ఆర్‌ఎం డోబ్రియాల్ సూచించారు. తెలంగాణకు హరితహారం 8వ విడత పురోగతిపై అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు,మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీరాజ్,ఐటీడీఏ,అటవీ శాఖ అధికారులతో పీసీసీఎఫ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా హరితహారం టార్గెట్లు, ఇప్పటిదాకా సాధించిన ప్రగతిపై ఆరా తీశారు.

హరితహారంపై అన్ని శాఖల సమన్వయం చేస్తున్న అదనపు కలెక్టర్లు ఎప్పటికప్పుడు పురోగతిని సమీక్షించాలని కోరారు. కొన్ని జిల్లాల్లో మొక్కల పంపిణీని పెద్ద సంఖ్యలో చూపుతున్నారని,కానీ గృహాలకు పంపిణీ చేసిన మొక్కలు తప్పనిసరిగా నాటేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# ఎంపి గోరంట్ల మాధవ్‌పై చర్య?

- ఓ మహిళతో న్యూడ్‌గా మాట్లాడుతున్నట్లు వైరల్ అయిన వీడియో
- జిమ్ వీడియోను మార్ఫింగ్ చేశారంటున్న ఎపి ఎంపి గోరంట్ల మాధవ్
- టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు
- జిల్లా ఎస్పీ, సైబర్‌క్రైంకు కూడా..
- ఫోరెన్సిక్ ల్యాబ్‌కుసైతం వీడియో క్లిప్పింగులు

**అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త బ్యూరో :** ఉమ్మడి అనంతపురం జిల్లా హిందూపురం పార్లమెంట్ సభ్యులు, వైఎస్సార్సీ నేత గోరంట్ల మాధవ్ ఒక మహిళతో న్యూడ్‌గా వీడియో కాల్‌లో మాట్లాడుతున్నట్లు వీడియో ఒకటి గురువారం ఉదయం బయటికొచ్చింది. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఆ వీడియోలో న్యూడ్‌గా ఉన్న హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ మహిళతో మాట్లాడుతున్నాడు. మహిళతో సెక్సువల్‌గా మాట్లాడుతున్నట్లుగా సోషల్ మీడియాలో ప్రచారం సాగింది. హిందూపురం ఎంపి తీరును నెటిజన్లు తీవ్ర స్థాయిలో మండి పడుతున్నారు. ఒక పెద్ద పదవిలో ఎంపి ఇలాంటి పనులు చేసేదేంటి అని విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. వైఎస్సార్సీ నేతలు ఈ సంఘటనపై సమాధానం చెప్పుకోలేనిరీతిలో ఉన్నారు. అయితే టిడిపి నేతలైతే ఎంపి మాధవ్‌పైన కోపంతో ఉన్నట్లుగా విమర్శలు చేస్తున్నారు. గోరంట్ల మాధవ్‌పై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఎంపి పదవికి అనర్హుడంటూ టిడిపి నేతలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఇది నిజమా కాదా అన్నది అధికారులు తేల్చాల్సి ఉంది. తాను జిమ్‌లో ఉండగానే తీసుకున్న ఫోటోలను వీడియోలను ఒక మహిళతో మాట్లాడుతున్నట్లుగా మార్ఫింగ్ చేశారని ఎంపి గోరంట్ల మాధవ్, వైఎస్సార్సీ నేతలు చెబుతున్నారు. ఈ సందర్భంగా జిమ్‌లో తాను తీసుకున్న ఫోటోలను కూడా సోషియల్ మీడియాలో పెట్టారు. జిమ్‌లో ఉండగా తీసుకున్న వీడియోలను మహిళతో సెక్సువల్‌గా మాట్లాడుతున్నట్లు మార్ఫింగ్ చేశారని, ఇది టిడిపి నేతల కుట్ర అని తెలుగు దేశం పార్టీకి చెందిన చింతకాయల విజయ్, పొల్లూరు వంశీ, శివకృష్ణలు చేసిన కుట్ర అంటూ ఎంపి గోరంట్ల మాధవ్ ఆరోపణలు చేశారు. వీరితోపాటు ఇంకా ఎవరైనా టిడిపి నాయకులు ఉండవచ్చని విచారణచేస్తే వారి కుట్ర భయపడుతుంద న్నారు. వీడియోలను మార్ఫింగ్ చేసి నన్ను అప్రతిష్టపాలు చేస్తే కుట్ర, కుతంత్రం జరుగుతోందని ఏ విచారణకైనా సిద్ధమని, ఇప్పటికే జిల్లా ఎస్పీ, సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎంపి గోరంట్ల మాధవ్ చెబుతున్నారు. ఆ వీడియో ఫోరెన్సిక్ టెస్టుకైనా సిద్ధమే అన్నారు. ఇదిలా ఉండగా సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు కూడా పోలీసులు పంపినట్లు తెలియవచ్చింది.

**టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు:**

ఎంపి గోరంట్ల మాధవ్‌ను అప్రతిష్టపాలు చేసేందుకు నగ్నంగా ఉన్నట్లు వీడియోలను మార్ఫింగ్ చేసి వైరల్ చేశారని, ఈ సంఘటనపై దర్యాప్తు చేసి అనంతపురం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎంపి గోరంట్ల మాధవ్ అభిమానినంటూ వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి పోలీసులకు ఫిర్యాదు చేశారు.వీడియో వైరల్ వెనుక ఎవరున్నారో.. పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని పోలీసులు వాస్తవాలు వెలుగులోకి తెచ్చి సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వెంకటేశ్వర్లు టూటౌన్ స్టేషన్లఓ ఫిర్యాదు చేశారు. వీడియో వైరల్ అయిన సంఘటనపై పూర్తి స్తాయిలో దర్యాప్తు చేస్తామనిఅనంతపురం టూటౌన్ సిఐ రాఘవన్ చెప్పారు. ఇదిలా ఉండగా ఎంపి గోరంట్ల మాధవ్ ఒక మహిళతో న్యూడ్‌గా వీడియో కాల్ చేసిన సంఘటన వైరల్ కావడంతో ఈసంఘటనపై నిజానిజాలు తెలుసుకునేందుకు జిల్లా పోలీసు అధికారులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టారు. విచారణలో ఎంపి గోరంట్ల మాధవ్ తప్పు ఉందని తేలితే.. పార్టీ పరంగా కూడా కఠిన చర్యలు తీసుకుంటామని వైఎస్సార్సీ ప్రభుత్వం హెచ్చరిక చేయడం చర్చనీయాంశంగామారింది. హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్ పలుసార్లు టిడిపినేతలపై విమర్శలు సంధించి చర్చనీయాంశంగామారాడు. తాడిపత్రి నియోజకవర్గం పెద్దపప్పూరు మండలం చిన్నపొలమడలోని ప్రబోదానందస్వామి ఆశ్రమంలో గతంలో జరిగిన సంఘటనలో అప్పటి ఎంపి జెసి దివాకర్‌రెడ్డి పోలీసులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు అప్పట్లో చర్చనీయాంశంగా మారాయి. పోలీసుల వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే విధంగా అప్పట్లో జెసి దివాకర్‌రెడ్డి వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా ఉంటూ జిల్లా పోలీస్ అధికార సంఘంలో సభ్యుడిగా ఉన్న గోరంట్ల మాధవ్, తనదైన శైలిలో జెసి దివాకర్‌రెడ్డిపై స్టేట్‌మెంట్ ఇచ్చి చర్చనీయాంశంగా మారారు. ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి ప్లీనరీనిర్వహించి ఆ ప్లీనరీలో టిడిపిఅధినేత చంద్రబాబు నాయుడు యువనాయకుడు లోకేష్‌పై బహిరంగంగా అనుచిత వ్యాఖ్యలుచేసి సంచలనం సృష్టించారు. ఈ విధంగా తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులను ఎంపి గోరంట్ల మాధవ్ టార్గెట్ చేయడం వల్లే టిడిపి వర్గీయులు ఎవరైనా ఎంపి గోరంట్ల మాధవ్ జిమ్‌లో తీసుకున్న వీడియోలను ఇలా మార్ఫింగ్ చేసి వదిలారా అన్నది కూడా చర్చనీయాంశంగా ఉంది.

**ఎవరీ గోరంట్ల మాధవ్!**

హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్‌ది కర్నూలు జిల్లా. ఎస్ఐగా పోలీస్ శాఖలోచేరి శాఖా పరంగా మంచిపేరు తెచ్చుకున్నారు. గోరంట్ల మాధవ్ పని విధానం ప్రత్యేకం. నేరస్తులకు కౌన్సిలింగ్ చేయడం తనదైన శైలిలో చేసేవాడు. మామూలుగా ఎస్ఐ, సిఐల దగ్గర టేబుల్‌పై రూల్ కట్టె, నడుముకు బెల్టు,తలపై టోపీఉంటుంది. అయితే గోరంట్ల మాధవ్ ఎస్ఐగా, సీఐగా పని చేసినప్పుడు పక్కన కొరడా, సొలకాల లాంటివి ప్రత్యేక వస్తువులుకూడా పెట్టుకుని వాటి ద్వారా నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి హడల్ పుట్టించేవారు. ఈ విధంగా వివిధ సంఘటనల ద్వారా పొగడ్తలతోపాటు విమర్శలు కూడా వచ్చాయి. 2019 ఎన్నికల సమయంలో గోరంట్ల మాధవ్ తన పదవికి వాలెంటరీ రిటైర్‌మెంట్ ప్రకటించి వైఎస్ఆర్‌సిపిలో చేరారు. కురుబ సామాజిక వర్గానికి చెందిన గోరంట్ల మాధవ్‌కు హిందూపురం లోక్‌సభ టికెట్టుని వైఎస్సార్సీ ఇవ్వడం, వైఎస్సార్సీగాల్లో గోరంట్ల మాధవ్ హిందూపురం లోక్‌సభ సభ్యునిగా గెలుపొందడం చకచకా జరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ఎంపి గోరంట్ల మాధవ్‌పై ప్రస్తుతం వీడియో సామాజిక మాద్యమాల్లో వైరల్ కావడం చర్చనీయాంశంగా మారింది. పూర్తి దర్యాప్తుచేస్తే అసలు విషయాలు బహిర్గతం అవుతుంది.



## మేనత్త ఉమామహేశ్వరి కుటుంబసభ్యులను పరామర్శించిన జూనియర్ ఎన్టీఆర్

**హైదరాబాద్, ఆగస్టు 4, పభాతవార్త:** టిడిపి వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ చిన్నకుమార్తె కంఠమనేని ఉమామహేశ్వరి ఇటీవల కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మేనత్త అయిన ఉమామహేశ్వరి కుటుంబాన్ని జూనియర్ ఎన్టీఆర్ పరామర్శించారు. ఉమామహేశ్వరి చనిపోయిన సమయంలో కుటుంబంతో కలిసి విదేశాల్లో ఉన్న ఎన్టీఆర్ గురువారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్నారు. అనంతరం భార్య ప్రణీత, తల్లి శాలిని, అన్న కళ్యాణ్ రామ్‌లతో కలిసి జూబ్లీహిల్స్‌లోని మేనత్త నివాసానికి వచ్చారు. అనంతరం కొద్దిసేపు కుటుంబసభ్యులతో మాట్లాడిన తారక్ తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపి వారికి ధైర్యం చెప్పారు. పరామర్శ అనంతరం తారక్‌తో మాట్లాడేందుకు మీడియా ప్రతినిధులు ప్రయత్నించగా ఆయన స్పందించలేదు. ఎవరితోనూ ఏమీ మాట్లాడకుండా వెళ్లిపోయారు.

## 1,400 కోట్ల విలువైన మెఫ్రాడ్రాన్ పట్టివేత

**ముంబయి, ఆగస్టు 4:** ముంబయి పోలీసులు సుమారు 1400 కోట్లవిలువైన 700 కిలోల మెఫెడ్రోన్ మత్తుమందును స్వాధీనంచేసుకున్నారు. పాల్ఘర్‌జిల్లాలోని నలసపోరా ప్రాంతంలోని ఒక ఉత్పత్తి యూనిట్‌పై స్పష్టమైన సమాచారం అందడంతో దాడులుచేసి మొత్తం మత్తుమందును స్వాధీనంచేసుకుని ఐదుగురిని అరెస్టుచేసారు. వీరిలో ఆర్గానిక్ కెమిస్ట్రీ చదువుతున్న పోస్టుగ్రాడ్యుయేట్‌కూడా ఒకరు ఉన్నారు. యాంటి నార్కోటిక్స్ సెల్ ఆధ్వర్యంలో ముంబయి క్రైమ్‌బ్రాంచ్‌పోలీసులు ఈ దాడులు నిర్వహించారు. స్పష్టమైన సమాచారం రావడంతో ఈ ఉత్పత్తి యూనిట్‌పై దాడులు చేసామని, నిషేధిత మత్తుపదార్థం మెఫెడ్రోన్ లభించిందని ఈ యూనిట్‌లో ఈ నిషేధిత మత్తు మందును తయారు చేస్తున్నట్లు తేలిందని ముంబయి క్రైమ్‌బ్రాంచ్ అధికారులు తెలిపారు. ముంబయిలోనే నలుగురిని అరెస్టుచేసారు. ఒకరిని నలసోపారాలో అరెస్టుచేసినట్లు అదికారులు తెలిపారు. వీరిలో కెమిస్ట్రీపోస్టుగ్రాడ్యుయేట్ సేవలను ఈ మత్తు మందు ఉత్పత్తిలో వినియోగిస్తున్నట్లు తెలిపారు. మెఫోడ్రాన్‌ను మియోమియోగాను లేదా ఎండిగాను పిలుస్తారు. మానసికంగా వ్యక్తినిబలహీనుణ్ణిచేస్తుంది. ఎన్‌డిపిఎస్ చట్టంపరిధిలో ఈ మెపెడ్రాన్‌ను నిషేధించినట్లు నార్కోటిక్ సెల్ అధికారులు తెలిపారు.



## హరిద్వార్ జైలులో 43 మంది ఖైదీలకు కరోనా

**హరిద్వార్, ఆగస్టు 4:** ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌జిల్లా జైలులో 43 మంది ఖైదీలకు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. మొత్తం 425 మంది ఖైదీల శాంపిల్స్ తీసుకుని పరీక్షలకు పంపిస్తే వారిలో 43 మందికి కరోనా ఉన్నట్లు జైలు అధికారులు వెల్లడించారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి ఖగేంద్రసింగ్ మాట్లాడుతూ వీరందరినీ ప్రత్యేక బ్యారక్‌లో ఐసొలేషన్‌లో ఉంచినట్లు తెలిపారు. హెపటైటిస్ ఇతర అంటువ్యాధులు సోకకుండా జాగ్రత్తలకోసం ఇటీవలే జైలు ఆవరణలో గతనెల 28,29 తేదీల్లోప్రత్యేక వౌఇద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలోనే ఖైదీలందరికీ పరీక్షలునిర్వహించగా వారిలో కొందరికి పాజిటివ్ వచ్చింది.

# జలవిద్యుత్ వినియోగంపై భిన్నాభిప్రాయాలు

● కెఆర్ఎంబి సమావేశంలో 15 అంశాలపై చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 4:** కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సమావేశం గురువారం జలసౌదలో జరిగింది. ఈ సమావేశానికి రెండు రాష్ట్రాల అధికారులు హాజరయ్యారు. 15 అంశాలపై చర్చించారు. అయితే రెండు రాష్ట్రాల ప్రతినిధులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. శ్రీశైలంలో జల విద్యుత్‌ను 50:50 చొప్పున వినియోగించుకోవాలన్న ఏపీ ప్రతిపాదనను వ్యతిరేకించిన తెలంగాణ. పోలవరం పూర్తయితే సాగర్‌కు నీరు ఇవ్వాల్సిన అవసరం లేదన్న తెలంగాణ. ఇలా పలు అంశాలపై ఏకాభిప్రాయం రాకపోవడంతో సమావేశం వాయిదా పడింది. శ్రీశైలం జలాశయంలోకి వరద ప్రవాహం కొనసాగుతోంది. ఇప్పటికే నిండుకుండలా మారడంతో ఎగువ నుంచి వచ్చే వరదను దిగువకు వదులుతున్నారు. జలాశయంలోని ఒక గేటును 10 అడుగుల మేర పైకెత్తి 27వేల 662 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.జురాల,సుంకేసుల నుంచి లక్షా 96వేల 244 క్యూసెక్కుల నీరు శ్రీశైలానికి వస్తోంది.

శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 884.10 అడుగులుగా ఉంది.శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటి నిల్వ 216 టిఎంసీలు కాగా, ప్రస్తుతం 210 టిఎంసీల నిల్వ ఉంది. కుడి,ఎడమ విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 89,336 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు.

# ఉభయసభల్లో దద్దరిల్లిన 'యంగ్‌ఇండియా' సీల్ వ్యవహారం

## పదేపదే వాయిదా పడిన ఉభయసభలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** యంగ్ ఇండియా కార్యాలయాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సీల్‌చేయడంపై ఉభయసభల్లో గురువారం కాంగ్రెస్ ఇతర విపక్ష సభ్యులు పెద్ద ఎత్తున నిరసన ప్రకటించారు. కాంగ్రెస్‌సభ్యులు సభల్లో పెద్ద ఎత్తున నిరసన తెలపడం, కేంద్ర దర్యాప్తుసంస్థలను అధికారపక్షం దుర్వినియోగంచేస్తోందన్న ఆరోపణలనేపథ్యంలో రాజ్యసభ సుమారు గంటసేపు వాయిదాపడింది. విపక్షనేత సీనియర్ నాయకుడు మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ స్వయంత్రిపత్తి ఉన్న సంస్థలను ప్రభుత్వం తన రాజకీయ కక్షలు తీర్చుకునేందుకు వినియోగిస్తోందని, అధికార దుర్వినియోగం ఎక్కువ సాగుతోందని విమర్శించారు. దీనితో అధికారపక్ష సభ్యులనుంచి పెద్ద పెట్టున ప్రతిఘటన ఎదురయింది. పార్లమెంటు సమావేశాలో నడుస్తున్న తరుణంలో తనకు ఎలా సమన్లు జారీచేస్తారని మల్లిఖార్జున్‌ఖర్గే ప్రశ్నించారు. నేషనల్ హెరాల్డ్‌కేసులో విచారణకు హాజరుకావాలని ఇడి అధికారులు సమన్లు జారీచేయడాన్ని ఆయన సభలో లేవనెత్తారు. ఇప్పటికే సేవా కార్యక్రమాలు ధాతృత్వ సంస్థగా పనిచేసిన యంగ్ ఇండియన్ కార్యాలయాన్ని అధికారులు సీల్‌చేసారని, అసోసియేటెడ్ జర్నల్స్ కింద హెరాల్డ్ హౌస్‌ను కూడా ఇడి జప్తుచేయడాన్ని ఖర్గే తప్పుపట్టారు. ఖర్గే కంపెనీ అధీకృత ప్రతినిధి అని తాను లేకుండానే ఇడి అధికారులు ఆ ఆవరణలు మొత్తం ఎలా సీల్‌చేస్తారని ఆయన ప్రశ్నించారు. 12.30 గంటలకు తనను హాజరుకావాలని ఇడి కోరిందని, తాను చట్టాన్ని అనుసరించేవాడినని, ఈసమయంలో తనకు సమన్లుజారీచేయడం ఆమోదయోగ్యమేనా? పార్లమెంటు సమావేశాలమధ్యలో విచారణకు రావాలని కోరడం ఎంతవరకూ సబబని ఆయన ప్రశ్నించారు. ముందురోజే పోలీసులు సోనియా, రాహుల్‌గాంధీల ఇళ్లను చుట్టుముట్టారని, ప్రజాస్వామ్యం అనేది ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఎలాంటి బెదిరింపులకు లొంగేది లేదని చట్టప్రకారం ముందుకుపోతామని, న్యాయపోరాటానికి దిగుతామని ఖర్గే హెచ్చరించారు. అధికారపక్ష నేతగా కేంద్ర మంత్రి పియూష్‌గోయల్ ప్రతిపక్ష ఆరోపణలన్నింటినీ తిప్పికొట్టారు. దర్యాప్తుసంస్థల విచారణలోప్రభుత్వం జోక్యంచేసుకోదని ఆయన అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే అలా జరిగిందని, తమహయాంలో జోక్యం ఉండదని ఆయన అన్నారు. లోక్‌సభలో కూడా మధ్యాహ్నం రెండు గంటలవరకూ సభ వాయిదాపడింది. విపక్ష సభ్యుల నిరసనలతో సభ అట్టుడికింది. ఇడి విచారణ, యంగ్‌ఇండియా ఆఫీసు సీల్‌చేయడం, నేషనల్ హెరాల్డ్ కార్యాలయాన్ని జప్తుచేయడం వంటి వాటిపై కాంగ్రెస్‌సభ్యులు సభలో లేవనెత్తుతూ నిరసన నినాదాలుచేసారు. కాంగ్రెస్ సభ్యులు తమ నిరసన నినాదాలతో వెల్‌లోనికి దూసుకువచ్చారు.స్పీకర్ ఓంబిర్లా పదేపదే వారిని తమతమ సీట్లకువెళ్లాలని విజ్ఞప్తిచేసారు.

## తప్పుదోవలో మోడీ సర్కార్

≫ ప్రజాస్వామ్య సూచీ నుంచి మొదలుకొని పత్రికా స్వేచ్ఛ వరకు, ఆర్థిక అసమానతల నుంచి అవినీతి వరకు ఏ విషయంలోనైనా గ్లోబల్ ర్యాంకుల్లో భారత దేశ ఈ రోజు తీవ్రంగా వెనుకబడి ఉన్నదంటే దానికి ముమ్మాటికి కారణం బిజెపి సారథ్యంలోని మోడీ ప్రభుత్వమే అన్నారు. మోడీ అస్తవ్యస్త,అనాలోచిత నిర్ణయాల వల్లనే దేశ ప్రజలకు కష్టాలు వచ్చాయని పేర్కొన్నారు. తమ తప్పుడు ఆర్థిక విధానాలను కప్పిపుచ్చుకునేందుకు కేంద్రం అనేక అబద్దాలు చెప్తుందని ధ్వజమెత్తారు. దేశ చరిత్రలోనే అత్యంత దారుణమైన ఆర్థిక నిర్ణయాలు తీసుకున్న దరిద్రపు ప్రభుత్వంగా మోడీ ప్రభుత్వం చరిత్రలో నిలుస్తుందని కెటిఆర్ పేర్కొన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనంతగా రూపాయి బలహీనపడటం, 30 సంవత్సరాల్లోనే అత్యధిక ద్రవ్యోల్బణం,45 సంవత్సరాల అత్యధిక నిరుద్యోగం, నైజీరియా లాంటి దేశాల కన్నా తక్కువ స్థాయికి పేదరిక ప్రమాణాల్లో భారత్ వెనకబడి ఉండటం వంటి అనేక దుష్పరిణామాలే ఇందుకు ఉదాహరణలు అని కెటిఆర్ తెలిపారు. విద్యార్థులు ఉపయోగించే పెన్సిల్ నుంచి మొదలుకొని హాస్పిటల్ బెడ్లు, అంత్యక్రియల వరకు అన్నింటిపై పన్ను వేస్తూ ప్రజలను దోచుకుంటున్న ప్రభుత్వం నరేంద్రమోడీ అని కెటిఆర్ మండిపడ్డారు. జిఎస్టీ ద్వారా దేశ పౌరులను కేంద్ర ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని,అర్థంలేని పన్ను స్లాబ్‌లతో పాటు,ప్రజలకు అత్యవసరమైన వస్తువులపై సైతం భారీగా పన్నులు విధించి దోపిడి చేస్తున్నదన్నారు. మరోవైపు పరిశ్రమను,పారిశ్రామిక వర్గాలను కేంద్ర ప్రభుత్వ సంస్థలు జిఎస్టీ ద్వారా భయభ్రాంతులకు గురి చేస్తున్నాయన్నారు. ప్రజలకు ఉపయోగించే పాలు,పెరుగు,బియ్యం వంటి అత్యవసర వస్తువులపైన సైతం భారీగా పన్ను మోపిన ప్రభుత్వం నరేంద్రమోడీది అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడు లేనివిధంగా చేనేత వస్త్రాలపై సైతం జిఎస్టీని మోపిన ఘనత నరేంద్రమోడీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. వీటితో పాటు కేంద్ర ప్రభుత్వం ప్రజలపైన పెట్రో పన్నుల భారాన్ని మోపి దోపిడికి పాల్పడుతుందన్నారు. 2014 వరకు పెట్రోల్, డిజిల్‌పైన ఉన్న కేంద్ర ప్రభుత్వ టాక్స్‌లను భారీగా పెంచిందని, పెట్రోల్‌పైన రెట్టింపు చేయడంతో పాటు డీజీల్‌పైన సుమారు నాలుగున్నర రెట్లు పెంచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ ప్రధాని కాక ముందు పెట్రో పన్నుల ద్వారా కేంద్ర రాష్ట్రాలకు సమానపు ఆదాయం వస్తుంటే, ఈ రోజు కేంద్ర ప్రభుత్వం పెంచిన భారీ పన్నుల వలన మోడీ ప్రభుత్వం దాదాపు రెండున్న రెట్లు ఆదాయం ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేస్తున్నదన్నారు. పెంచిన పెట్రో పన్నుల భారం నేరుగా దేశంలో ద్రవ్యోల్బణం పెరుగుదలకు దారితీసి ప్రజల పాలిట శాపంగా మారిందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి దూరదృష్టి లేకపోవడం, రానున్న సవాళ్లను అంచనా వేయలేకపోవడం, అనాలోచిత నిర్ణయాలను భరించలేక ప్రపంచంలోనే అత్యంత పేరొందిన అనేక మంది ఆర్థికవేత్తలు,ఆర్బిఐ పదవుల నుంచి వెళ్లిపోతున్న విషయాన్ని ఈ సందర్భంగా కెటిఆర్ ప్రస్తావించారు. తమ మిత్రులైన భారీ కార్పొరేట్ కంపెనీలకు ప్రయోజనాలు చేకూర్చే క్రోనీ క్యాపిటలిజం ఇవే మోడీ ప్రభుత్వ అసలైన ఆర్థిక విధానాలను కెటిఆర్ పేర్కొన్నారు. కేంద్రం విభజించు పాలించు విధానంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని మంత్రి కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ వైఫల్యాలను ఎండగట్టిన వారిపై కక్ష పూరితంగా వ్యవహరిస్తూ,కేంద్ర సంస్థలతో కట్టడి చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. తమ అబద్ధపు మాటలతో,మందబలంతో పార్లమెంట్‌లో నెగ్గుకొచ్చినా, దేశ ప్రజల ముందు ఏదో ఒకరోజు మోడీ దోషిగా నిలబడాల్సి ఉందేనని కెటిఆర్ పేర్కొన్నారు. లేని గొప్పలు మాని ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసి, ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టాలని కేంద్రానికి కెటిఆర్ హితవు పలికారు.

### తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటిమట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వ సామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 112.75 | 14,828 | 18,451 |
| నారాయణపూర్ | 37.64 | 36.22 | 29,458 | 31,426 |
| ఉజ్జయిని | 117.24 | 106.81 | 4,269 | 543 |
| జూరాల | 9.66 | 8.51 | 84,900 | 74,292 |
| తుంగభద్ర | 105.86 | 100.99 | 74,456 | 69,562 |
| శ్రీశైలం | 215.81 | 209.16 | 2,22,080 | 64,476 |
| నాగార్జునసాగర్ | 312.05 | 236.84 | 62,694 | 7,832 |
| మూసీ | 4.46 | 2.78 | 8,049 | 8,293 |
| పులిచింతల | 45.77 | 38.55 | 12,055 | 10,400 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 95.16 | 4,534 | 3,116 |
| సింగూరు | 29.91 | 28.62 | 8,801 | 3,196 |
| నిజాంసాగర్ | 17.80 | 16.36 | 12,600 | 12,600 |
| శ్రీరామసాగర్ | 90.31 | 77.06 | 27,350 | 13,650 |
| మధ్యమానేరు | 27.50 | 20.30 | 6,500 | 9,859 |
| దిగువ మానేరు | 24.07 | 21.19 | 18,023 | 18,023 |
| కడెం | 7.60 | 3.12 | 3,015 | 3,015 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 15.73 | 23,707 | 9,679 |

## కాంగ్రెస్‌లోకి చెరుకు సుధాకర్ పార్టీ కూడా విలీనం!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 4:** తెలంగాణ ఇంటి పార్టీ అధ్యక్షుడు చెరుకు సుధాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఉదయం ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. అదే సమయంలో తెలంగాణ ఇంటి పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయనున్నారు. కాంగ్రెస్ పార్టీలో కోమటిరెడ్డి బ్రదర్స్ వ్యవహారంపై చర్చ జరుగుతుండగా, ఆపరేషన్ ఆకర్ష్ పేరుతో రేవంత్‌రెడ్డి దూసుకుపోతున్నారు. కాంగ్రెస్‌తో కలిసి వచ్చే ప్రతి నాయకుడితో చర్చలు జరిపి పార్టీలోకి తీసుకుంటున్నారు. రేవంత్‌రెడ్డి పీసీసీ చీఫ్ అయినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉత్సాహం నెలకొంది. రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా రేవంత్ కృషి చేస్తున్నారు. ఇతర పార్టీ నేతలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్నారు. ఇటీవల పలువురు నేతలు,కాంగ్రెస్ గూటికి చేరగా తాజాగా తెలంగాణ ఉద్యమకారుడు చెరుకు సుధాకర్‌ను పార్టీలోకి ఆహ్వానించారు. కెసిఆర్ పిలుపు మేరకు చెరుకు సుధాకర్ టిఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆయన టిఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి తెలంగాణ ఇంటి పార్టీని స్థాపించారు. 2021లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ ఇంటి పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు.

## విధుల్లో చేరిన వీఆర్వోలు

≫ 98 శాతం మంది వీఆర్వోలు తమకు కేటాయించిన శాఖలలో జాయిన్ అయినట్లయింది. ప్రభుత్వం జారీ చేసిన జీవో 121కు వ్యతిరేకంగా హైకోర్టుకు వెళ్లిన వారిలో 19 మందిని మాత్రం యథాతథ స్థితిలో కొనసాగించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఈ 19 మందిలో 15 మంది ఇప్పటికే ప్రభుత్వం కేటాయించిన పోస్టులలో చేరినట్లు సమాచారం. కాగా, రాష్ట్రంలో వీఆర్వోల వ్యవస్థను రద్దు చేసిన ప్రభుత్వం వారిని రెవెన్యూ మినహా ఇతర శాఖలలో చేర్చుకోవాలని నిర్ణయించింది. ఈ బాధ్యతలను ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగించింది. అయితే, ఏ జిల్లాలో ఎన్ని ఖాళీలు ఉన్నాయి ? ఎంత మంది వీఆర్వోలు ఉన్నారు ? అనే లెక్కలు తీసే విషయంలో గందరగోళం తలెత్తడంతో చాలా మంది వీఆర్వోలు విధులలో జాయిన్ కాలేదు. కొన్ని జిల్లాలలో కలెక్టర్లు విఆర్వోలకు విధుల్లో చేరడానికి ఆదేశాలు ఇచ్చినప్పటికీ వారు నిరాకరించారు. తమను మాతృసంస్థ అయిన రెవెన్యూ శాఖలోనే కొనసాగించాలనీ, రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో గురువారం ప్రభుత్వం ఈ అంశంపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించింది. వీఆర్వోలను ఎట్టి పరిస్థితుల్లోనూ రెవెన్యూ శాఖలో కొనసాగించేది లేదనీ, ఒకవేళ విధుల్లో చేరకుండా ఎవరైనా స్వచ్ఛంద పదవీ విరమణ చేయాలని భావించిన పక్షంలో నిబంధనల మేరకు అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది.

# సరికొత్త రికార్డు క్రియేట్

నితిన్ హీరోగా , కృతిశెట్టి హీరోయిన్‌గా నటించిన చిత్రం మాచర్ల నియోజకవర్గం.. ఈచిత్రానికి ఎఎస్ రాజశేఖర్‌రెడ్డి దర్శకత్వం వహించారు. ఈచిత్రం నుంచి రీసెంట్‌గా విడుదలైన ట్రైలర్‌కు అనూహ్య స్పందన వచ్చింది. అయితే ఈసినిమాలో మేకర్స్ ప్లాన్ చేసిన క్రేజీ రీమిక్స్ సాంగ్ 'రారా రెడ్డి..'+ అనే పాట చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. ఈ పాటకు సోషల్‌మీడియాలో మంచి స్పందన వచ్చింది.. ఈ సాంగ్‌కు యూట్యూబ్ సహా అన్ని సోషల్‌మీడియా యాప్స్‌లో ఏకంగా



500 మిలియన్ వ్యూస్ రాబట్టుకుంది.. సోషల్‌మీడియాలో ఈసాంగ్‌కు అదిరిపోయే స్పందన వస్తోంది. ఈచిత్రానికి మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. శ్రేష్ట్ మూవీస్ నిర్మాణం వహిస్తోంది.

# స్టార్ డైరెక్టర్ కూతురు తెలుగులోకి ఎంట్రీ!



దేశవ్యాప్తంగా స్టార్ డైరెక్టర్లలో శంకర్ ఒకరుగా ఉన్న విషయం తెలిసిందే.. తాజాగా ఆయన రామ్‌చరణ్‌తో కొత్త సినిమాచేస్తున్నారు.. ఇదిలా ఉండగా శంకర్ చిన్నకూతురు ఆదితి శంకర్ కార్తీ సినిమాతో ఎంట్రీ ఇవ్వబో తున్నారు.. అంతేకాదు శివ కార్తికే యన్‌తో మావీ రన్‌కు సైన్ చేసిన విష యం విదితమే.. ఇపుడు తెలుగు లోకి అరం గేట్రం చేయనున్నారని తెలు స్తోంది. తెలుగులో ప్రముఖ బ్యానర్‌తో ఒక చిత్రానికి సంతకం చేసినట్టు టాక్.. ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది..




# 4 ప్రత్యేక టీంలతో ముందుకెళ్తున్నాం

తెలుగు ఫిలిం ఛాంబర్ తరపున, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ తరపున అందరి నిర్మాతల సహకారంతో సినిమా షూటింగ్‌లను నిర్వి రామంగా జరుపుతూ ముందుకు వెళుతున్నామన్నారు.. ఇందులో బంద్‌లో స్ట్రైక్‌లు లేవు అన్నారు.. మన నిర్మాతలందరికీ ఒక విన్న పము మీరు గిల్డ్ అనో,, ఇంకొకటి అనే లేదన్నారు.. తెలుగు ఫిలిం ఛాంబర్ అని రాయండి అన్నారు. అది మా పేరెంట్ బాడీ అన్నారు. ఈ పేరెంట్ బాడీలోనే అన్ని జరుగుతున్నాయన్నారు.. దిల్‌రాజుగారు వారి పూర్తి సమయం వెచ్చించి పనిచేస్తున్నారని అన్నారు. ఆయన ఓవర్ లాప్ చేసి చేస్తున్నారని అనుకుంటున్నా రని అన్నారు. అలాంటిదేమీ ఏదీ లేదన్నారు. ఛాంబర్ జనరల్ సెక్రటరీ , కౌన్సిల్ జనరల్ సెక్రటరీ పనులు డివైడ్ చేసుకుని ముందుకు వెళ్తున్నామన్నారు.. తెలంగాణ ఛాంబర్ సెక్రటరీ అనుపమ రెడ్డి హోమ్ డిపార్ట్‌మెంట్ లో మీటింగ్ ఉండటం వల్ల రాలేకపోయారన్నారు.. మీడియా పూర్తి సహ కారం తెలుగు ఫిలిం ఇండస్ట్రీకి కావాలని కోరామన్నారు.. నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, కళ్యాణ్‌గారు చెప్పినట్టు ఆగస్టు 1 నుంచి మా షూటింగ్‌లు ఆపుకుంటున్నామని, మేం ఒక నాలుగు టీమ్ లుగా చేసుకుని ముందుకెళ్తున్నామన్నారు. ఒకటి ఓటిటి, ఇది ఎన్ని వారాల్లో సినిమాను ఓటిటికి ఇవ్వాలన్న దానిపై కమిటీ వేసుకు న్నామని తెలిపారు ఆ కమిటీ ఓటిటికు సంబంధించిన విషయంపై పనిచేస్తుందన్నారు.. అలాగే విపిఎఫ్ చార్జీలు చిన్న సినిమాకు , పెద్ద సినిమాకు ఎలా ఉండాలి అనే దానిపై ఒక కమిటీని వేశారన్నారు. ఆ కమిటీ ఎగ్జిబిటర్స్ వారితో మాట్లాడుతుం



దన్నారు. మూడో పాయింట్ ఫెడరేషన్ వర్కర్స్ వేజెస్ పెంపు అనే విషయంపై నేనే ఈ కమిటీకి చైర్మన్‌గా ఉంటూ దీనికి సంబంధించిన సమస్యలను చర్చించు కుంటున్నా మని తెలిపారు. అలాగే నిర్మాతలు ఉదయం షూటింగ్ మొదలుకొని రాత్రి వరకు జరుగుతున్న దాంట్లో వేస్టేజ్ ఏమున్నదో తెలుసుకో వటానికి కమిటీ వేశామన్నారు.. తెలుగు ఫిలిం ఛాంబర్, మరి యు తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, మరియు తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఇవన్నీ మెయిన్ బాడీస్ . మేం కొంతమంది గిల్డ్ అనే సంస్థను పెట్టుకున్నామని, అందులో నిర్మాతల సమస్యలను మాట్లాడుకోవటం జరుగుతుందన్నారు.. ఏది ఏమైనా ఫైనల్‌గా తెలుగు ఫిలిం ఛాంబర్‌కు వచ్చి సమస్యలను పరిష్కరించుకుం టామన్నారు.. షూటింగ్‌లు ఆపితే నిర్మాతలకు నష్టం కాబట్టి సమస్లయను ఒక్కొక్కటి పరిష్కరించుకుం టున్నా మన్నారు. చాలా మంది నా పేరు వాడుతున్నారని, నాకేం ఇబ్బంది లేదన్నారు. ఇక్కడ దిల్‌రాజుకు పర్సనల్ ఎజెండా లేదన్నారు.. నేను మన అందరి సినిమాల కోసం మీరందరూ ఇచ్చే సపోర్ట్‌తో అందరితో డిస్కస్ చేసుకుని పని చేస్తున్నానని అన్నారు. ఇక్కడ వ్యక్తులు ముఖ్యం కాదని, సినిమా వ్యవస్థ ముఖ్యం అన్నారు. అంతేగానీ మేం ఇవాళ ఇక్కడుంటామని, రేపు వెళ్లిపోతామన్నారు.. మేం అందరి సినిమా కోసమే పనిచేస్తామని, త్వరలో రిజల్ట్ కూడ చెబుతామన్నారు. కార్య క్రమంలో తెలుగు ఫిలిం ఛాంబర్ కార్యదర్శి కెఎల్ దామోదర్ ప్రసాద్, తెలుగు చలనచిత్ర మండలి కార్యదర్శి టి. ప్రసన్న కుమార్ తదితరులు మాట్లాడారు.




# 'పుష్పరాజ్'..రిలీజ్‌కు రెడీ



వ్యాపార రంగంలోబొడ్డు అశోక్ ఎదిగారు. ఇపు డు సినిమా రంగం లో కూడ తన సత్తా చాటుకో వటానికి నిర్మాతగా మారారు.. ధ్రువ సర్జా, రచిత రామ్ హరి ప్రియ జంటగా కన్నడలో రూపొందిన చిత్రం పుష్పరాజ్ ది సోల్జర్' చిత్రాన్ని ఆర్ఎస్ ప్రొడక్షన్స్ ఆర్ .శ్రీనివాస్ నిర్మాణ సారథ్యం లో గ్రీన్ మెట్రో మూవీస్ , వి సినిమాస్ పతాకంపై తెలుగు లోకి అనువదిస్తున్నారు. అన్ని కార్యక్ర మాలను పూర్తిచేసుకున్న ఈచిత్రం ఆగస్టు 19న విడుదల కావటానికి సిద్ధమైంది. ఈసం దర్భంగా నిర్మాత బొడ్డు అశోక్ మాట్లాడారు. బార్డర్ సినిమా ద్వారా కన్నడ రంగంలో అడుగుపెట్టిన అర్జున్ సర్జా మేనల్లుడుధ్రువ సర్జా అన్నారు. ఆయన హీరోగా కన్నడలో రూపొందిన పుష్పరాజ్ ది సోల్జర్‌చిత్రాన్ని తెలుగులోకి రిలీజ్ చేస్తున్నామని తెలిపారు. ఇదొక లవ్ అండ్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా ఉంటుం దన్నారు. ప్రేక్షకులకు కావాల్సి న అన్ని అంశాలుంటాయని తెలిపారు. ఈసినిమా తనకు మంచి నిర్మాతగా పేరు తెస్తుందన్న నమ్మకం ఉందన్నారు. ఈనెల 19న తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నామని ప్రేక్షకులు ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

# దిల్ రాజుతో 'మా' అధ్యక్షుని భేటీ



తాజాగా టాలీవుడ్‌లో పరి స్థితులు మారుతున్నాయి.. సినిమాల షూటింగ్స్ విష యంలో, బడ్జెట్ విషయం లోనూ, అలాగే ఓటిటి రిలీజ్ పరంగా కూడ కీలక పరిణా మాలు చోటుచేసుకుంటు న్నాయి.. తాజాగా ప్రముఖ నిర్మాత దిల్‌రాజు సహా మరి కొందరు టాలీవుడ్ నిర్మా తలతో 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు కీలక భేటీలకు సిద్ధమైనట్టు తెలిపారు. 'మా' లోకి మరింత మందిని కొత్త సభ్యులను చేర్చటానికి అలాగే కొత్తవాళ్లను ఆదరిం చటానికి వర్క్‌చేయటానికి ముందుకు వస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈమేరకు దిల్‌రాజును కలిసిన ఫొటోను విడుదల చేశారు.అయితే దీనిపై అధికారిక సమాచారం తెలియాల్సి ఉంది..

# సత్యదేవ్ 'కృష్ణమ్మ' టీజర్

సత్యదేవ్ గురించి టాలీవుడ్ ప్రేక్షకులకు ప్రత్యేకమైన పరిచయం అక్కర్లేదు. డిఫరెంట్ రోల్స్‌తో మెప్పిస్తూ తనదైన స్థానాన్ని దక్కించుకున్న హీరో ఆయన.. రీసెంట్‌గా గాడ్సే చిత్రంతో ప్రేక్షకులను అలరించారు. చాలా క్రేజీ ప్రాజెక్టుల్లో భాగమైన సత్యదేవ్..చిరంజీవి గాడ్‌ఫాదర్ లో కీలకపాత్రలో నటిస్తున్నారు. ఆయన హీరోగా నటిస్తున్న తాజా చిత్రం కృష్ణమ్మ ..రీసెంట్‌గా సినిమా నుంచి ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో ఇన్‌టెన్స్ లుక్‌కి అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది... గురువారం కృష్ణమ్మ టీజర్‌ను



హీరో సాయిధరమ్‌తేజ్ విడుదల చేశారు. ఇందులో సినిమా ఎంత ఇన్‌టెన్స్‌గా , రస్టిక్‌గా ఉండ నుందనే విషయాన్ని రివీల్ చేశారు. టీజర్‌లో సత్యదేవ్ వాయిస్ ఓవర్‌తో కథను వివరించారు. తన వాయిస్ తెలియని ఓ భయాన్ని క్రియేట్ చేస్తోంది.. ఓ చిన్న పట్టణంలో ఉండే ముగ్గురు స్నేహి తులు, ఓ విలన్‌కి మధ్య జరిగే సంఘర్షణే కృష్ణమ్మ సినిమా.. ఓ చిన్న ఘటన వారి ము గ్గురి జీవితాలను ఎలాంటి మలుపు తిప్పిందనేదే సినిమా.. కాలభైరవ బ్యాగ్రౌండ్ స్కోర్, టీజర్‌లో చూపించిన సత్యదేవ్ ఆవేశం ఈసినిమాపై ఉన్న అంచనాలను పెంచేశాయి.. ఇదొక యాక్షన్ డ్రామా అని తెలుస్తోంది.. విడుదల కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పణలో అరుణాచల క్రియేషన్స్ బ్యానర్‌పై వివి గోపాలకృష్ణ దర్శకత్వంలో కృష్ణ కొమ్మలపాటి నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈసినిమాను థియేటర్లలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# అందులో నిజం లేదు..



బాలీవుడ్‌స్టార్ హీరోయిన్ కరీనాకపూర్ తాజాగా లాల్‌సింగ్ చద్దా చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది.. అమీర్‌ఖాన్ హీరోగా ఈచిత్రం తెరకెక్కుతోంది.. కాగా ఈనెల 11న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు రాబో తోంది.. ప్రమోషన్స్‌లో భాగంగా మీడియా అడిగిన కొన్ని ప్రశ్నలకు కరీనా కపూర్ సమాధానాలిచ్చారు.. కొద్దిరో జులుగా తనపై ప్రచారం అవుతున్న ఒక రూమర్‌పైకూడ ఆమె మీడియా సమక్షంలోస్పందించారు.. త్వరలో భారీగా తెరకెక్కన్ను ప్రతిష్టాత్మకచిత్రం రామాయణంలో నటించేందుకు మీరు దాదాపు రూ.12 కోట్ల వరకు డిమాండ్ చేశారంట గదా అని ప్రశ్నించగా,, ఆమె స్పందిస్తూ నిజానికి తాను ఎక్కువగా మీడియా ముందుకు రానని ఎక్కువసేపు తన కుటుంబంతో గడపటంతోనే సరిపోతుందన్నారు. మధ్యలో ఇటువంటి పుకార్లు ప్రచారం అయితే వాటికి నేను సమాధానం ఇవ్వాలా? వద్దా ? అనేది కూడ ఇబ్బందికరంగా మారిందన్నారు. నిజానికి రామాయణం యూనిట్ నుంచి తన వద్దకు ఏ రోల్ గురించి ఇప్పటి వరకు ఎలాంటి ప్రపోజల్ రాలేదని, అలాంటపుడు నేను అంత భారీ రెమ్యూనరేషన్ డిమాండ్ చేశానని ఎవరైనా ఎలా రాస్తారని అన్నారు. ఇటీవలసోషల్ మీడియా వినియోగం, ఎక్కువవయ్యాక ఎవరికి తోచిన విధంగావారు రాస్తునారని, దయచేసి రాసేటపుడు అందులో ఎంతవరకు వాస్తవం ఉండి ఉండవచ్చు.. అనే ఆలోచన చేసి రాస్తే బాగుటుందని అన్నారు.


# సినిమా పరిశ్రమకు థియేటరే గుడి

దుల్కర్ సల్మాన్, మృణాల్‌ఠాకూర్ జంటగా, రష్మిక మందన్న కీలకపాత్రలో వైజయంతీ మూవీస్ సమర్పణలో స్వప్న సినిమా పతాకంపై స్టార్ ప్రొడ్యూసర్ అశ్వనీదత్ నిర్మిస్తున్న చిత్రం సీతారామం.. ఆగస్టు 5న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. ఈచిత్రం ట్రైలర్ చాలా బాగుందన్నారు. ఒక



ప్రేమకథను ఇంత భారీగా తీయటం మామూలు విషయం కాన్నారు.. స్వప్న లాంటి ప్యాషన్ ఉన్న నిర్మాతతోనే ఇది సాధ్యపడుతుందన్నారు. హనుగారు అద్భుతమైన దర్శకుడు అని అన్నారు.. సుమంత్ ఒక పాత్ర చేశారంటే చాలా స్పెషల్‌గా ఉంటుందన్నారు. అశ్వనీదత్‌గారు గొప్ప నిర్మాత అని అన్నారు. తెలుగులో ఆయన ఉండటం మా అదృష్టం అన్నారు.. సీతారామం థియేటర్‌లో చూడాల్సిన సినిమా అన్నారు. దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ, దర్శకుడు సీతారామం అనే గొప్ప కల కన్నారు.. ఆ కలలో నన్ను భాగంగా చేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు అని తెలిపారు. ఈసినిమా షూటింగ్‌లో భాగంగా చాలా ప్రదేశాలు చూశానన్నారు. సీతారామం చాలా స్పెషల్ ఫిల్మ్ అన్నారు. దర్శకుడు హను రాఘవపూడి మాట్లాడుతూ, ఈచిత్రం ననన్ను నేను సంస్కరించుకోవటానికి చాలా ఉపయోగపడిందన్నారు. ఫిలిం మేకింగ్‌లో సలహాలు తీసుకోవటం చాలా అవసరం అన్నారు. సీతారామంలో మంచి సలహాలు ఇచ్చిన వాళ్లు చాలా మంది ఉన్నారని అన్నారు. నిర్మాతస్వప్న, మృణాల్ ఠాకూర్, నిర్మాత అశ్వనీదత్, సుమంత్, నాగ్ అశ్విన్, తరుణ్‌భాస్కర్, దర్శకుడు అనుదీప్ మాట్లాడారు.

# ఫూల్‌మకనా పాయసం



శ్రావణమాసం అంటే పూజలు, వ్రతాలు. ప్రతివారం అమ్మవారికి ఇష్టమైన పాయసాన్ని తప్పనిసరిగా నివేదించే వాళ్లూ ఉంటారు. పాలల్లో సేమియాలు వేసి చేయడమనికి కొత్తకాదు. కానీ ఈసారి ఫూల్ మకనా, అమ్మనే కాదు ఇంటిల్లిపాదినీ మెప్పించొచ్చు.

**కావాల్సినవి :** హోల్‌మిల్ రెండు కప్పులు, యాలకులు-మూడు, జీడిపప్పులు లేదా బాదం పప్పులు-10, ఎండుద్రాక్షలు-చెంచాన్నర, మంచదార-నాలుగు చెంచాలు, కుంకుమపువ్వు - చిటికెడు, నెయ్యి- మూడు చెంచాలు , ఫూల్‌మకనా - కప్పు

**తయారీ :** పాన్‌లో కొద్దిగా నెయ్యివేసి అందులో జీడిపప్పులు, మకనాని తక్కువమంట మీద వేయించుకుని ఒక పాత్రలోకి తీసుకోవాలి. ఒక పాత్రలో పాలని వేసి అడుగంటకుండా గరిటెతో కొలుపుతూ పాలు కాస్త దగ్గరగా వచ్చేంతవరకూ కాచాలి. ఈలోపు పావుకప్పు ఫూల్‌మకనా గింజలు, యాలకులు, కుంకుమపువ్వు వేసుకుని మిక్సీలో వేసి మెత్తగా పొడిచేసి పెట్టుకోవాలి. పాలు మరిగాక అందులో పంచదార, ఈ పొడిని వేసి కలుపుకోవాలి. అలాగే వేయించి పెట్టుకున్న మననా గింజలని కూడా కలుపుకోవాలి. ఈ గింజలు కాస్త మెత్తబడి.. పాయసం చిక్కగా అయ్యేంతవరకూ తక్కువ మంట మీద ఉంచాలి. చివరిగా ఎండుద్రాక్ష జీడిపప్పులని వేసుకోవాలి. దీన్ని వేడిగా, చల్లగా ఎలా తిన్నా రుచిగానే ఉంటుంది. ❑

# వరలక్ష్మీ వ్రత వైభవము

**లక్ష్మీం క్షీర సముద్రరాజ తనయాం శ్రీరంగ ధామేశ్వరీం**
**దాసీ భూత సమస్త దేవ వనితాం లోకైక దీపాంకురాం**
**శ్రీమన్మంద కటాక్ష లబ్ద విభవద్బ్రహ్మేంద్ర గంగాధరాం**
**త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసీజాం వందే ముకుంద ప్రియాం !!**

దివ్య తేజోవంతమైన కాంతి కిరణాలతో భూమిని పరిపాలిస్తున్న శ్రీమావిష్ణువు యొక్క అర్ధాంగి అవనిపై అడుగుడుగునా దర్శనమిచ్చే ఆమె మరోరూపం మన చలామణిలో నిత్య మన అవసరాలు తీర్చుకుంటున్న ధనం. ఆ ధనలక్ష్మిని ప్రత్యేక విధానంలో సేవించుకునే పర్వదినం శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం. శ్రావణ మాసం పూర్తి విష్ణు సంబంధ మాసం. కలియుగంలో వెలసిన తిరుమలేశుని జన్మ నక్షత్రమైన శ్రణం అనుసరించి వచ్చిన మాసం శ్రావణమాసం. ఈ మాసంలోనే ద్వారకానాథుని జన్మతిథి మొదలగు ప్రత్యేక విశేషాంశాలు కలిసిన మాసం మరియు సాక్షాత్తు లక్ష్మీదేవికి ప్రీతికరమైన మాసం. గౌరీ సంబంధ వ్రతములు చేపట్టి నిత్య సుమంగళిగా జీవితాన్ని ప్రసాదించమని ఆ పార్వతీదేవిని అభ్యర్థించే ఈ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చు శుక్రవారం సముద్రరాజు కుమార్తై, శ్రీరంగుని అర్ధాంగిగా విష్ణువు మనసులో ప్రతిష్ఠింపబడిన లక్ష్మీదేవిని వరలక్ష్మిగా సమస్త దేవతలు, మానవులు కొలుచుకుందురు. ఈ పూజిస్తూ ప్రత్యేకించి పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారము జరుపుకునే వరలక్ష్మీ వ్రతము అత్యంత ఫలదాయకమైనది. ఈ వ్రతమును ఆచరించు స్త్రీలు సూర్యోదయానికి పూర్వమే నిద్రలేచి తలకు నువ్వులనూనె రాసుకొని ముఖమునకు, కాళ్లకు, మంగళసూత్రములకు పసుపు రాసుకొని స్నానాదికాలు ముగించుకొని, పరిశుభ్రమైన వస్త్రము ధరించి పూజ ప్రారంభం



చేయాలి. ఈ పూజ చేయు మహిళలు వ్రతము పూర్తియగువరకు నిరాహారముగా నుండి పూజ జరుపవలెను. చక్కటి కలశను ఏర్పాటు చేసుకోవలెను. ఒక కొబ్బరి కాయను ఎంచుకొని, పసుపురాసి, కుంకుమతో అలంకరించి రాగి, వెండి, ఇత్తడి, బంగారంతో చేసిన ఏదో ఒక పాత్రను తీసుకుని పవిత్రమైన నీటితోకాని, బియ్యంతో కాని నింపి, దానికి సిద్ధం చేసుకున్న కొబ్బరికాయను అమర్చి, ఆ కొబ్బరిపై క్రొత్త వస్త్రం చుట్టవలెను. కలశమునకు చీర కట్టి అలవాటు ఉన్నట్లయితే, కొంచెం పెద్ద కలశతీసుకుని, దానిని అలంకరించుకోవచ్చును. మనం గుర్తుంచుకోవలసిన భక్తి ప్రధానము పూజకు సిద్ధం చేసుకొన్న స్థలంలో వలరలక్ష్మిని నిలిపి,యధావిధిని, ఆ రోజువున్న మంచి సమయంలో పూజ చేయాలి.

**లక్ష్మీ స్తుష్టిర్మ హాధీరా శాంతిరాపూరణేనవా**
**అనుగ్రహా శక్తిరాద్యా జగజ్జేష్టా జగద్విది !!**

శక్తిని అనుసరించి అష్టోత్తరంతో కాని, సహస్రంతో గాని పూజ చేసుకొనవచ్చును. షోషశపూజ మాత్రం విధిపూర్వకంగా చేయాలి. లభ్యతను అనుసరించి తొమ్మిది రంగుల పువ్వులు, నవధాన్యాలు ఉపయోగించటం శ్రేష్టము. పూజలో నవతోరం గ్రంధి పూజ చేయాలి. ఇందులో 9 ముడులు ప్రధానము. ఏదైనా ఒక రకం పువ్వులను ఉపయోగించ వచ్చును లేదా తొమ్మిది రకములు పుష్పము లతో చేసుకొనవచ్చును. తోరగ్రంధికి ప్రత్యేక మంత్రముతో అర్చించి ధరించవలెను. వ్రతఫలము సంపూర్ణముగా లభించుటకు, ఆ వరలక్ష్మి అనుగ్రహం సిద్ధించుటకు మూడు తోరములను తయారుచేసుకొని, సాక్షాత్తు అమ్మవారిగా భావించే పుణ్యస్త్రీకి ఒకటి, వరలక్ష్మికి ఒకటి, తాను ఒకటి ధరించవలెను.

**అసంతా వైష్ణవీవ్యక్తా విశ్వానందా వికాసినీ!**
**శక్తిర్విభిన్న సర్వార్తి సముద్ర పరితోషిణి**

తోరం ధరించేటప్పుడు పఠించవలసిన మంత్రము బధ్నామి దక్షిణ హస్తి నవ సూత్రం శుభప్రదం పుత్రపౌత్రాభివృద్ధించ దేహిమే రమే పూజకు సిద్ధం చేసిన స్థలంలో తమలపాకులోగాని, ఔవెండి పళ్లెంలోగాని, రాగి పళ్లెంలోగాని పసుపు గణపతిని పెట్టి, పూజ ప్రారంభించాలి. 'శుక్లాంభరం ధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే' అని ఆదిదేవుని ప్రార్థించి, అనంతరం మహాలక్ష్మిని వ్రతనియమాను సారంగా పూజించి, నైవేద్య, చందన తాంబూలాది సత్కార్య నిధులను చేయవలెను. మనకు అందుబాటులోవున్న నైవేద్యాన్ని భక్తితో సమర్పించవచ్చును ఫలములు, పాయసము, పాలు తేనె మొదలైనవి సమర్పించవచ్చును. అలాగే పూజావిధిలో వస్త్రం సమర్పించేట ప్పుటు పట్టు వస్త్రాన్నే సమర్పించనవసరం లేదు. ఒదుబాటులోని కొత్త వస్త్రం ఏదైనా సమర్పించవచ్చును. ఆభరణ సమర్పణ నిషయంలో కూడా స్వర్ణాభరణముల అవసరం లేదు. వాటి స్థానంలో మంచి పుష్పాలు సమర్పించవచ్చును. విధివిధానం



వ్రతమును సంకల్పించుకునేవారు ముందురోజు ఇల్లూ, వాకిలీ శుభ్రం చేసుకొని, గడపలకు పసుపు కుంకుమలు అద్ది, గుమ్మానికి మామిడతోరణాలు కట్టి సిద్ధం చేసుకోవాలి. సూర్యోదయానికి ముందే మహాలక్ష్మి ప్రతీ ఇంటికి తిరు గుతూ ఏ ఇంటి ముంగిట అలికి, ముగ్గులతో అలంకరించి వుంటుందో, ఆ ఇంటిలోనికి ప్రవేశిస్తుందని విష్ణుపురాణంలో చెప్పినట్లు తెలుస్తోంది. అంతులేని ఐశ్వర్యానికి, సిరి సంపదలకు, పుత్రపౌత్రాభివృద్ధికి, కీర్తి ప్రతిష్టలకు, విద్యావ్యాపారాభివృద్ధికి తోట్పాటు నందించే మహత్తర వ్రతము వరలక్ష్మీ వ్రతము.

**సర్వార్థ సాధనకరీ ధానుర్ధారణీ కామలా**
**కరుణాధార సంభూతా కమలాక్ష శశిప్రియా !!**

భూలోకంలో ప్రతీ హైందవ స్త్రీ తప్పక ఆచరించదగిన, అమ్మ ఆశీస్సులు అందుకొను అవకాశం కలిగినది. శ్రావణ శుక్రవారము వ్రతము. అయితే విధివిధానాలు పాటిస్తూ ఈ శ్రావణమాస శుక్రవారాలు మహాలక్ష్మిని భక్తిశ్రద్ధలతో





ప్రకారం, భక్తితో, వరలక్ష్మిని పూజించినట్లుయితే, సంపదలు, సౌభాగ్యము సిద్ధిస్తాయి. పూజానంతరము సూతపౌరాణికుడు, శౌనకాది మహర్షులద్వారా పరమేశ్వరుడు పార్వతీదేవికి చెప్పిన దారుమతిదేవి కథను చదువవలెను. కథను చదివేటప్పుడు అక్షతలు చేతిలో నుంచుకొనవలెను. తరువాత అక్షతలు అమ్మఆరి పాదాలవద్దనుంచి వాటిని శిరస్సుపై ధరించవలెను. ఆ వరలక్ష్మీదేవికి నవవిధ ప్రదక్షణలు చేసినట్లయితే, ఒక్కొక్క ప్రదక్షిణకు ఒక్కొక్క ఫలితము సంప్రాప్తిస్తుంది. మహాలక్ష్మి అనుగ్రహం కోసం ముత్తయిదువులకు వాయనం ఇవ్వవలెను. ఈ క్రింది శ్లోకం చదివిన మంచిది.

**వాయన విధి ఏవం సంపూజ్య కల్యాణీం వరలక్ష్మీ స్వశక్తత దాతవ్యం ద్వాదశాపూపం వాయనం పి ద్విజాతయే !!**

వాయనదాన మంత్రము ఇందిరా ప్రతిగృహ్ణాతు ఇందిరా వైదదాతిచ, ఇందిరాతారకోభాభ్యమిందిరాయే నమో నమ. ఈ వాయనంలో పరావర్తనము చెందిన అనగా నానబెట్టిన శనగలు, రెండు పళ్ళు, అరటి పళ్ళు లేక నారికేళం, 5 తమలపాకులు, 2 వక్కలు, పదకొండు రూపాయల దక్షిణ, 5 లవంగాలు, 5 ఏలకులు, గాజులు, కాటుక, పసుపు, కుంకమలు, కలిగినచో చీర లేకజాకెట్లు, సిద్ధం చేసిన తొరంగ్రంది, పుష్పములు వాయనముగా దానమిచ్చి, వారినుంచి అమ్మవారి తరపు ఆశీర్వచనం పొందవలెను. అనంతా వైష్ణవీ వ్యక్తా విశ్వానందా వికాసినీ శక్తిర్విభిన్న సర్వార్తి సముద్రపరితోషిణీ సర్వం సన్మాంగళాని భవస్తు. సర్వం వరలక్ష్మీ దేవతార్పణమస్తు.

డా. దేవులపల్లి పద్మజ

# కంటిని కాపాడే క్యారెట్ !

ఇంట్లో మమ్మీ క్యారెట్ జ్యూస్ చేస్తే ఇష్టంగా తాగుతారు కదా! మరి క్యారెట్ తీసుకోవడం వల్ల ఎలాంటి పోషకాలు లభిస్తాయో తెలుసా?

● క్యారెట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఫైబర్ పుష్కలంగా లభిస్తాయి. ● విటమిన్-ఎ అధికంగా లభిస్తుంది. అంతేకాకుండా ఇందులో ఉండే ఫ్రావనాయిడ్ కాంపౌండ్స్ చర్మాన్ని, ఊపిరితిత్తులను రక్షిస్తాయి. చక్కంటి చూపు బాగుం డా లంటే క్యారెట్ ఎక్కువగా తీసుకోవాలి. ● కాలేయ కణాల్లో కెరోటిన్స్ విటమిన్-ఎగా మారతాయి. క్యారెట్‌లో లభించే ముఖ్యమైన యాంటీ ఆక్సిడెంట్ బీటా కెరోటిన్. ● క్యారెట్‌లో ఉండే ఫాల్కరినల్ అనే కాంటీ ఆక్సిడెంట్ కేన్సర్‌పై పోరాటానికి ఉపయోగపడుతుందని పరిశోధనల్లో వెల్లడయింది. ● ఇందులో మిటమిన్-సి కూడా లభిస్తుంది. కణాల ఆరోగ్యానికి, దంతాలు, చిగుళ్ల సంరక్షణకు ఉపయోగపడుతుంది. ● ఫోలిక్ యాసిడ్, పిరిడాక్సిన్, థయామిన్ వంటి విటమిన్లు క్యారెట్‌లో లభిస్తాయి. జీవక్రియలు సక్రమంగా జరగడానికి ఇవి ఉపకరిస్తాయి. ●. కాపర్, క్యాల్షియం, పొటాషియం, మాంగనీస్, ఫాస్పరస్ వంటి మినరల్స్ సైతం క్యారెట్ తీసుకోవడం వల్ల శరీరానికి అందుతాయి. ❑



## చెలి చిట్కా

దానిమ్మ తొక్కల్ని ఎండబెట్టిపొడి చేసుకోవాలి. ఈ పొడికి నాలుగు చుక్కలునిమ్మరసం కలిపి ముఖం మీద ఉన్న మచ్చలపై రాయాలి. అరగంట తరువాత చల్లని నీళ్లతో కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల మచ్చలు తగ్గిపోతాయి.



# మెరుపునిచ్చే ప్యాక్‌లు

ముఖచార్మాన్ని మెరిసేలా చేయాలంటే సహజసిద్ధమైన కొన్ని ప్యాక్‌లు వేస్తే చాలంటున్నారు సౌందర్య నిపుణులు. వంటింటి పదార్థాలతోనే తళుక్కుమనొచ్చంటున్నారు. అవేంటో చూద్దాం.

**టీతో..** ఉదయం గ్రీన్‌టీ తాగే అలవాటుంటే దాంతో ముఖాన్ని కూడా మెరిసేలా చేసుకోవచ్చు. చల్లారిన కప్పు గ్రీన్ టీ డికాక్షన్‌లో అరచెంచా తేనె, రెండు చెంచాల బియ్యప్పిండిని కలిపి ముఖానికి రాసి తడిపొడిగా ఉన్నప్పుడు మృదువుగా మునివేళ్లతో రుద్దుతూ శుభ్రపరచండి. ఆపై చన్నీళ్లతొఓ కడిగితే చాలు. మృతకణాలు తొలగి మెరుపులీనే ముఖం మీ సొంతమవుతుంది.

**నారింజ తొక్కలతో....** నారింజపండు తొక్కలను ఎండబెట్టి పొడిచేసి గాజుసీసాలో భద్రపరుచుకోవాలి. ఈ పొడిని చెంచాతో తీసుకుని, దీనికి అరచెంచా పెరుగను కలిపి ముఖానికి రాచాలి. 20 నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగితే చాలు. ఈ ప్యాక్ ముఖచర్మంపై ముడతలను, వృద్ధాప్యఛాయలను దూరం చేసి చర్మాన్ని మృదువుగా మారుస్తుంది.




**ఓట్స్‌తో..** ఉడికించిన ఓట్స్‌లో చెంచా నిమ్మరసం కలిపి ముఖానికి రాసి 20 నిమిషాలు ఆరనిచ్చాక చేతుల్ని తడిపి రుద్దాలి. ఈ ప్యాక్ మురికి తొలగించి కళ తెస్తుంది.



**ఆలివ్ ఆయిల్‌తో...** రెండు చెంచాల ఆలివ్ ఆయిల్‌కు చెంచా సీ సాల్ట్‌ను కలపాలి. దీన్ని ముఖానికి, మెడకు పట్టించి పావుగంట సేపు ఆరనిచ్చి, తడిచేసిన మునివేళ్లతో మృదువుగా మర్దనా చేసుకుంటే మృత కణాలు పోతాయి. దీంతో ముఖం మెరుపులీనుతుంది. ❑

# చిట్టి మనసుల్లో కలతలొద్దంటే..

**కమలకు ఇద్దరు పిల్లలు** పుట్టారనే సంతోషం కాలుగేళ్లకే అవిరైపోయింది. ఒకరి బొమ్మలు మరొకరితో పంచుకోకపోవడం, ఇద్దరూ ఎదుటివారిపై అసూయతో నిత్యం గొడవపడటం, నువ్వెందుకు వచ్చావ్. అనే స్థాయికి చేరింది వారి ప్రవర్తన. దీన్ని మొగ్గలోనే తుంచా లంటున్నారు నిపుణులు. వారిమధ్య బాల్యం నుంచే ప్రేమాను బంధాల్ని పెంచాలంటున్నారు. మొదటి బిడ్డను తల్లి దండ్రులు అపురూపంగా చూసుకుంటూ అడిగింద ల్లా అందించి ప్రేమను పంచుతారు. అమ్మానాన్న ప్రేమ మొత్తం తనదే అనే భావనలో వారు పెరుగుతారు. ఆకస్మాత్తు గా తనకు తల్లిదండ్రులకు మధ్య వచ్చిన మరొకరిని ప్రేమించలేరు. అలాకాకుండా రెండోసారి గర్భందాల్చినప్పుడు మొదటి సంతానాన్ని తల్లిమానసికంగా ముందుగానే సిద్ధం చేయాలి. త్వరలో తమ్ముడు లేదా చెల్లి పుడతారనీ, ప్రేమగా చూసు కోవాలనీ చెప్పాలి. తమ కుటుంబంలోకి రాబోతున్న పాపాయిని అందరం ప్రేమించాలనే అవగాహన కలిగించాలి. అయితే అప్పుడే పుట్టిన పాపాయిని తల్లి అపురూంగా చూసుకోవడం, తనదనుకున్న ఆ ఒడిలో మరొకరుండటం మొదటి బిడ్డ తేలికగా తీసుకోవడం కష్టం. తన మనసునిండా అసూయ, కోపం, బాధ నిండుతాయి. ఒంటరితనానికి గురవుతారు. ఆ సమయంలోనే జాగ్రత్తగా ఆ పసి మనసుని సమన్వయం చేయాలి. బుజ్జాయిని జాగ్రత్తగా చూసుకోవాలనే అవగాహన కలిగించాలి.



**పంచుకోవడం..** తల్లిదండ్రులు ఇద్దరినీ సమానంగా చూడాలి. అలా కాకుండా చిన్నవాళ్లను దగ్గరకు తీసుకొని పెద్దపిల్లలపై కోపాన్ని ప్రదర్శించకూడదు. ఇలా చేస్తే వారి మనసులో ఎదుటివారిపై ద్వేషం పెరిగే ప్రమాదం ఉంది. తమ బొమ్మలు, వస్తువులు, కథల పుస్తకాలను వారితో పంచుకోవడానకి ఇష్టపడరు. రెండో సంతానం పుట్టడం వల్లే తనకు చెందాల్సినవన్నీ అవతల వారికీ చేరుతున్నాయనే ఆలోచన పెద్దవాళ్లలో మొదలవుతుంది. తల్లిదండ్రులు ఇద్దరినీ దగ్గరకు తీసుకోవడం, సమానంగా బొమ్మలు కొనివ్వడం, ప్రేమగా కథలు చెప్పడం, ఒకరితో మరొకరిని పోల్చకుండా మాట్లాడటం వంటివన్నీ తోబుట్టువుల మధ్య ప్రేమను చిగురించేలా చేస్తాయి. ❑

# అమ్మవారి అలంకరణ కోసం



వరలక్ష్మీ వ్రతానికి అమ్మవారి రూపాన్ని సిద్ధం చేసుకోవడం చాలామందికి అలవాటు. చేతులు, పాదాలకు కర్ర, అట్టముక్కల్ని ఉపయోగించడం. కొన్ని నగల్ని స్వయంగా సిద్ధం చేయడం లాంటివి చేస్తుంటాం. కానీ ఎంత శ్రమ! దీన్నే సులభం చేస్తామంటున్నారు తయారీ దారులు. చేతులు, పాదాల నుంచి సెమీ రూపాలు, నగలు అన్నింటినీ సెట్లుగా అమ్ముతున్నారు. మీకు అనువైనవేవో ఎంచుకోండి.















ఆట



# కామన్వెల్త్ క్రికెట్‌లో స్వింగ్‌క్వీన్ రేణుకసింగ్

**న్యూఢిల్లీ:** కామన్వెల్త్‌క్రీడల్లో తొలిసారి మహిళా క్రికెట్‌కు ఛాన్స్ ఇస్తే భారత్ జట్టు అద్భుత ప్రదర్శన చూపిస్తోంది. ఆస్ట్రేలియాతో తృటిలో విజయం చేజార్చుకున్నా పాకిస్థాన్, బార్బడోస్‌ను చిత్తుచేసి సెమీస్ బెర్త్ ఖాయంచేసుకుంది. అయితేమూడు మ్యాచ్‌ల్లో సంచలనప్రదర్శన మాత్రం భారత నయా స్వింగ్ క్వీన్ రేణుకాసింగ్‌దే. దిగ్గజ పేసర్ ఝులన్‌గోస్వామి వారసురాలిగా జట్టులోకి వచ్చిన రేణుకాసింగ్‌మూడు మ్యాచ్‌ల్లోనే తొమ్మిది వికెట్లు తీసింది. తొలిమ్యాచ్‌లో భారత్ ఆసీస్ జట్టుచేతిలో ఓడిపోయినా రేణుకాసింగ్ తన బౌలింగ్‌తో వణికించింది. అలిస్స హీలీ, బెత్‌మూనీ, మెగ్‌లానింగ్, తహ్లియా మెక్‌గ్రాత్ లాంటి అగ్రశ్రేణి బ్యాటర్లను పెవిలియన్‌కు పంపించింది. రెండోమ్యాచ్‌లో పాక్‌పై పొదుపు బౌలింగ్‌చేసి కట్టడిచేసింది. ఇక బార్బడోస్ బ్యాటర్లను చుట్టుముట్టి హడలెత్తించింది. పవర్‌ప్లేలో మూడు ఓవర్లువేసి ఐదుపరుగులు ఇచ్చి మూడు కీలక వికెట్లు తీసింది. కామన్వెల్త్‌గేమ్స్‌లో మొత్తంగా 12 ఓవర్లు వేసిన రేణుక 5.33 సగటు, 4.00 ఎకానమితో తొమ్మిది వికెట్లు తీయడం మంచి ట్రాక్‌రికార్డ్ అని తేలింది. దీనితో భువనేశ్వర్‌తో పోలిస్తూ అభిమానులు స్వింగ్‌క్వీన్ అంటూ ట్వీట్లుచేస్తున్నారు. ఐసిసి జులైనెలలో నామినేట్‌చేసిన బెస్ట్ ఉమన్ క్రికెటర్‌రేసులో రేణూ ఉంది. ఇంగ్లండ్ బ్యాటర్ ఎమ్మా ల్యాంబ్ 234 పరుగులు, నటాలియా స్కవర్ 219 పరుగులు, ఔఐదు వికెట్లతో రేణూ 12 వికెట్లుతీసి పోటీపడుతోంది. రేణుది హిమాచల్‌ప్రదేశ్‌లోని రోహ్రు. ధర్మశాలకు 325 కిలోమీటర్లదూరంలోని చిన్న టౌన్. తన అన్న వినోద్‌ప్రోత్సాహంతోనే తానీస్థాయికి చేరినట్లు రేణుకసింగ్ చెపతున్నది. హిమాచల్‌రాష్ట్రజట్టుకు ఆడుతూ 21 వికెట్లుతీసింది. జాతీయ జట్టు సెలక్టర్ల దృష్టిలోపడింది. ఛాలెంజర్‌ట్రోఫీ, ఇండియా ఎజట్లకు ఎంపికయింది. న్యూజిలాండ్ వేదికగా ముగిసిన వన్డేప్రపంచకప్‌కు ఎంపికయినా ఒక్కమ్యాచ్‌ఊడా ఆడలేదు. శ్రీలంక సిరీస్‌ద్వారా అరంగేట్రంచేసిన ఆమె అక్కడ సత్తాచూపించింది. ఆప్రదర్శనతోనే కామన్‌వెల్త్‌గేమ్స్‌కు ఎంపికయింది. ఆసీస్‌ను అదరేసి అందరినీ ఆకర్షించింది.

# కెప్టెన్సీ నుంచి కోహ్లీయే స్వయంగా తప్పుకున్నాడు..



## బిసిసిఐ ట్రెజరర్ అరుణ్ ధుమాల్

**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్సీ బాధ్యతలనుంచి విరాట్‌కోహ్లీయే స్వయంగా తప్పుకున్నాడని, ఆతడిపై ఎవ్వరూ ఒత్తిడిచేయలేదని బిసిసిఐ కోశాధికారి అరుణ్‌దుమాల్ స్పష్టంచేసాడు. విరాట్‌ను జట్టునుంచి తప్పించడానికి బిసిసిఐ కుట్రచేస్తోందని జరుగుతున్న ప్రచారాన్ని కండించాడు. ఈ ఏడాది జనవరిలో దక్షిణాఫ్రికాతో టెస్ట్‌సిరీస్ ఓటమి అనంతరం విరాట్ తన కెప్టెన్సీకి గుడ్‌బైచెప్పినసంగతి తెలిసిందే. టి20 ప్రపంచకప్ అనంతరం పొట్టిఫార్మాట్ సారథ్యబాధ్యతలను కోహ్లీ వదులుకోగా వన్డేకెప్టెన్సీ నుంచి బిసిసిఐ తప్పించింది. కోహ్లీని సంప్రదించిన తర్వాతనే ఈనిర్ణయం తీసుకున్నట్లు బిసిసిఐ చీఫ్ గంగూలీ చెప్పాడు. అలాంటిదేమీ జరగలేదని కోహ్లీ మీడియాలో నిష్కర్షగా చెప్పాడు. తనను ఎవరూ సంప్రదించలేదని చెప్పాడు. టెస్ట్‌సారథిగా ఛాన్స్ ఉన్నా కోహ్లీ తప్పుకున్నాడు. అప్పటినుంచి ఈ వివాదంపై బిసిసిఐ మౌనం పాటించింది. ఏడునెలల తర్వాత బిసిసిఐ కోశాధికారి స్పందించి కోహ్లీ సొంతనిర్ణయమని చెప్పాడు. విరాట్ సాదాసీదా ఆటగాడు కాదని అందరూ గ్రహించాలని, ఆతడు భారతక్రికెట్‌కు ఎంతో చేసాడు. అతనో అద్భుత ఆటగాడని, కోహ్లీని తప్పించాలని బోర్డు కుట్రచేస్తోందన్న వార్తలు నిజం కాదని, బోర్డుకు అలాంటిప్రచారంతో ఎలాంటి నష్టం ఉండదన్నాడు. త్వరలోనే కోహ్లీ ఫామ్ అందుకోవాలని ఆశిస్తున్నామని టీమ్ సెలక్షన్ అనేది సెలక్టర్లపని అని బోర్డు జోక్యం ఉండదన్నాడు. కోహ్లీపై సెలక్టర్లే సరైన నిర్ణయం తీసుకుంటారని, కెప్టెన్సీపరంగా చూస్తే కోహ్లీనే స్వయంగా తప్పుకున్నాడని, నేను కెప్టెన్‌గా కొనసాగలేనని చెప్పాడని, ప్రపంచకప్ తర్వాత చాలామంది ఆతడు కెప్టెన్సీనుంచి తప్పుకోవాలని కోరుకున్నారని, బోర్డులోని ప్రతి ఒక్కరికీ కోహ్లీ అంటే గౌరవం ఉందని విరాట్‌మైదానంలో ఉండాలని మేం కోరుకుంటున్నట్లు ధుమాల్ చెప్పాడు.



# వీధికుక్కలతో ప్రాక్టీస్ చేసి పతకం తెచ్చిన తేజస్విన్

**న్యూఢిల్లీ:** కామన్వెల్త్‌గేమ్స్‌లో ఖతర్నాక్ ఆటతో భారత హైజంపర్ తేజస్విన్ శంకర్ చరిత్రసృష్టించాడు. హైజంప్ ఈవెంట్‌లో బ్రాంజ్ మెడల్‌తో సత్తా చాటి ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో తొలిమెడల్ సాధించాడు. హైజంప్ ఈవెంట్‌లో పతకాన్ని అందించిన తొలి అథ్లెట్‌గా రికార్డుసాధించాడు. 2.22 మీటర్ల ఎత్తు దూకి మూడోస్థానంలో నిలిచాడు. తొలిప్రయత్నంలో 2.10 మీటర్ల హార్డిల్‌ను క్లియర్‌చేసిన తేజస్విన్ రెండోప్రయత్నంలో 2.15 మీటర్లు మూడోప్రయత్నంలో 2.19 మీటర్లు, నాలుగోప్రయత్నంలో 2.22 మీటర్లు క్లియర్‌చేసాడు. ఇక 2.25 మీటర్ల ఎత్తు దూకడంలో విఫలం అయ్యాడు. న్యూజిలాండ్‌కు చెందిన హమీష్‌కెర్‌గోల్డ్‌సాధించగా ఆస్ట్రేలియా స్టార్‌పేసర్ మిచెల్‌స్టార్క్ తమ్ముడు బ్రెండన్ స్టార్క్ కాంస్యపతకం సాధించాడు. కామన్వెల్త్‌లో పాల్గొనేందుకు అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాతో పోరాటమే చేసాడు. అమెరికా స్టేట్ చాంపియన్‌షిప్స్‌లో పాల్గొన్నాడని తేజశ్విన్‌శంకర్‌ను కామన్వెల్త్‌గేమ్స్‌కు ఎంపికచేయలేదు. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. కోర్టుగ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో మంచి టాలెంట్‌తో బ్రాంజ్ మెడల్ తెచ్చాడు. తేజస్విన్ శంకర్‌కు కోర్టు వివాదంకారణంగా వీసా కూడా జాప్యంజరిగింది. మూడురోజులముందే బర్మింగ్ హామ్‌కు చేరుకున్న శంకర్ తన ఆటతోనే అందరికీ జవాబుచెప్పాడు. వినూత్నరీతిలోప్రాక్టీస్ చేసాడు. జెఎల్‌ఎన్‌గ్రౌండ్‌లో ఉండే మూడు వీధి కుక్కలకు బిస్కెట్లువేసి మచ్చిక చేసుకున్నాడు. తర్వాత వాటితోకలిసి హైజంప్‌చేయడం మొదలెట్టాడు. వీధికుక్కలతో పోటీపడి మరీ హైజంప్‌చేయడం ప్రాక్టీస్‌చేసిన తేజస్విన్ శంకర్ ఎన్నో అవరోధాలు దాటుకుని కామన్వెల్త్‌వేదికపై భారత్‌కు మొట్టమొదటిట్రాక్ అండ్ ఫీల్డ్‌లో పతకం తెచ్చాడు.

# ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్

## రేసులో 'రేణుకసింగ్ ఠాకూర్'!

**దుబాయ్:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి ప్రకటించిన ప్లేయర్ ఆఫ్‌ది మంత్ జాబితాలో మహిళా క్రికెటర్లలో బారత్ క్వీన్ రేణుకసింగ్ ఠాకూర్‌కూడా నామినేట్ అయింది. రేణుకసింగ్ జులైలో ఐదు మ్యాచ్‌ల్లో 12 వికెట్లుతీసింది. శ్రీలంకతోజరిగిన వన్డేసిరీస్‌లో ఆమె మొదటి మ్యాచ్‌లో 3/29తో సహా ఏడు వికెట్లు తీసింది. తర్వాత రెండో వన్డేలో 4/28తో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచింది. 2022 కామన్వెల్త్‌గేమ్స్ ప్రారంభ మ్యాచ్‌లోనూ ఆమె 4/18తో ఆస్ట్రేలియా బ్యాటింగ్ లైనప్‌ను దెబ్బతీసింది. ఇక మహిళా క్రికెటర్ల జాబితాలో ఇంగ్లండ్‌కు చెందిన ఎమ్మాలాంబ్, నాట్ స్కివెర్‌లు కూడా రేణుకతోపోటీలో ఉన్నారు. ఇక జులైనెల ఐసిసి మెన్స్, వుమన్స్ ప్లేయర్ ఆఫ్‌ది మంత్ కోసం నామినీలను వెల్లడించింది. ఇంగ్లండ్ ప్లేయర్ జానీ బెయిర్‌స్టో, శ్రీలంక స్పిన్నర్ ప్రభాత్‌జయసూర్య, ఫ్రాన్స్ ప్లేయర్ గుస్తావ్‌మెక్‌కీన్స్ మెన్స్ విబాగంలో పోటీపడుతున్నారు. వీరిలో ఒకరు జులై ప్లేయర్ ఆఫ్‌ది మంత్‌గా నిలుస్తారు. ఫలితాలు 8వ తేదీ తెలుస్తాయి. క్రికెట్ అభిమానులు ఎవ్వరైనా ఓటువేసి వీరిలో ఒకరిని గెలిపించవచ్చు. ఎక్కువ ఓట్లు పడిన వారికి ప్రేక్షకుల కోటా కింద విన్నింగ్ శాతం పెరుగుతుంది. జూన్‌నెలలో పురుషుల్లో జానీ బెయిర్‌స్టో నిలిచాడు. ఇక గుస్తావ్ మెక్‌కీన్ ఒక యువఫ్రెంచ్ బ్యాటర్. ఆతడు కూడా మూడో నామినీగా నిలిచాడు. 18 ఏళ్ల గుస్తావ్ చెక్‌రిపబ్లిక్‌తో అరంగేట్రం మ్యాచ్‌లో 54 బంతుల్లో 76 పరుగులుచేసాడు. టి20 చరిత్రలో బ్యాక్‌టుబ్యాక్ సెంచరీలు చేసాడు. స్విట్జర్లాండ్‌పై 109, నార్వేపై 101 చేసాడు. మెన్స్ టి20ల్లో తొలిమూడు మ్యాచ్‌ల్లో 286 పరుగులుచేసిన ప్లేయర్‌గా నిలిచాడు. ఇక శ్రీలంక కొత్తన స్పిన్ సంచలనం ప్రభాత్ జయసూర్యకూడా ప్లేయర్ ఆఫ్‌ది మంత్ రేసులో ఉన్నాడు. గాలేలో ఆస్ట్రేలియాతో సిరీస్‌ను శ్రీలంక సమయంచేయడంతో స్పిన్నర్ 6/118, 6/59 ప్రదర్శనలతో సత్తాచూపించాడు. పాకిస్థాన్‌తో జరిగిన మొదటి టెస్ట్‌లో 5/82, 4/135తో రాణించాడు. రెండో టెస్ట్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 3/80, 5/117 తీసుకున్న తర్వాత జయసూర్య తన నాలుగో ఫైవికెట్ల హాల్‌రికార్డుసాధించాడు. మూడుటెస్టుల్లోనే నాలుగుసార్లు ఐదేసి వికెట్లు తీసి మంచి ట్రాక్‌రికార్డుసాధించాడు.



# ప్రీక్వార్టర్స్‌కు దూసుకువెళ్లిన సింధు,శ్రీకాంత్

**న్యూఢిల్లీ:** కామన్వెల్త్‌క్రీడల్లో భారత స్టార్ షట్లర్లు పివి సింధు, కిడాంబిశ్రీకాంత్‌లు స్వర్ణపతకం లక్ష్యంగా దూసుకుపోతున్నారు. మహిళల సింగిల్స్‌లో సింధు, పురుషుల సింగిల్స్‌లో శ్రీకాంత్‌ప్రీక్వార్టర్స్‌కు చేరారు. వీరిద్దరు తమ తొలిరౌండ్లలో ప్రత్యర్థులపై సులువైన విజయాలుసాధించి ముందుకు దూసుకుపోయారు. సింధు ఒలింపిక్‌పతక విజేత మాల్దీవులకు చెందిన ఫాతిమా నబా అబ్దుల్ రజాక్‌పై 21:4, 21:11 తేడాతో వరుససెట్లలో విజయం సాధించింది. శ్రీకాంత్ ఉగాండాకు చెందిన డేనియల్ వానగాలియాపై 21:9, 21:9 తేడాతో సులువుగా విజయం సాధించాడు.

# లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్

## నివేదిక ఇవ్వాలని ఐసిసిని కోరిన ఐఒసి

**న్యూఢిల్లీ:** బర్మింగ్ హామ్ వేదికగా జరుగుతున్న కామన్వెల్త్‌గేమ్స్‌లోక్రికెట్‌కు చోటు దక్కిన విధంగానే ఒలింపిక్స్‌లో కూడా క్రికెట్‌కు స్థానం కల్పించేందుకు భారీ కసరత్తులు ప్రారంభం అయ్యాయి. టి20 ఫార్మాట్‌లో మహిళల క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. ఇక ఒలింపిక్స్‌లో చోటు దక్కించుకోవడమే తదుపరి లక్ష్యంగా అంతర్జాతీయ క్రికెట్‌కౌన్సిల్ కసరత్తులుచేస్తోంది. ఈ క్రమంలో ఐసిసికిమరోఛాన్స్ వచ్చింది. ఒలింపిక్స్‌లోక్రికెట్‌ను ఎందుకు చేర్చాలని భావిస్తున్నారన్న అంశంపై నివేదిక ఇవ్వాలని అంతర్జాతీయ ఒలింపిక్‌కమిటీ (ఐఒసి)ఆహ్వానించింది. లాస్‌ఏంజెల్స్ వేదికగా 2028 ఒలింపిక్స్ పోటీలుజరుగుతాయి. ఈ క్రమంలో 2023లో ముంబయి వేదికగా జరిగే ఐఒసిసెషన్స్‌లో క్రికెట్‌పైనిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది. క్రికెట్‌తో పాటు బ్రేక్ డ్యాన్సింగ్(ప్రపంచ డ్యాన్స్ స్పోర్ట్‌ఫెడరేషన్), బేస్‌బాల్/సాఫ్ట్‌వాల్, ఫ్లాగ్ ఫుట్‌బాల్, లాక్రోజ్, కరాటే, కిక్‌బాక్సింగ్, స్క్వాష్, మోటార్‌స్పోర్ట్స్ తదితర క్రీడా సంఘాలుకూడా ఒలింపిక్స్ ఎదుట నివేదికలు ఇవ్వనున్నాయి. ప్రాథమికంగా 28 క్రీడలు లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో చోటుసంపాదించాయి.

# తగ్గుతున్న నిరుద్యోగం

**ముంబై, ఆగస్టు 4:** దేశంలో నిరుద్యోగం గడచిన ఆరు నెలల్లో కనిష్టానికి చేరింది. జూన్ నెలలో నమోదైన 7.80 శాతం నుంచి జులైలో 6.80 శాతానికి దిగొచ్చింది. వర్షాకాలంలో సాగు సంబంధిత కార్యలాపాలు పెరగడం ఉపాధి కల్పన పెరిగేందుకు దారి తీసింది. ఈ వివరాలను సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సిఎంఐఇ) విడుదల చేసింది. గ్రామీణ నిరుద్యోగం రేటు 6.41 శాతానికి తగ్గిందని, ఇది అంతకు ముందు నెలలో 8.03శాతంగా ఉందని సిఎంఐఇ తెలిపింది. పట్టణాల్లో నిరుద్యోగం పెరిగింది. జూన్‌లో ఉన్న 7.80 శాతం నుంచి జులైలో 8.21 శాతానికి చేరింది. పరిశ్రమలు, సేవల రంగాల్లో ఉద్యోగాలు తగ్గాయి. నెలవారీగా ఉపాధి కల్పనలో రికవరీ కొద్దిగానే ఉందని, జూన్‌లో 1.3 కోట్ల మందికి ఉపాధి నష్టం ఏర్పడితే, జులైలో కేవలం 63 లక్షల మందికే కొత్తగా ఉపాధి లభించినట్లు సిఎంఐఇ ఎండి, సిఇఒ మహేష్‌వ్యాస్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా వ్యవసాయ రంగ కార్యకలాపాలు పెరగడం జులైలో నిరుద్యోగం తగ్గడానికి ప్రధాన కారణమని సిఎంఐఇ నివేదిక పేర్కొంది. నైరుతి రుతుపవనాలు దేశవ్యాప్తంగా విస్తరించడంతో ఖరీఫ్ సాగు పనులు ఊపందుకున్నట్లు తెలిపింది. అయితే ఉత్తరప్రదేశ్, బీహార్‌లో ఇప్పటికీ సాగు బలహీనంగా ఉందని వ్యాస్ పేర్కొన్నారు. జులై చివరి వరకు ఉన్న డేటాను చూస్తే వరి సాగు 13శాతంమేర బీహార్ యుపి, పశ్చిమ బెంగాల్‌లో తగ్గినట్లు చెప్పారు. ఖరీఫ్ సాగు మెరుగుపడనంత వరకు గ్రామీణ ఉపాధి కల్పనలో పురోగతి కనిపించదు. రానున్న రోజుల్లో రుతుపవనాలు మరింత బలపడతాయి. ఇది గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనపై సానుకూల ప్రభావం చూపిస్తుంది అని వ్యాస్ చెప్పారు.



# బ్యాంకు రుణాలు మరింత ప్రియం..

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** బ్యాంకులు రుణాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. వడ్డీరేట్లు పెంచడంతో రుణాల భారం మరింత పెరగనుంది. దేశంలో రెండో అతి పెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన ఐసిఐసిఐ బ్యాంకు, ప్రభుత్వ రంగ ఇండియన్ బ్యాంకు తమ రుణాలు మరింత ఖరీదుగా మారిపోయాయి. ఈ రెండు బ్యాంకులు తమ రుణ వడ్డీరేట్లను పెంచాయి. రెండు బ్యాంకుల రుణ రేటును పెంచారు. దాదాపు అన్ని టర్మ్ లోన్‌ల రేట్లు ఖరీదైనవిగా మారాయి. ఈవారం తర్వాత రిజర్వ్ బ్యాంకు రెపోరేటును పెంచవచ్చు. దీనిని దృష్టిలో పెట్టుకుని రెండు బ్యాంకులు తమ రేట్లను పెంచాయి. రెండు బ్యాంకుల ప్రకారం, ప్రతి టర్మ్‌కు రుణాల రేట్లు మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్ట్ లెండింగ్ రేటు అంటే ఎంసిఎల్ ఆర్ ఆధారంగా పెరిగాయి. బ్యాంకుల ఈ చర్యతో, రుణం యొక్క ఇఎంఐ ఖరీదైనది. ముఖ్యంగా ఎంసిఎల్‌ఆర్ ఆధారంగా తీసుకున్న రుణాలు చాలా వరకు రుణాలు ఈ రేటుతో తీసుకోబడతాయి.




కాబట్టి ఎంసిఎల్‌ఆర్ పెరిగే కొద్దీ రుణాలు ఖరీదైనవిగా మారతాయి. రెండు బ్యాంకుల కొత్త రేట్లు ఆగస్టు నుంచి అమల్లోకి వచ్చాయి. ఐసిఐసిఐ బ్యాంకు యేడాది ఎంసిఎల్‌ఆర్‌ను 15 బేసిస్ పాయింట్లు పెంచింది. దీనిని 0.15 శాతంగా చెప్పవచ్చు. ఈ పెరుగుదల తర్వాత ఐసిఐసిఐ బ్యాంకు కనీస ఎంసిఎల్‌ఆర్ 7.90శాతంగా మారింది. ఈ రేటు కంటే తక్కువకు ఈ బ్యాంకు రుణం ఇవ్వదు. ఎంసిఎల్‌ఆర్ రేటు 7.65శాతానికి పెరిగింది. ఎంసిఎల్‌ఆర్ పెరుగుదల కారణంగా గృహ రుణం మరింత ఖరీదైనదిగా మారుతుంది. రిజర్వ్ బ్యాంకు మానిటరీ పాలసీ కమిటీ సమావేశం ఈ వారం చివరిలో జరగనుంది. ఈ సమావేశంలో వడ్డీరేట్లను పెంచే అవకాశం ఉందని భావిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన ఇండియన్ బ్యాంకు కూడా ఒక సంవత్సరం ఎంసిఎల్‌ఆర్‌ను పెంచింది. ఇండియన్ బ్యాంకు ఎంసిఎల్‌ఆర్‌ను 0.10 శాతం పెంచగా, కొత్త రేట్లు 7.65 శాతంగా మారాయి. ఓవర్ నైట్ నుంచి 6 నెలల ఎంసిఎల్‌ఆర్‌ను 6.85శాతం నుంచి 7.50శాతానికిపెంచారు. దీనితో పాటు ట్రెజరీ బిల్ బెంచ్‌మార్క్ లింక్డ్ లెండింగ్ రేటు కూడా పెరిగింది. గత వారం ఫైనాన్స్ కంపెనీ హెచ్‌డిఎఫ్‌సి తన రుణ రేటును 0.25 శాతం పెంచింది. అదే సమయంలో ఇండియా బుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ హౌసింగ్, ఎంఎస్‌ఎంఇ రుణాలపై రిఫరెన్స్ రేటును 25 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది.

# ఆండ్రాయిడ్ యూజర్ల కోసం అవుట్ లుక్ లైట్ యాప్




**ముంబై, ఆగస్టు 4:** ఆండ్రాయిడ్ ఫోన్ యూజర్ల కోసం మైక్రోసాఫ్ట్ అవుట్ లుక్ లైట్ వెర్షన్ యాప్‌ను తీసు కొచ్చింది. మెయిన్ యాప్‌కు లైట్ వెర్షన్‌గా ఇది ఉంటుందని కంపెనీ తెలిపింది. బడ్జెట్ స్మార్ట్‌ఫోన్ యూజర్ల కోసం దీన్ని రూపొందించింది. అవుట్ లుక్ లైట్ యాప్ సైజు కేవలం 5ఎంబితో ఉంటుంది. దీన్ని వన్ జిబి, టూ జిబి ర్యామ్ ఫోన్లలోనూ ఈ యాప్ చక్కగా పనిచేయనుంది. అయితే అవుట్ లుక్ మెయిన్ యాప్‌తో పోలిస్తే లైట్ యాప్‌లో కొన్ని ఫీచర్లు ఉండవు. ఇక ఐఫోన్ యూజర్లకు లైట్ యాప్‌ను అందుబాటులో ఉండదు. భారత్‌తోపాటు, ఆసియా దేశాల్లో ఈ లైట్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చి నట్లు అవుట్ లుక్ ప్రకటించింది. ఈ మెయిల్స్, క్యాలెండర్, కాంటాక్టులు తదితర సేవలను అవుట్ లుక్ అందిస్తుంటుంది. యాప్ సైజు తక్కువగా ఉన్నందున వేగంగా స్పందిస్తుంది. 2జి, 3జి సహా అన్ని రకాల టెక్నాలజీపైనా పనిచేస్తుంది.

# 22 లక్షల వాట్సాప్ అకౌంట్ల బ్యాన్

**ముంబై, ఆగస్టు 4:** ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్ కీలక నిర్ణయం తీసుకంది. నిబంధనలు ఉల్లంఘనలకు పాల్పడిన యూజర్లపై మరోసారి కొరడా ఝుళిపించింది. భారత్‌లో జూన్ ఒక్క నెలలోనే ఏకంగా 22 లక్షల వాట్సాప్ అకౌంట్లను బ్యాన్ చేసింది. వాట్సాప్‌కు అందిన ఫిర్యాదులు, ఉల్లంఘనలను గుర్తించే మెకానిజం ద్వారా వచ్చిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. కొందరు యూజర్లు నిబంధనలకు విరుద్ధంగా ఫేక్ న్యూస్ షేర్‌చేయడం, అనధికారిక మెసేజ్‌లు వ్యాప్తి, విద్వేషపూరిత ప్రసంగాలు లాంటివి చేస్తున్నారని అందుకే వారి అకౌంట్లను బ్యాన్ చేసినట్లు వెల్లడించింది. కాగా మే నెలలో 19 లక్షలకుపైగా అకౌంట్లకు నిషేధం విధించింది. ఎండ్-టుఎండ్ ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ సర్వీస్‌లతో యూజర్ల డేటా సురక్షితంగా ఉంచేందుకు వాట్సాప్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇతరఅత్యాధునిక టెక్నాలజీ వాడుతున్నామని, దీనిపై నిరంతరం నిపుణుల పర్యవేక్షణ ఉంటుందని కంపెనీ ప్రతినిధి తెలిపారు. గతేడాది నుంచి అమల్లోకివచ్చిన ఇన్ఫర్మేషన్‌రూల్స్ 2021 నియమాలప్రకారం 50లక్షలకుపైగా యూజర్లు కలిగినసోషల్ మీడియాలో అవాస్తవాలు, హింసప్రేరేపిత, తప్పుడు వ్యాఖ్యలపై అందిన ఫిర్యాదుల మేరకు చర్యలు తీసుకోవాలి. నిషేధించిన అకౌంట్ల వివరాలు ప్రతి నెలా వెల్లడించాల్సి ఉంటుంది.





# ఈ పెన్నీ స్టాక్‌కు భారీ రిటర్నులు

**ముంబై, ఆగస్టు 4:** హెచ్‌ఎల్ఇ గ్లాస్ కోట్ ఈ మిడ్‌క్యాప్ షేరు గగత 15 యేళ్లలో పెట్టుబడిదారులకు 9300 శాతం రాబడిని ఇచ్చింది. ఈ స్టోర్ రూ.33స్థాయి నుంచి 3107 స్థాయికి పెరిగింది. ఈ మిడ్‌క్యాప్ స్టాక్ గత యేడాది కాలంలో జీరో రిటర్న్ ఇచ్చింది. అయితే స్టాక్ చరిత్రను పరిశీలిస్తే, ఈ కంపెనీలో మొదటి నుంచి పెట్టుబడి పెట్టిన పెట్టుబడిదారులను ధనికులుగా మార్చింది. గత 5 సంవత్సరాల్లో ఈ మల్టీ బ్యాగర్ స్టాక్ రూ.160 స్థాయి నుంచి రూ.3107 స్థాయికి పెరిగింది. ఈ సమయంలో స్టాక్ దాదాపు 1850శాతం పెరిగింది. అదే విధంగా గత 10 సంవత్సరాలలో ఈ స్టాక్ ఒక్కో షేరు స్థాయికి దాదాపు రూ.36 స్థాయి నుంచి రూ.3107 వరకు పెరిగింది. ఈ కాలంలో స్టాక్ దాదాపు 8530 శాతం వృద్ధి ని సాధించింది. అదేవిధంగా గత 15 యేళ్లలో బిఎస్ఇ లిస్టెడ్ స్టాక్‌లు దాదాపు 33శాతం స్థాయి నుంచి 3107 స్థాయికి పెరిగాయి. ఈ కాలంలో దాదాపు 94 రెట్లు పెరిగింది. ఒక పెట్టుబడిదారుడు ఒక సంవత్సరం క్రితం బిఎస్ఇ స్టాక్‌లో రూ.లక్ష పెట్టుబడి పెట్టినట్లయితే, ప్రస్తుతం రూ.లక్ష ఈ రోజు 90 వేల రూపాయలుగా మారేది. అయితే ఒక ఇన్వెస్టర్ 5 సంవత్సరాల క్రితం ఈ మల్టీబ్యాగర్ స్టాక్‌లో రూ.లక్ష పెట్టుబడి పెట్టినట్లయితే అతని లక్ష రూపాయలు ఈ రోజు 19.50లక్షల రూపాయలకు చేరుకుంది. అయితే గత 10 సంవత్సరాలలో అదే లక్ష రూపాయలు రూ.86.30 లక్షలుగా మారేది. అదేవిధంగా 15 సంవత్సరాల క్రితం బిఎస్ఇలో ఈ మల్టీబ్యాగర్ స్టాక్‌లో పెట్టుబడిదారుడు లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టినట్లయితే అతని రూ.లక్ష ఈ రోజు 94లక్షల రూపాయలుగా మారేది.

# సుంకాలే సూపర్ లగ్జరీ కార్లకు అడ్డంకి

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** దేశంలో సూపర్ లగ్జరీ కార్ల వృద్ధి వేగానికి అధిక పన్నులే అడ్డంకి అని లంబోర్గినీ వెల్లడించింది. వృద్ధి రేటు ఎక్కువగా ఉన్నప్పటికీ మార్కెట్ చిన్నదిగా ఉంటుందని ఆటోమొబిలి లంబోర్గినీ చైర్మన్, సిఇఒ స్టీఫెన్ వింకిల్‌మన్ తెలిపారు. 2022 జనవరి-జూన్‌లో కంపెనీ అంతర్జాతీయంగా 4.9 శాతం వృద్ధితో 5,090 యూనిట్లను విక్రయించింది. భారత్‌లో ఈ యేడాది రికార్డుస్థాయిలో అమ్మకాలు ఉంటాయని కృతనిశ్చయంతో ఉన్నట్లు స్టీఫెన్ చెప్పారు. లంబోర్గినీ ప్రారంభ ధర రూ.3.16 కోట్లు. 2021లో కంపెనీ నుంచి 69 కార్లు రోడ్డెక్కాయి. 2019లో 52 కార్లు, 2020లో 37 యూనిట్లను విక్రయించింది. ఖరీదు, బీమా,రవాణా చార్జీలతో కలిపి 40వేల డాలర్లకుపైగా విలువ కలిగిన పెట్రోల్ ఇంజిన్ 3వేల సిసి, డీజిల్ ఇంజిన్ 2500 సిసి తక్కువగా ఉంటే దిగుమతి సుంకం 60 శాతం వసూలు చేస్తారు. 2.5 కోట్ల రూపాయలకుపైగా ఖరీదు కలిగిన సూపర్ లగ్జరీ కార్లు 2021లో 300 యూనిట్లు అమ్ముడయ్యాయి.



# వాణిజ్యం

## మెటల్ షేర్లు మళ్లీ పుంజుకునేనా?

**ముంబై, ఆగస్టు 4:** మెటల్ స్టాక్‌ల షేర్లు ఇటీవల చాలా వరకు క్షీణిస్తున్నాయి. అయితే మళ్లీ మెటల్ షేర్లు పుంజుకుని ఇన్వెస్టర్లకు లాభాలు తెచ్చిపెట్టేనా అనే ప్రశ్న తలెత్తుతోంది. గత మూడు నెలల్లో బిఎస్ఇ మెటల్ ఇండెక్స్ 20 శాతం కంటేఎక్కువ పడిపోయింది. అయితే ఈ కాలంలో బిఎస్ఇ సెన్సెక్స్ కేవలం రెండు శాతం మాత్రమే నష్టపోయింది. జులైలో ఈ రంగం గ్రీన్ మార్క్‌లో కనిపిస్తున్నప్పటికీ, ఈ రికవరీ ఎంత బలంగా ఉంది, ఎంత కాలం కొనసాగుతోంది, అనే ప్రశ్న తలెత్తుతోంది. మెటల్ స్టాక్‌లలో విక్రయించడానికి చాలా కారణాలున్నాయి. అన్నింటిలో మొదటిది ద్రవ్యోల్బణం. కరోనా



తర్వాత గత రెండేళ్లలో చాలా దేశాలు ఆర్థిక వ్యవస్థలో నగదు ప్రవాహాన్ని పెంచాయి. దీని తర్వాత రష్యా-ఉక్రెయిన్ యుద్ధంసరఫరా అడ్డంకులకు దారితీసింది. ద్రవ్యోల్బణం పరిస్థితి మరింత దిగజారింది. ఇదికాకుండా గ్లోబల్ ఎకానమీలో మందగమనం, చైనా నుంచి తక్కువ లేదా అనిశ్చిత మెటల్ డిమాండ్ ఉంది. ఒక విధంగా చెప్పాలంటే వీటన్నింటి వల్ల లోహాలధరలు తగ్గుముఖం పట్టాయి. దీంతో మెటల్ కంపెనీల షేర్లు కుప్పకూలాయి. దేశీయ సరఫరా ను పెంచడానికి 21 మే 2022న భారత ప్రభు త్వం ఉక్కు ఉత్పత్తులపై 15 శాతం ఎగుమతి సుంకాన్ని విధించింది. దీని కారణంగా జూన్ 2022లో ఉక్కు ఉత్పత్తుల ధరలు 12శాతం తగ్గాయి.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 115 |
| డ్రెస్డ్ | (Dressed) | 137 |
| విత్ స్కిన్ | (with skin) | 199 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 226 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.